ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, ఆగస్టు 28, 2008

ఐదవ సమావేశము, సంపుటము V నంబరు 3

సర్వధారి నామ సంవత్సర శ్రావణ బ. 12-13.

**THURSDAY, THE 28th AUGUST, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.3**

**6 BHADRA, 1930 SE**

* * * * *


శాసన పరిషత్తు, సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### గురువారము, ఆగస్టు 28, 2008

### విషయ సూచిక

1. ప్రకటన :
ప్రభుత్వ బిల్లులలకు సవరణల గురించి.

2. సభా కార్యక్రమము :
వాయిదా తీర్మానము అనుమతి గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు :

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు.

5. ప్రభుత్వ బిల్లు :
2008 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనల) బిల్లు.

6. లఘు చర్చ :
పాఠశాల విద్య ఉపకార వేతనాలు ఇతర సంక్షేమ చర్యల గురించి.

7. ప్రభుత్వ బిల్లులు :
I. 2008 ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు .
(ఎల్.సి. బిల్లు నెం.1)
II. 2008 ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు.
(ఎల్.సి. బిల్లు నెం.3)
III. 2008 ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతముల గరిష్ఠ పరిమితి) (2వ సవరణ) బిల్లు.
(ఎల్.సి. బిల్లు నెం.2)

**--- ఆమోదించబడినవి.---**

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
# గురువారం, తేది 28 ఆగస్టు, 2008

.....

(సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. గౌ.ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

.....

ప్రకటన

ప్రభుత్వ బిల్లులకు సవరణల గురించి

**MR. CHAIRMAN :** I am to announce to the House that the following Government Bills will be taken up today in the evening sitting. Amendments to the bills will be received up to 1.00 p.m. today.

1. The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2008 (L.C.Bill No.1 of 2008).
2. The Andhra Pradesh Land Reforms (Ceiling on agricultural holdings( ( Second Amendment) Bill, 2008 (L.C.No. 2 of 2008).
3. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 (L.C.No. 3 of 2008).

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానము అనుమతి గుంంచి

శ్రీ దాడి వీరభద్రరావు : అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాం సార్.

శ్రీ చేరుపల్లి సీతారాములు : రజకుల సమస్య పైన మేము కూడా ఇచ్చాం సార్.

MR. CHAIRMAN : I have disallowed already We want to go by the Agenda. There are number of important items today for discussion.. ఎన్నోసార్లు డిస్కస్ చేశాము. Relevant subject is there స్కూల్ ఎడ్యుకేషనుపై డిస్కషన్ ఉంది. I will suspend the whole agenda. Let the House take a decision.

వీరభద్రరావు గారూ, మీరు అసెంబ్లీలో ఉన్నారు. మంత్రిగా చేశారు. అడ్జర్నుమెంటు మోషను రూల్సు మీకు తెలుసు. Does it deserve the attention of the House?

శ్రీ దాడి వీరభద్రరావు : మెన్షన్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN : If that is so important, please come with a notice under the Rules.

శ్రీ దాడి వీరభద్రరావు : (మైకు లేదు) స్థానిక సంస్థల గురించి న్యాయం చెయ్యాలి. వాళ్లకిచ్చే నిధులు, అధికారాలలో కోత కోశారు. సర్పంచులకు అధికారాలు లేవు. సెలక్షన్ ఆఫ్ వర్క్సు లేదు.

మిస్టర్ ఛైర్మన్ : ఈ రోజు 3 బిల్సు ఉన్నాయి. ఎజెండా ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వాన్ని హామీ ఇవ్వమని చెప్పండి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : మీరు ఉన్నపుడు ఏం చేశారు?

మిస్టర్ ఛైర్మన్ : మీరున్నపుడు ఏం చేశారని అడుగుతున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: చర్చ పెట్టండి. కాంగ్రెసు కార్యకర్తలకు నామినేషను మీద వర్క్సు ఇస్తున్నారు. ఉద్యమంలో అన్ని పార్టీల వారూ ఉన్నారు.

MR.CHAIRMAN : This question is coming up before this House on 1st September. I have already taken a decision. It is coming. First we are discussing on this.

( ప్రతిపక్షాలు, ట్రెజరీ బెంచీల నుంచి నినాదాలు. అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి) : అధ్యక్షా, నా రిక్వెస్టు ఏమిటంటే, తమరు అడ్జర్నుమెంటు మోషన్నును డిసెలవ్ చేశారు. వారు మెన్షన్ చేయమన్నారు. మెన్షన్ చేసే ఆనవాయితీ కౌన్సిల్‌లో పెట్టుకోలేదు. కృశ్చనవరుకు పోదాం అంటూ, ఇంకా మీరు ముందుకు పోయి, నోటీసు అడ్మిట్ చేశాను, ఫస్టు తారీఖు అడ్మిట్ అయింది, సభకు వస్తుంది అన్నారు.

MR.CHAIRMAN : I have given a direction to the office. It is coming up on 1st September.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : నేను ఇష్యూ లోకి పోవడం లేదు. డిస్‌ప్యూట్ కూడా చెయ్యడం లేదు. కావాలంటే డిస్‌కస్ చేద్దాము. మినిస్టరు గారు కూడా లేరు. 1వ తేదీ వస్తుంది కాబట్టి, ప్రశ్నోత్తరాలకు పోదాం.

మిస్టర్ ఛైర్మన్ : అడ్మిట్ చేశాను. No discussion. Let us go to the agenda

Sri Puvvada Nageswara Rao : What is disallowed must be known to the House. This has been disallowed . ఇచ్చిన దానిని చదివి డిసెలవ్ చేస్తే అది హౌస్ ప్రాపర్టీ అవుతుంది.

MR.CHAIRMAN: I have disallowed in my Chambers before coming to the House. What is done in my Chambers need not be known in this House. దాని మీద మళ్లీ వస్తుంది .

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : వాళ్లు తీర్మానం ఇచ్చారు. దానిని డిసెలవ్ చేశానని చెప్పండి.

MR.CHAIRMAN : I have disallowed the Adjournment Motion given notice of by Shri Dadi Veera Bhadra Rao and also by Sri Cherupally Seetaramulu in my Chambers. Bear with me. Today, we have got lot of agenda

శ్రీ దాడి వీరభద్రరావు: వర్క్స్ సెలక్షను చేసే అధికారం వాళ్లకు లేదు. లేకపోతే ఎట్లా?

MR.CHAIRMAN : You want me to bye pass and take it up?

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనండి. నిధులు ఇందిరమ్మ పథకానికి తరలిపోతున్నాయి. కమిటీలు వేస్తున్నారు. సర్పంచులకు మేనేజ్‌మెంటులో హక్కు లేకుండా చేస్తున్నారు.

MR.CHAIRMAN : The House can be conducted by me during the pleasure of the Members but not with the please of one or two. I have given direction to the Office. As a Leader, you can speak first .

శ్రీ దాడి వీరభద్రరావు : ఈవేళ అనౌన్సు చేస్తే గౌరవంగా వుంటుంది. చాలా వాయిదాలు వేశారు. ఇందులో తెలుగుదేశమే కాదు, కాంగ్రెసు వారు, అన్ని పార్టీల వారున్నారు.

MR.CHAIRMAN : Nothing will go on record.

శ్రీ దాడి వీరభద్ర రావు : స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి, అధికారాలను తుంగలో తొక్కుతున్నారు. ప్రభుత్వ దుర్నీతికి వ్యతిరేకంగా మేము వాకవుట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు : సభలో ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది. మేము కూడా వాకవుట్ చేస్తున్నాము .

( శ్రీ చేరుపల్లి సీతారాములు సభ నుంచి వాకవుట్ చేశారు.)

(అంతరాయం)

ఉ.10.10

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు- వాగ్రూప సమాధానాలు

విశాఖ పట్టణం పట్టణాభివృద్ధి సంస్థలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం. 21 (1494) శ్రీ బి. కమలాకర్ రావు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) విశాఖపట్టణం పట్టణాభివద్ధి సంస్థ చేపట్టిన 176 క్లాసిక్ ఇళ్ల నిర్మాణంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగమయిన విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, ఆ వివరాలేమిటి:

ఇ) వైస్- ఛైయిర్మను, చీఫ్ఇంజనీరు, అకౌంట్స్ ఆఫీసరులపై విజిలెన్స్ శాఖ చర్యను సిపారసు చేసిందా?

ఈ) అయితే, భ్రుత్వం వారిపై తీసుకొన్న చర్య ఏమిటి ?

**<u>మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)</u>**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. ఇళ్ల నిర్మాణంనాణ్యతా, ప్రమాణాలలో ఎటువంటి అతిక్రమణలు లేవు. అయితే, సీనరేజ్ ఛార్జీలు తక్కువ వసూలు చేయడం, సైటులో మెటీరియల్స్ నిమిత్తం 90 శాతం అడ్వాన్సును విడుదల చేయడం, అడ్వాన్సును సమీకరించడం, 15 ఇళ్లను కేటాయించకుండా వుండడం మొదలైనటువంటి కొన్ని కార్యవిధాన పరమైన వైఫల్యాలను నిఘా, అమలు శాఖ గుర్తించింది.

ఇ) టౌను ప్లానింగ్ సిబబందికి, సివిలు ఇంజనిర్లకు నిఘా, అమలు శాఖ హెచ్చరిక జారిచేయడంతొపాటు వి.సి., సి.ఇ. మరియు సి.ఏ.ఓ.ల నుండి సంజాయిషీలను కోరవలసిందిగా చేసింది.

ఈ) సంజాయిషీలు ప్రభుత్వానికి అందాయి. అవి పరిశీలనలో వున్నాయి.

★★★

శ్రీ బి. కమలాకరరావు : అధ్యక్షా, ' విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ'(వుడా) వారు 176 ఇళ్లు కట్టడానికి ఒక పథకాన్ని తయారు చేసి, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్‌లో ఒక విజన్ వెంఛర్‌కి అప్పగించడం జరి గింది. ఈ 176 ఇళ్లలో 103 వుడా కి ఇవ్వాలని మిగతా 73, వెంచర్ ఏవరైతే చేశారో వారు అలాట్ చేయాలని ఇవన్నీ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చేయాలని ఉంది. కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించి అవకతవకలు జరిగా యని విజిలెన్స్ వారు గుర్తించారని మంత్రి గారు ఒప్పుకొన్నారు. ల్యాండ్ 'వుడా' వారిది. కాంట్రాక్టర్‌కి ఇచ్చారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. దీన్ని సిమెంట్, పరికరాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీల గురించి ఇస్తారు. మెషి నరీ షిఫ్ట్ చేయడానికి కాదు. కానీ మెషనరీ తీసుకువచ్చినందుకు అడ్వాన్స్ ఇచ్చారు. పది శాతం ప్రభుత్వ డబ్బు తోనే ఇళ్లు కట్టారు. 103 వీరికి ఇచ్చారు. కానీ ఆ కాంట్రాక్టర్‌రి 73 ఇళ్లు అమ్ముకొనే అవకాశాన్ని 'వుడా' ఇచ్చింది. ఇవి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాలి. ప్రభుత్వ ఉత్తర్వులు113/ఎమ్.ఏ./22/8 ప్రకారం ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి.లకు వారి వారి పరిధిలో కేటాయించిన ఇళ్లను ఇవ్వాలి. 'వుడా' వారికి వచ్చిన 103 ఇళ్లలో ఇచ్చిందా? ప్రైవేటు వారికి అలాట్ చేయిని దాంట్లో ఎసి. ఎస్.టి. లకు ఇచ్చిందా. ఎందుకు అలాట్ చేయలేదు. నిర్ధిష్టమైన ధర ఉంటుంది. ఆ ధర మించి అమ్మి ఉండాలి. వాస్తవంగా ఎటువంటి చర్యలు తీసు కొంటారు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ కాంట్రాక్టర్ డబ్బులు లేకుండా అంతా గవర్నమెంట్‌కి ఇచ్చి, ఇళ్లు కట్టించిందనేది వాస్తవం కాదు. మెటీరియల్ కలెక్ట్ చేసిన తరువాత 90 శాతం వారు మెటీరియల్ కాస్ట్ ఇవ్వడం జరిగింది. మన మెటీరియల్‌తో మనకు కావాల్సిన పని చేసి కట్టడం అన్నది కాదు. ఇళ్లు కట్టడానికి మా శాఖలో కూడా ఇంజనీర్లు ఉన్నారు. కానీ స్టాండర్డ్ కాంట్రాక్టర్లను పిలిచి వారికి ఇవ్వడం జరిగింది. ఈ మెటీరియల్ కలెక్ట్ చేసిన తరువాత మనకు ఇవ్వవలసిన బిల్ పర్సంటేజీ కొంచెం ఎక్కువగా ఇచ్చారు. దానికి కారణం, ఇది ఒక మోడల్ కాలనీగా 'వుడా' వారు కేవలం విశాఖపట్టణంలోనే చేశారు. ఇటువంటిది మరెక్కడా చేపట్టలేదు. మంచి నిర్మాణం జరిగినట్లైతే, దీన్నిబట్టి ఇతర చోట్ల యింప్లిమెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. పేరు పొందిన మంచి కాంట్రాక్టర్లకే ఈ ప్రాజెక్టుని ఇవ్వడం జరిగింది. విజిలెన్స్ వారు కూడా ఏదో పెద్ద గందరగోళం జరిగిందని చెప్పలేదు. చిన్న చిన్న ల్యాప్సెస్ వారెందుకు చేశారో అని వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆ చిన్న చిన్న ల్యాప్సెస్ విషయమై కాంట్రాక్టర్ల నుండి సంజాయిషీ కోరాము. వారు క్లారిఫికేషన్స్ ఇచ్చారు. అవి పరి శీలనలో ఉన్నాయి. వాటిని పరిశీలించి న తరువాత తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, 'వుడా క్లాసిక్ అపార్ట్‌మెంట్స్' నిర్మాణాల విషయమై, ప్రభుత్వం, ముని సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా 1984వ సంవత్సరంలో జి.ఓ.నెం.113ని జారీ చేయడం జరిగింది. దాని ప్రకారం allotment shall be made to the eligible applicants by drawing lots; while making allotments reservations to S.C.,S.T. and B.Cs. should be observed. అని స్పష్టంగా ఆదేశాలు ఉన్నాయి. ఆ జి.ఓ.ని అమలు చేయకుండా first cum first sold basis పై అమ్మారని, వారే రిటె న్‌గా ఒప్పుకొన్నారని ఇచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా. ప్రభుత్వం రిలాక్సేషన్ ఇచ్చిందా. ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. లకు ఇవ్వాల్సిన కేటాయింపులు లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం రిలాక్సేషన్ చేసిందా. రూ.22 కోట్ల మొత్తం దీనికి ఇనీషియల్ అసెస్‌మెంట్ కాగా, రూ.34 కోట్లు చెల్లించారు. ఇది వాస్తవం. ఎక్సెస్ ఎందుకు చెల్లించారు. వైస్ ఛైర్మన్, వుడా సెక్రెటరీ, వుడా అకౌంట్స్ ఆఫీసర్ బినామీ పేర్లతో కాంట్రాక్టర్ల దగ్గర పెట్టిన ఇళ్లలో నుంచి వారి వారి కుటుంబ సభ్యులకు ఇవ్వగా వారు ఎక్కువ రేటుకు అమ్ముకొన్నారన్న ఆరోపణలు వచ్చాయి. విజిలెన్స్ కమీషన్ రిపోర్టులో వీరికి గల సంబంధాన్ని ఏమైనా ప్రస్తావించిందా చెప్పాలి.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, జి.ఓ. 113 ప్రకారం ఎస్.సి. ఎస్.టి. బి.సి.లకు సంబంధించిన నిబంధనలు పాటిస్తే డిమాండ్ ఉండదు. కాబట్టి ఎగ్జంప్షన్ కావాలని అన్నారు. అంటే డిమాండ్ లేదు, కాబట్టి ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్స్‌ని ఎగ్జంప్ట్ చేస్తారా? జి.ఓ. 113కి ఎగ్జంప్షన్‌ని ఎవరు ఇచ్చారు. Pending the VUDA Board ratification మేము నోటిఫికేషన్ ఇస్తామని 'వుడా' వారు చెప్పారు, అసలు 'వుడా' బోర్డు ర్యాటిఫై చేయకుండా రిజర్వేషన్స్‌ని ఎగ్జంప్ట్ చేయడం నేరం కాదా, అసలు బోర్డుకి ఆ అధికారం ఉందా, రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.ని ఎగ్జంప్ట్ చేసే అధికారం 'వుడా' కి ఉంటుందా? అసలు వుడా కూడా ఎగ్జంప్షన్ ఇవ్వలేదుట. రాటిఫికేషన్ పేరుతో ఇచ్చారు. ఇలా చేసిన అధికారులను మీరు ఏ.పి.ఐ.ఐ.సి.లో ముఖ్య అధికారిగా నియమించడం ఏ రకంగా న్యాయమో తెలియజేయాలి.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, 'వుడా'కి ప్రభుత్వం అధికారం ఇచ్చింది. వుడా వారు దాని ప్రకారమే చేశారు. ఈ రిజర్వేషన్స్ విషయమై విజిలెన్స్ వారు పాయింట్ అవుట్ చేయలేదు. ఈ విషయం అసలు ప్రస్తావనకే రాలేదు. ఇంకా కొన్ని ఇళ్లు ఉన్నాయి. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. ఏదేమైనా దీన్ని వెరిఫై చేసిన తరువాత ల్యాప్సెస్ ఉంటే వాటిపై తప్పకుండా చర్యలు తీసుకొని ఆ లోటుని భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తాను.

**ఉ.10.20**

With the permission of the Government only VUDA has implemented the scheme. It has no right to implement anything without Government's permission. అందుచేత గవర్నమెంట్ ఇచ్చిన అధికారాలతో , దాని ఆదేశాల ద్వారానే హుడా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కాని ఏమైనా చిన్న చిన్న ల్యాప్సెస్ వుంటే విజిలెన్సు వారు చెప్పిన వాటిని మేం పరిశీలన చేస్తున్నాం . ఏమైనా చిన్నవైనా సరే, పెద్దవైనా సరే చర్యలు తీసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. దీనిని ఒక మోడల్ కాలనీగా నిర్మాణం చేయడం జరిగింది. ఈ కాలనీ పూర్తిగా మోడల్ కాలనీగా నిర్మాణం చేయబడింది. మీరు మా దృష్టికి తీసుకు వచ్చిన విషయాలను కూడా మేం తప్పకుండా పరిశీలన చేస్తాం .

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, 2005లో హుడా ఓపెన్‌గా నోటిఫికేషన్ ఇచ్చి, ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు రిజర్వేషను అమలు చేయము అని చెప్పి ఇచ్చిన తర్వాత 2008 వరకు మా దృష్టికి రాలేదని అంటున్నారా? లేక గవర్నమెంటు ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు రిజర్వేషను అమలు చేయక్కరలేదని పర్మిషను ఏదైనా ఇచ్చారా? మీ దృష్టికి రాకుండా హుడా 2005లో నోటిఫికేషన్ ఇస్తే వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు? మీ దృష్టికి వస్తే మీరే పర్మిషను ఇచ్చారేమో అదే చెప్పండి.

శ్రీ కోనేరు రంగారావు : మేము పర్మిషను ఇవ్వలేదు. అది మా దృష్టికి రాలేదు. కాని ఇప్పుడు మీరు మా దృష్టిలో పెడుతున్నారు కనుక దాని మీద తప్పకుండా పరిశీలన చేసి ఏ మాత్రం అవకాశం వున్నా దానికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, సామాజిక న్యాయం జరగాలనే మనం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషను పెట్టాం . అది ఇప్పుడు గవర్నమెంటుకు వున్న 103 ఎలాట్ అయిపోయాయి. ప్రైయివేటు వారి

వద్ద వున్నవి వున్నాయి. గవర్నమెంటు దానికి ఎస్సి,ఎస్టి వారికి రిజర్వేషను ఇవ్వకుండా , ప్రైయివేటు దాని మీద ఇవ్వవలసిందిగా మనం ఇంపోజ్ చేసే అధికారం వుంటుందాండీ? మంత్రి గారు అంటారు మనం వున్నదానిలో ఎలాట్ చేస్తాం అంటారు. ఉన్నది ఎవరి వద్ద వున్నదండీ? ప్రైయివేటు వారి వద్ద వారి పరిధిలో వచ్చిన సంఖ్య వుంది. ఇది గవర్నమెంటు ఇవ్వవలసిన సంఖ్యలో ఇవ్వకుండా దీనిన మనం చేయగలుగుతామా? దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

రెండవ విషయం మనం ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక కాన్సెప్టును డెవెలప్ చేశాం . మేం అర్బన్ ఎఫెక్ట్స్ పార్టీ తరఫున నేను ఛైర్మన్‌గా వుండి దీనికి రెకమెండ్ చేశాను అధ్యక్షా. ఎక్కడెక్కడైతే పెద్ద పెద్ద వెంచర్సు వున్నాయో అక్కడ వీకర్ సెక్షన్సుకు కూడా ఇండ్లు కట్టాలి అంటే గవర్నమెంటు ఒప్పుకుంది. ఆ విధంగా గవర్నమెంటు పాలసీ వుంది. మనం వైజాగ్‌లో ఆ పాలసీని ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదండీ? అది వుంటే ఈ ఇబ్బందులే వుండేవి కాదు. ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ కాలనీ చాలా కాస్ట్‌లీగా కట్టిన కాలనీ. దీనిలో మొట్టమొదట రిజర్వేషన్స్ లేవు. ఎందుకంటే చాలా కాస్ట్‌లీ కనుక. హరిజన, గిరిజన , పేద వారు ఎవరూ కూడా ఈ కాలనీలో ఇళ్లు కొనగలిగే శక్తి కలిగిన వారుండదనే ఉద్దేశ్యం . దీనిని మోడల్‌గా కట్టి దీని ఎక్స్‌పీరియన్సుతో , భవిష్యత్తులో మీలాంటి పెద్దలు చెప్పినట్లుగా ఆ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కాలనీలను కట్టేప్పుడు తప్పకుండా పరిశీలన చేయడానికి వీలుంటుందనే ఉద్దేశ్యంతో వున్నాం . మీరు సూచించిన ప్రకారం భవిష్యత్తులో ఇలాంటివి నిర్మాణం చేస్తున్నప్పుడు పరిశీలన చేసి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం .

(అంతరాయం )

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, లక్షలాది హరిజన, గిరిజనులకు మీరు ఈ విషయంలో సామాజిక న్యాయం చేయకపోవడం మూలంగా దానికి నిరశనగా మేం సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

( తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులంతా సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, సామాజిక న్యాయం చేయక పోవడానికి నిరసనగా నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(సి.పి.ఐ(ఎమ్)కి చెందిన శ్రీ సిహెచ్. సీతారాములు వాకౌట్ చేశారు. )

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, మా ప్రభుత్వం చేసినంతగా సామాజిక న్యాయం ఇంతవరకూ ఎవరూ ఎన్నడూ చేయలేదు. ఈ నాలుగు సంవత్సరాలుగా మేం చేసినది అందరికీ తెలుసు. వెల్‌నోన్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎక్కడయినా, ప్రభుత్వ పరంగా గాని, హుడా పరంగా గాని లేకపోతే హౌసింగ్ బోర్డు పరంగా గాని ఎక్కడైనా ఇటువంటి గేటెడ్ కమ్యూనిటీస్ డెవలప్ చేసిన ప్రతి దగ్గరా కూడా గవర్నమెంట్ క్లియర్ కట్ డైరెక్షన్సు ఇచ్చింది. అక్కడ ఎస్సి, ఎస్టిలకు కావలసిన విధంగా వారు

ఎకనమికల్‌గా ఎఫర్టు చేయలేని పరిస్థితులు వుంటే రొంత భాగాన్ని వారికి కేటాయించి, ఆ రేటులో వారికి బిడ్డింగ్స్ కట్టమని, ఇంత క్లియర్ కట్ డైరెక్టన్సు వుంటే కొంత మంది అధికారులు ఇది ఎఫర్టబుల్ కాదన్నప్పుడు దీనిలో ఎస్సి, ఎస్టిలకు ఎగ్జెమ్క్షన్ ఇవ్వడం అనేది … it is nothing but challenging the Government. It is very sad to bring this incident to your notice. Through you, I would request the Government to take stringent action against the concerned officers who have clearly violated the Government's guidelines.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, ఎస్సి, ఎస్టి లకు కూడా ఇవ్వాలన్నది మన వద్ద లేదు. ఈ నాడు వున్నటువంటి ఎక్స్‌పీరియన్సు ప్రకారం తర్వాత మేం నిర్మాణం చేయబోయే వాటిలో తప్పకుండా వారు చేసిన సూచనలను ఇంప్లిమెంట్ చేస్తాం గాని, గవర్నమెంటు ఇచ్చిన దానిని వారు ఓవర్ టేక్ చేయలేదు. అక్కడ ఎవరూ ఏ ఆఫీసర్సు కూడా గవర్నమెంటు చెప్పిన ఆదేశాలను ఓవర్ టేక్ చేయలేదు. ఇందులో గవర్నమెంటు ఎస్సి, ఎస్టిలకు సంబంధించి చేయవలసిందిగా ఆదేశాలను ఇచ్చి వుంటే వాటిని అక్కడి అధికారులు ఓవర్ లుక్ చేయలేదు. మోహన రెడ్డి గారూ, వినండి అందులో మొట్టమొదట ఈ అంశం లేదు కనుక దీనిని వారు ఓవర్ లుక్ చేసే సమస్య ఎక్కడ వుంటుంది? ఇకమీదట మేము దానిని పరిశీలన చేసి ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం . ఇప్పటి వరకు జరిగిన దానిలో ఆఫీసరు ఓవర్ లుక్ చేశారు, వారి మీద చర్య తీసుకోవాలి అనడం పద్ధతి కాదు. అందుకు అవకాశం లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు: సార్, రాజ్యాంగ పరంగా సంక్రమించిన రిజర్వేషన్స్ ఇవి. ఎస్సి, ఎస్టి లకు సబంధించి క్వాలిఫికేషన్సులో గాని మరోటి గాని అర్హత వున్న వారు వుండరేమో, దొరకరేమో అన్న ఉద్దేశ్యంతో రిజర్వేషన్‌కు సంబంధించి నోటిఫికేషన్‌లో ఇవ్వకపోవడం అన్నది చేయడం సరైంది కాదు సార్. వారు కొనడానికి శక్తి లేదని ముందే ఊహించుకుని ఆ విధంగా చేయడం సక్రమంగా లేదు. కాబట్టి, ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి, వెంటనే ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషను కల్పిస్తూ నోటిఫికేషన్ ఇస్తారా?

రెండవది, వుడా అన్నది గవర్నమెంటు తాలూకు సంస్థ అని మీరే అంటున్నారు. కాని అది అటానమస్‌గా ఏ అనుమతులూ లేకుండా దాని ఇష్టా రాజ్యంగా అక్కడ చెలాయించడం జరుగుతోంది. హౌసింగ్ స్కీమ్స్ కేవలం పెద్దలకు మాత్రమే ఉపయోగపడేలాగా ప్రభుత్వ భూములు ఉపయోగిస్తున్నారు తప్ప , సాధారణ ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేవిగా ఏవైనా హౌసింగ్ స్కీమ్సు టేకప్ చేశారా? ఎందుకు మీరు టేకప్ చేయరు? క్రాశ్ సబ్సిడీతో అవసరమైనట్టు పెద్దల దగ్గర లాభాలు సంపాదించి, ఆ లాభాలను పేదలకు పంచేలాగా , హౌసింగ్ స్కీమును ఏర్పాటు చేసి పేదలకు మీరు ఇవ్వాలి. గతంలో అవి అలా చేయడం జరిగింది. కాని మీరు ఇప్పుడు అలా చేయడం లేదు? ఎందుకు చేయడం లేదు. ఆ విధమైన స్కీమ్సు మీరు తయారు చేసి భవిష్యత్తులో అన్ని రకాల సదుపాయాలూ కల్పిస్తూ, మధ్యతరగతి పేదల కొరకు కాలనీలు నిర్మిస్తారా?

హౌసింగ్ వారు రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆ రోడ్లు పొలాల్లోనూ, గవర్నమెంటు భూముల్లోనూ రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు. కోట్లాది రూపాయలు హుడా ఖర్చు పెడుతోంది. రియలెస్టేట్ వ్యాపారులకు వాళ్ల తాలూకు రేట్సు పెంచడానికి ఉపయోగ పడే విధంగా విశాఖపట్నంలో వున్న వుడా నిధులన్నీ దానికే ఖర్చు పెడుతోంది తప్ప సాధారణ ప్రజల కొరకు ఖర్చు పెట్టడం తక్కువ అవుతోంది. కాబట్టి విశాఖ పట్నం సిటీలో ఎక్కడ రోడ్సు వేశారు, దానికి ఎంత ఖర్చు పెట్టారు అనే విషయాలను విచారణ చేయించండి. అర్బన్

డెవెలప్‌మెంట్ వైస్ ఛైర్మన్ కూడా అక్కడున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై పోయి, లాలూచీపడి వారి వద్ద సైట్లు కూడా తీసుకున్న పరిస్థితి వుంది. అందువల్ల వారికి రోడ్లు వేసే పరిస్థితి వచ్చింది. కాబట్టి , ఆ ఖర్చు అంతటి మీదా మీరు ఎగ్జామిన్ చేయాలి. ఆ ఇర్రెగ్యులర్ ఎక్స్‌పెండిచర్ మీద ఎంక్వయిరీ చేసి దానిని రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, ఈ సామాజిక న్యాయాన్ని ఓవర్ లుక్ చేసే సమస్యే లేదని ఇంతకు ముందే మనవి చేశాను. ఏదైనా వుంటే భవిష్యత్తులో ఆలోచన చేయడం జరుగుతుంది. ఇది ఇంటెన్షనల్‌గా పేదవారు కొనలేరు కనుక ఒక మోడల్ కాలనీ కట్టడం జరిగింది. ఇప్పటికి కూడా కొన్ని ఇళ్లు వున్నాయి. Anybody can come forward. అవకాశం వుంటే ఇస్తాం . సామాజిక న్యాయం అంటే, వైజాగ్‌లోనే జె.ఎన్.ఎమ్.యు.ఆర్.ఎమ్. స్కీం కింద 15 వేల ఇళ్లు నిర్మాణం చేస్తున్నాం . ఇది కూడా అందులో భాగమే. ఈ వుడా స్కీమ్స్‌లో తప్పకుండా రిజర్వేషన్సు వుంటాయి. వివరాలు కావాలంటే తప్పకుండా తర్వాత ఇస్తాం . మీరు సెపరేట్‌గా అడగండి తప్పకుండా వాటికి సంబంధించిన వివరాలన్నీ మీకు ఇస్తాం . మీరు వేరే ప్రశ్న ద్వారా రండి. కనుక ఇక్కడ ఏవిధమైన పక్షపాతం లేదు.

ఉ.10.30

వీరభద్ర రావుగారు అడిగినట్లు, ఒక పేళ్ల దాని యొక్క రెస్పాన్స్‌ను బట్టి, పేదవారు కూడా మాకు ఇక్కడ కావాలని ముందుకు వస్తే, వారికి అనుగుణంగా దురుద్దేశంగాని, సామాజిక న్యాయానికి విరుద్ధంగాగాని ఈ కాలనీల నిర్మాణం చేయలేదు. ఏ స్థలంలో కూడా అట్లా జరగలేదు, జరగవుకూడాను. ఏదైనా సలహాలుంటే..., మాకు సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు ఒక విషయం చెప్పారు. అధికారులు వారిష్టం వచ్చినట్లుగా చేస్తున్నారు.. ఈ ప్రభుత్వాన్ని అసలు లెక్కచేయడంలేదని అన్నారు. మీరు ఆ విషయాన్ని స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే.... (మైక్ కట్ అయ్యింది)

(సభ్యులు డా.కె.నాగేశ్వర్ నుండి సభకు అంతరాయం)

MR.CHAIRMAN: Mr.Nageswar you want make a speechs. You don't want to hear the Minister. first let the Minister give his answer.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు అడిగారు. తమరి ద్వారా వారికి మనవిచేసేది ఏమిటంటే, వుడా అధికారులు విచ్చల విడిగా ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వాన్ని లెక్కచేయకుండా పని చేస్తున్నారని అన్నారు. గౌరవ సభ్యులు ఏదైనా స్పెసిఫిక్ కేసులు చెప్పినట్లయితే, వితిన్ డేస్ మేము ఎంక్వాయిరీ చేసి, we will take an appropriate action. దాని మీద అసలు ఆలోచనే లేదు. అందుచేత, ఏదో మోడల్ కాలనీని కట్టాము. దీని రెస్పాన్స్ ఏమిటో చూస్తున్నాము. మీ అందరి యొక్క సలహాల ప్రకారం మాకు ఉన్న అనుభం ప్రకారం, తప్పకుండా, తదుపరి, ఇలాంటి కాలనీలను మేము నిర్మించబోయేటప్పుడు గౌరవ సభ్యులను కూడా భాగస్వాములను చేయడానికి ప్రయత్నం చేస్తాము.

కాని సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఈ ప్రభుత్వం ఎక్కడా చేయలేదు, చేయదు, చేయబోదు. సామాజిక న్యాయానికి అన్ని కులాలలో ఉన్న పేదవాళ్లకు ఇవ్వాళ, రూ.30 కోట్లతో వారికి స్కాలర్‌షిప్స్ మరియు ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ ఈ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఏ వర్గాన్ని విస్మరించలేదు, ఏ వర్గానికి వ్యతిరేకంగా చేయలేదు. అర్హతకలిగిన ప్రతి పేదవానికి సాంఘిక, ఆర్థిక, సామాజిక న్యాయం చేయాలనేదే ఈ ప్రభుత్వ ఉద్దేశం. గౌరవ సభ్యులు చేసిన సూచనలు తీసుకొని, తప్పకుండా వాటి గురించి ఆలోచించి న్యాయం చేస్తాము.

**సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు ప్రవేశ పరీక్ష**

ప్రశ్న నెం.(22) 1592 సర్వ శ్రీ విటపు బాలసుబ్రమణ్యం, డి.రామిరెడ్డి,

గౌరవ నీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని 5,6 తరగతులకు అడ్మిషన్ కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు? ఎంతమంది విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చారు? ఖాళీగా ఉన్న సీట్ల సంఖ్య ఎంత?

ఇ) ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందు కోసం తీసుకున్న చర్యలేమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్)

అ) అవునండీ.

ఆ) పరీక్షకు హాజరైన, అడ్మిషన్ పొందిన విద్యార్థుల సంఖ్య, ఖాళీగా ఉన్న సీట్ల సంఖ్య ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| తరగతి | 2008 క్యాట్‌కి హాజరైన మొత్తం | ఎస్‌డబ్ల్యుఆర్ఎస్‌లో మంజూరైన సీట్ల సంఖ్య | ఎస్‌డబ్ల్యుఆర్ఎస్‌లో భర్తీ అయిన సీట్ల సంఖ్య | ఖాళీగా ఉన్న సీట్లు |
|---|---|---|---|---|
| 5వ తరగతి | 86,005 | 26,000 | 24,041 | 1,959 |
| 6వ తరగతి | 94,736 | 9,000 | 9,000 | ఖాళీలేవి లేవు |

సి) 5,6 తరగతులలోని ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసే విషయమై విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి 7-7-2008వ తేదీన రాష్ట్రంలోని నైవాసిక పాఠశాలల ప్రిన్సిపాళ్లందరితోను ఒక వీడియో కాన్ఫెరెన్సును నిర్వహించారు. తదనుసారంగా, ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి సవివరమైన మార్గదర్శక సూత్రాలను జారీ చేయడమయింది. ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి సంస్థ స్థాయిలో 20-7-2008 వ తేదీన ఒక ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించడమయింది. ఫలితాలను కూడా అదే రోజు సాయం కాలం ప్రకటించడం జరిగింది. ఖాళీ సీట్లలో అడ్మిషన్ల ప్రాసెస్సు జరుగుతున్నది. అంతేగాక, ఖాళీ లేర్పడినపుడు, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించవచ్చునని, కులం కేటగిరీలను తగు విధంగా పాటిస్తూ నిర్ణీత అడ్మిషన్ నియమావళి ప్రకారం అడ్మిషన్లు ఇవ్వవచ్చునని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక సంస్థల ప్రిన్సిపాళ్లందరినీ ఆదేశించడమయింది. పాఠశాలల్లో అడ్మిషన్లు ముగియడానికి చివరి తేది 31-8-2008గా ఉంటుంది. ఈ తేదీనాటికి ఖాళీగా ఉన్న సీట్లన్నింటినీ భర్తీ చేయడమవుతుందని ఆశించడమయింది.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని రకాల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షలు, ఇప్పటివరకు, ఆయా సంస్థలే నిర్వహించుకుంటున్నాయి. అందువల్ల జూన్ 12వ తేదీకి అడ్మిషన్స్ పూర్తై, ఇప్పటివరకు, సజావుగా జరుగుతున్నది. కాని ఈ సంతవ్సరం క్రొత్తగా అన్ని పాఠశాలలు కలిసి, పాఠశాల విద్యాశాఖ నాయకత్వాన ఒక పరీక్ష పెట్టాలని నిర్ణయించుకున్న తరువాత, దాని కొరకు ఓఎంఆర్ షీట్స్‌తో పరీక్షలు పెట్టాలని మీరు నిర్ణయం చేశారు. ఫలితంగా పరీక్షలలో పిల్లలు రాయలేకపోయారు. 5వ తరగతి పిల్లలకు తెలుగు మీడియంలో పరీక్ష పెట్టారు. హాజరైన పిల్లలలో ఎక్కువ మంది ఇంగ్లీషు మీడియం వారుండడం వలన రాయలేకపోయారు. ఆ పేపర్లు దిద్దాల్సి వచ్చేసరికి మీ సాఫ్ట్‌వేర్ పని చేయలేదు. పనిచేయలేకపోయేసరికి మళ్లీ మ్యాన్యువల్‌గా దిద్దాల్సిన పరిస్థితి వచ్చింది. ఫలితంగా ఏమైయ్యిందంటే, ఈ పరీక్షంతా గందరగోళంగా మారి వేలాది పోస్టులు మిగిలిపోయి, పిల్లలు లేకుండా ఉండే పరిస్థితి వచ్చిన తరువాత, ముఖ్యకార్యదర్శి గారు మిమ్ములను పరీక్షలు పెట్టుకోండని అడిగారు. మంత్రిగారు, వారు పెట్టిన పరీక్షల గురించి మాత్రమే మాకు జవాబిచ్చారు. కాని, మీ సంస్థలలో అడ్మిషన్స్ కోసము ఎప్పుడూ లేనట్లుగా, పాఠశాల విద్యాశాఖ పెట్టిన పరీక్షల వల్ల ఈ గందరగోళమంతా వచ్చింది. 6వ తరగతి పిల్లవాడికి 50 మార్కులు వచ్చినా.. సీటు రాలేదు, 5వ తరగతి పిల్లలు ఎంతమంది హాజరైనా సీట్లు మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. ఈ వ్యవహారమంతా ఎందుకు వచ్చిందంటే, పాఠశాల విద్యాశాఖ వాళ్లు, మీ వ్యవహారంలో జోక్యంచేసుకున్నదువల్ల వచ్చిందని, మేము అభిప్రాయపడుతున్నాము.

చివరికి ఏమైయ్యింది, ఇప్పుడు ఆగస్టు 31వ తేదీ వరకు, ఈ పిల్లలు అడ్మిషన్స్ చేసుకోవచ్చని మీరు ఇచ్చారు. అంటే ప్రతి సంవత్సరం జూన్ 12 నాటికే అడ్మిషన్స్ పూర్తైయ్యేది కాస్త, ఈసారి ఆగస్టు 31వ తేదీ వరకు సాగే పరిస్థితి రావడం జరిగింది. రెండు, యూనిట్ టెస్ట్‌లు అల్‌రెడీ పిల్లలకి అయిపోయినాయి. అయిననూ వాళ్లు ఉండేటువంటి పరిస్థితి వచ్చింది. ఇదికాకుండా, 5,6 తరగతులకు ఇప్పటివరకు టెక్స్ట్‌బుక్స్ కూడా ఇయ్యలేని పరిస్థితి తెచ్చారు.

అధ్యక్షా, నేను స్వయంగా 12 పాఠశాలను చూసి వచ్చి మాట్లాడుతున్నాను. 52 వేల మంది పిల్లలకు సంబంధించిన విషయం. ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారు. 5వ తరగతికి ఏ పుస్తకాలు ఇవ్వాలి అనేది ఇప్పటికీ వీళ్లు తేల్చలేదు, పుస్తకాలు ఇచ్చే సంగతి దేవుడెరుగు, 6వ తరగతికి పుస్తకాలు అసలు ఇవ్వలేదు. ఈ పరిస్థితి రావడానికి, పాఠశాల విద్యాశాఖ క్రొత్తగా పరీక్షల విధానం మీ నెత్తిమీద రుద్దడమే దీనికి కారణమని

మేము అభిప్రాయపడుతున్నాము. ఇప్పటికైనా దానిని తొలగించి, మీ పరీక్షల మీరు నిర్వహించుకొని, మీ నిర్వహ ణ మీరు చేసుకుంటే, గతంలోలాగా సజావుగా ఉంటుందని అభిప్రాయపడుతున్నాము. మంత్రిగారు దీని మీద వివరాలు ఇవ్వాలి. మీరు పెట్టిన పరీక్షల గురించి కాదు మేము అడిగింది. మేము అడిగింది, మీ స్కూళ్లలో ముందుగా వాళ్లు పెట్టి, మిమ్ములను ఇబ్బంది పెట్టిన పరీక్షల గురించి.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, సభ్యులు వి.బాలసుబ్రమణ్యంగారు అడిగారు, అదేవిధంగా తమరి ద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను. గతములో ఉన్న సిస్టాన్ని మార్చడానికి కారణాలు ఏమిటి? అంటే ఏ సంస్థకు ఆ సంస్థ సప్రేట్‌గా ఎగ్జామినేషన్ నిర్వహించే విధానాన్ని మార్చి, నిర్వహించడానికి కారణం ఏమిటి? మాకు తెలిసినంతవరకు మా శాసన మండలి సభ్యులతో ఒక మీటింగ్ జరిగింది. మూడు సొసైటీలను కలిపి ఒకటి చేయాలనే ఆలోచన వచ్చిన నేపథ్యంలో తీసుకున్నారా? అది చేయకుండానే సప్రేట్, సప్రేట్‌గా ఉండేటప్పుడు ఎందుకు చేసుకోవాల్సివచ్చింది. ఇప్పుడు ఖాళీలను కూడా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు ఆయా సంస్థలు నియమించుకోమని ఉన్నాయి, మళ్లా వివరాలు ఏమిటి? ఇది చాలా విచిత్రంగా ఉంది. ఒక గవర్న్‌మెంట్ టెస్ట్ పెట్టారు. అంతటితో బాగానే ఉంది. ఇక మిగిలిపోయిన ఖాళీలను ఏవిధంగా జారీచేయాలన్నప్పుడు మార్గదర్శకాలు ఇచ్చారని చెప్పారు. ఏమిటో ఆ మార్గదర్శకాలు సభముందు ఉంచాల్సిందిగా కోరుతున్నాను. అడ్మిషన్ నియమావళిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చెప్పారన్నారు. ఇక్కడ ట్రైబల్ వెల్ఫేర్ మినిష్టర్‌గారు ఉన్నారు, సోషల్ వెల్ఫేర్ మినిష్టర్‌గారు ఉన్నారు. వాళ్లిదరికీ ఏమాత్రం తె లియకుండా నేరుగా ఇవ్వడానికి విద్యాశాఖ కార్యదర్శికి అధికారం ఇవ్వడానికి కారణాలు ఏమిటో చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను.

SRI PILLI SUHASH CHANDRABOSE: Sir, Government have taken a decission to Introduce CBSE syllabus with English Medium in all Residential Schools for Strengthen of the Residential Schools Education. అందుచేత, సిబియస్ఇ సిలబస్ క్రొత్తగా ఇంట్రడ్యూస్ చేయాలనే ఒక ప్రధానమైన నిర్ణయం తీసుకోవడం వలన మన రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధానమైన ఇనిస్టిట్యూషన్స్‌లో కూడా ఒక కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఉ. 10.40

ఆ నిర్ణయం ప్రకారం కామన్ ఎంట్రెన్స్ జరిపిన తర్వాత వారు మాకు లిస్టులు పంపించారు . ఆ లిస్టుల ప్రకారం సమానవారీగా ఎవరికి ఎంతెంత రిజర్వేషన్ ఇవ్వాలో ఆ యొక్క రిజర్వేషన్ పాటిస్తూ మేం అడ్మీషన్ చేసుకున్నాం అధ్యక్షా . ప్రధానమైన కారణం సిబియస్‌సి సిలబస్ ఇంట్రడ్యూస్ చేయాలని, దీన్ని స్ట్రెంతెన్ చేయాలనేది ఒక కారణం . కాని ఎవరి మీద బలవంతంగా రుద్దాలనే అభిప్రాయం ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు లేదు . మొట్టమొదటనే అందరు గౌరవ సభ్యులతో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసిన తర్వాతనే ఈ విధానాన్ని అమలు చేశారు . అందరికీ తెలియజేసిన తర్వాత మాత్రమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది . దయచేసి అందరు అర్థం చేసుకొని దీన్ని అనుమతించాలి . ఇది కేవలం ఎడ్యుకేషన్‌ను పటిష్ట పరచడం కోసం మాత్రమే సిబియస్‌సి సిలబస్ స్టాండర్డ్స్ పెంచాలని ఇంట్రడ్యూస్ చేశాం .

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు, కాని ఒక విషయం మాకు స్పష్టంగా చెప్పండి. మీరు పెట్టిన ఉమ్మడి పరీక్షలలో ఎంత మంది పాస్ అయ్యారు? ఎన్ని ఖాళీలు మిగిలాయి? ఆయా కాలేజీల ప్రిన్సిపాల్‌లు ఎన్ని ఖాళీలు స్వంతంగా భర్తీ చేసుకున్నారు?

రెండవది OMR విధానం ద్వారా నిర్వహించే పరీక్షకు ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? ఇంతకు ముందు పరీక్షలకు లేని విధంగా ఇంత డబ్బు ఖర్చు పెట్టడానికి అవసరం ఏం వచ్చింది? ఇప్పుడు దీనివల్ల ఆరవ తరగతిలో ఎన్ని ఖాళీలు తగ్గించారో ఆ విధంగా తగ్గించిన దాన్ని పెంచిన తర్వాత రిపర్‌కేషన్స్ ఎలా ఉంటాయని మీరు అంచనా వేసుకొని చెప్పండి.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు కొత్తగా సిబియస్‌సి సిలబస్ పెడుతున్నాం కాబట్టి అయిదవ తరగతి, ఆరవ తరగతి ఉమ్మడి పరీక్ష నిర్వహిస్తున్నట్లుగా వారు సమాధానంలో చెప్పారు . అసలు ఉమ్మడి పరీక్షకు, సిబియస్‌సి సిలబస్‌కు సంబంధం లేదు . ఉమ్మడి పరీక్ష అనేది అయిదవ తరగతి చదువుతున్న SC,ST,BC పిల్లలలో నాణ్యతను కల్గినటువంటి విద్యార్థులను ఎంపిక చేయడానికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నాం . ఈ పరీక్ష నిర్వహణలో OMR షీట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని ఆలోచన చేశాం . ఆ యొక్క పద్ధతి చెడిపోయిన మాట వాస్తవమా కాదా? అది ఒకవేళ చెడిపోయినట్లైతే మీరు మ్యానువల్ ద్వారా ఏ విధంగా పరీక్ష పేపర్లు దిద్దించారు ? అంతే కాకుండా తప్పులు దిద్దినటువంటి వాళ్లలో ఎవరు కూడా పిల్లలు ముందుకు రాలేదు . ఈరోజు అన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి . కాబట్టి ఎందుకొరకు ఖాళీలు ఉన్నాయి అనే దాని మీద ఏమైనా పరిశోధన జరిగిందా? కాబట్టి వీటి మీద స్పష్టమైన సమాధానం ఆలోచన చేసి చెప్పండి . మన రాష్ట్ర ప్రభుత్వం SC,ST,BC పిల్లలను ఉద్ధరించాలన్న తపనతోని ఈ యొక్క పాఠశాలలు చేపట్టారు . ఈ పాఠశాలలో చదువుకోవడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు . ఎందుకు ఎవ్వరూ రావడం లేదు అనేది ఆలోచన చేయాలి తప్ప మీరు పట్టిగనే ఏదో చేస్తున్నాం అంటే ఎట్లా సార్ . కాబట్టి మీద్వారా మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే ఉమ్మడిగా పరీక్ష నిర్వహించేటటువంటి విధానంలో లోపం ఉన్నట్లుగా మేం భావిస్తున్నాం అది సరైందా కాదా ? రెండు ఇప్పుడు ఏదైతే ఉమ్మడి సర్వీస్ అని పెట్టడం పాఠశాలలన్నింటిని కూడా ఒకే సొసైటీ క్రిందకు తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నట్లుగా గతంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు చెప్పారు .

MR. CHAIRMAN: What do you want now? ఖాళీలను ఎట్లా భర్తీ చేస్తారు అని కదా? అది అడుగడం లేదు?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః ఖాళీలను భర్తీ చేసే విధానం వారు చెప్పారు సార్ . మూడు నెలల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల జూన్, జులైలో నిర్వహించవలసిన యూనిట్ టెస్టులు కూడా రద్దయ్యాయి . ఆగస్టులో నిర్వహించవలసిన యూనిట్ టెస్టులు కూడా రద్దయ్యాయి . అయిదవ తరగతికి ఇంకా ఏ పాఠ్య పుస్తకాలు పెట్టాలనేది ఇంత వరకు నిర్ణయం జరుగలేదు . కాబట్టి మన విధానం ఏమిటి అనేది రాష్ట్ర ప్రభుత్వం దగ్గర స్పష్టత లేదు .

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః అధ్యక్షా, కామన్ ఎంట్రెన్స్ టెస్టు వల్ల షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఏ విధమైన నష్టం జరగలేదండి . Common entrance test was prepared by the Education Department, duly following the pattern of rule of reservation. Therefore, there is no loss to them. ఏ విధంగా కూడా వారికి ఒక్క సీటు కూడా తగ్గేందుకు అవకాశం లేదు . ఈ విధానం వల్ల

విద్యార్థులు అసలు జాయినే కావడం లేదనే ఆరోపణ చేశారు . విద్యార్థులు జాయిన్ కాకపోయే సమస్యే లేదండి .అయిదవ తరగతిలో ఉన్న ఖాళీలన్నీ కూడా త్వరలో భర్తీ చేయడానికి ఆదేశాలు ఇచ్చాం . ఈ ఆగస్టు నెలాఖరుకల్లా పూర్తి చేస్తాం . రెసిడెన్షియల్ పాఠశాలలో గత సంవత్సరం 22,240 మంది విద్యార్థులు అడ్మీషన్స్ తీసుకుంటే during this current year 35,000 students admissions జరిగాయి . అందుచేత దీంట్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు, దీని మీద ఎవరూ అట్రాక్ట్ కావడం లేదన్నది చాలా అన్యాయమైన ఆరోపణ . దయచేసి అర్థం చేసుకోండి మేం కేవలం పటిష్టమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడానికి మాత్రమే ఈ యొక్క పద్ధతి అమలు చేస్తున్నాం తప్ప దీంట్లో షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎక్కడ కూడా వక్రీకరించడం కాని పక్క దారి పట్టించాలని కాని ఎంత మాత్రం ఆలోచన లేదు . దయచేసి మీరు ప్రధానంగా పరిగణలోనికి తీసుకోండి, మీరందరు విద్యా వేత్తలు . పాఠశాలలో మరింత స్టాండర్డ్ తీసుకువస్తే వారి యొక్క భవిష్యత్తు బాగుంటుందని, అందువల్ల కామన్ ఎంట్రెన్స్ టెస్టుకు మీ అందరితోను మరియు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుతో చర్చించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నాం .

శ్రీ దాచూరి రామిరెడ్డిః మొదటి కామన్ టెస్టులో ఎంత మంది పాస్ అయ్యారో చెప్పమనండి అధ్యక్షా .

SRI PILLI SUBHASH CHANDRABOSE: Common test was conducted by the Education Department. దాంట్లో ఎంత మంది అటెండ్ అయ్యారో తమరికి చెప్పాను, ఎన్ని మాకు అలాట్ చేశారో చెప్పాను . రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి మమ్మల్ని అడగండి మేం చెబుతాం .

MR.CHAIRMAN: After Question Hour there is a Short Discussion on Education. Therefore you can participate in that.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, మేం అడిగిన ప్రశ్నే ప్రవేశ పరీక్ష గురించి . ప్రవేశ పరీక్ష నిర్వహణలో తప్పులు జరిగాయి, దాని వల్ల సాఫ్ట్‌వేర్ రద్దు చేసి మ్యానువల్ ద్వారా పరీక్ష పేపర్లు దిద్దించారు . దానికి అన్యాయం జరిగింది అనే దాని మీద చెప్పమనండి .

మిస్టర్ ఛైర్మన్ః అది స్కూల్ ఎడ్యుకేషన్‌లో డిస్కస్ చేద్దామండి .

శ్రీ దాచూరి రామిరెడ్డిః రేపటికి వాయిదా వేసి రేపు అన్ని వివరాలు తెమ్మనండి సార్ .

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః పరీక్షలు నిర్వహించినాయన పాఠశాల విద్యాశాఖ మంత్రి . కాబట్టి వారు జవాబు చెప్పాలే తప్ప సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎట్లా ఇస్తారు సార్?

(అంతరాయం)

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో అయిదు ఆరు తరగతుల ప్రవేశ పరీక్ష నిర్వహించిన మాట వాస్తవమేనా అని అడిగారు . దీంట్లో షెడ్యూల్డ్ క్యాస్ట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేం ఏమైనా పక్కదారి పట్టిస్తే మమ్మల్ని అడగండి . అదే విధంగా ఎవరైతే మెరిట్ స్టూడెంట్స్ ఉన్నారో వారికి ఏదైనా అన్యాయం జరిగితే మమ్మల్ని క్వశ్చన్ చేయండి.

## మార్కెట్ యార్డులలో వేమెన్‌కు సౌకర్యాలు

ప్రశ్న నెం . 23(1577)
సర్వశ్రీ బసవ పున్నయ్య, డా.రాయపాటి శ్రీనివాస్, కె.ఎస్.లక్ష్మణరావు

గౌరవనీయులైన మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని మార్కెటు యార్డులలో పని చేస్తున్న కాటా వేసేవారి (దాదువాస్) సంఖ్య ఎంత;
ఆ) వారికి ఇస్తున్న వేతనాలు, భత్యాల వివరాలేమిటి;
ఇ) వారికి సౌకర్యాలను కల్పించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ యం . మారెప్ప )**

అ ) 1830 మంది పనిచేస్తున్నారు .
ఆ ) బై - లాస్, స్థానిక మార్కెటు పరిస్థితులననుసరించి ఆయా కమిటీలు కాటా వేసేవారికి ఛార్జీలను చెల్లిస్తున్నాయి .
ఇ ) భీమా వర్తింపు, యూనిఫాములు మొదలైన వాటితో సహా కాటా వేసేవారికి అవసరమైన సౌకర్యాలను అందించడానికి అన్ని చర్యలను చేపట్టడమయింది .

డా.రాయపాటి శ్రీనివాస్ః వేమెంట్సుకు సంబంధించినంత వరకు గతంలో అయితే లీగల్ హైర్స్‌కు సంబంధించినవి ట్రాన్స్‌ఫర్ కూడా చేసే అవకాశం ఉండేది కాదు . At the mercy of the committee and officials చేతిలో ఉండేవి . గౌరవ ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డి గారు జి.ఓ.యం.యస్.నెం . 278 ద్వారా legal heirsకు సంబంధించినవి ట్రాన్స్‌ఫర్ చేయడానికి అవకాశం కల్పించారు . అయితే చాలా సంవత్సరాల తరబడి చేసి బాగా వయసు వచ్చిన తర్వాత వాళ్లకు సంబంధించిన legal heirs పిల్లలు different places, different capacities లలో ఉండవచ్చు . అధ్యక్షా, ఇప్పుడు వారు ఏం అడుగుతున్నారంటే legal heirs కు మాత్రమే ట్రాన్స్‌ఫర్ కాకుండా నామినీ సిస్టంలో బదిలీ చేసే అవకాశం కల్పించమని మీ ద్వారా మినిస్టర్ గారిని ప్రత్యేకంగా రెక్వెస్ట్ చేస్తున్నాను .

ఉ. 10.50

అదే విధంగా చాలా మార్కెట్ యార్డ్స్‌లో పనిచేస్తున్నటువంటి వేమెన్స్‌కు నెలకు కనీసం వెయ్యి రూపాయల నుండి పదహేను వందల రూపాయల వరకు కూడా వస్తున్నటువంటి పరిస్థితి లేదు. అందుకని కార్మికులకు కల్పిస్తున్నటువంటి మాదిరిగా వేమెన్స్‌కు సంబంధించినంత వరకు ప్రావిడెంట్ ఫండ్, ఇ.యస్.ఐ. మరియు ప్రమాద భీమా పథకం లాంటి లాభాలను కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా కూలీ రేట్ల విషయంలో కూడా ఒక్కొక్క యార్డ్‌కు ఒక్కో విధంగా వ్యత్యాసం వుంది. అట్లా కాకుండా మినిమమ్ వేజెస్ మాదిరిగా యూనిఫారం రేటును అడాప్ట్ చేయమని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాం. అదే విధంగా కొన్ని మార్కెట్ యార్డ్‌లల్లో వేమెన్స్‌కు సంబంధించిన నియామకాల్లో ఇన్‌డిస్క్రిమినేట్ గా

చేస్తున్నారు. అందుకని వేమెన్స్‌కు సంబంధించిన సంఖ్య విషయంలో ఒక యూనిఫారం గైడ్ లైన్స్‌ను ఫ్రేమ్ చేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతూ, పై విషయాలన్నింటిని పాజిటివ్‌గా కన్సిడర్ చేయమని అడుగుతున్నాను. అదనంగా ఈ మధ్య రైల్వే శాఖలో రైల్వే పోర్టర్స్‌గా పనిచేస్తున్నటువంటి వాళ్లను రైల్వే శాఖా మంత్రి శ్రీ లాలు ప్రసాద్ యాదవ్ గారు గ్యాంగ్ కూలీలుగా పరిగణించారు. అట్లాగే ప్రభుత్వానికి సంబంధించి ఏ విధమైన ఫైనాన్సియల్ బర్డన్ లేనటువంటి పరిస్థితి. అయితే చాలా కాలంగా వేమెన్స్ పనిచేస్తున్నారు. వీళ్లను కూడా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్‌గా కన్సిడర్ చేయుటకు గల అవకాశాలను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్ల వల్సిందిగా మంత్రి గారిని కోరుతూ, ముఖ్యంగా ముందు చెప్పినటువంటి నాలుగైదు అంశాలపై మంత్రిగారిని సానుకూలంగా స్పందించవల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మాణిక్ రావు గారు కూర్చొండి. శ్రీనివాస్ గారు మాట్లాడిందే వ్యాసం లాగా వుంది. మీకు తరువాత మాట్లాడడానికి అవకాశం కల్పిస్తాను.

శ్రీ యం. మాణిక్ రావు: సార్, రంగారెడ్డి జిల్లాలో అతి పెద్ద మార్కెట్ యార్డ్ తాండూరు పట్టణంలో వుంది. It is one of the biggest markets in Telangana Region. The Government is getting nearly Rs. 3.00 Crores towards profit every year. అక్కడ తూకాలు సరిగా వేయడం లేదు. దడ్వాయిల సమస్య తాండూరు మార్కెట్ యార్డ్ నందు ఎక్కువగా వుంది. తాండూరుకు పది కిలో మీటర్ల దూరంలో వున్న ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రం వారు కిలోకు రెండు రూపాయలు ఇస్తున్నారు. ఇక్కడ నేమో రైతు ఇవ్వాలి. అక్కడేమో కొనేవారిస్తారు. Of course, it is a policy matter. మీరు ఆలోచన చేయండి. మా తరుపున ఒక్కటే ప్రశ్న ఏమిటంటే, has any Department in the Government got control over the Market Committees? Is there any mechanism to monitor and maintain the Market Committees across the State.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారు, మీకు మంచి పరీక్షా టైమ్.

శ్రీ మూలింటి మారెప్ప: సార్, నాకు టెస్టులు భరించే శక్తి వున్నది. పెద్దలు మంచి ప్రశ్నను వేశారు. ఇది కార్మిక లోకానికి సంబంధించింది. నామినీలు వేయుటకు జి.ఓ. యం.యస్. నెంబరు 278, తేది. 6.11.2004 ద్వారా నిరాకరించడమైనది. అయితే, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీతో మార్కెట్ కమిటి వేసి గైడ్ లైన్స్ ప్రకారం తూకందారుల నియామకం జరుగును. తరువాత కూలీలకు యూనిఫారం ఇచ్చుటకు వీలు కాదు. వారికి చార్జీలను లోకల్ రేట్ల ప్రకారం పెంచడం జరుగుతుంది. రెండు సంవత్సరాలకు ఒకసారి ఇరవై శాతం మేర పెంచడం జరుగుతుంది. లైసెన్స్‌లు ఇచ్చే విషయాన్ని కూడా మార్కెట్ కమిటినే చూస్తుందని తెలియజేయుచున్నాను. మార్కెట్ కమిటి ఉద్యోగులు వారిని నాలుగవ తరగతి ఉద్యోగుల క్రింద పరిగణిస్తున్నారు.

డా.రాయపాటి శ్రీనివాస్: అధ్యక్షా, ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి ఫైనాన్సియల్ బర్డన్ లేనిదాంట్లో నామినేషన్ పద్ధతిని మరొకసారి పునరాలోచించి పాజిటివ్ నిర్ణయం తీసుకొనవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఇంకొకటి ప్రావిడెంట్ ఫండ్, ఇ.యస్.ఐ. అటువంటి ప్రొవిజన్స్ ఇచ్చే విషయాన్ని పరిశీలించాల్సిందిగానూ, మామూలుగా నాలుగవ తరగతి ఉద్యోగస్థులకు ప్రభుత్వం నుండి గాని, మార్కెట్ కమిటి నుండి గాని, they are not paying a single paisa from their Districts. వాళ్ల

పేమెన్స్‌గా చేసే పనికి సంబంధించినంత వరకు different places లో different rates పే చేయడం జరుగుతుంది. మరల ఒక సారి మంత్రిగారిని దీనిపై ఆలోచించి పాజిటివ్ స్టెప్స్ తీసుకొనవల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, ఇందాక పెద్దలు మాణిక్ రావు గారు మాట్లాడినట్టుగా ఈ దడ్వాయ్‌ల సమస్యలో రైతుల దగ్గరనే మనకు ఇస్తున్నారు. అసలు మార్కెట్ యార్డ్ వారే దానికి బాధ్యత వహించాలి. రైతులకు నష్టం కల్గుతున్న మాట వాస్తవమే. నాయొక్క విన్నపమేమిటంటే రైతుల దగ్గర కాకుండా మార్కెట్ యార్డ్ కాని లేదా వ్యాపారులు గాని దడ్వాయిలకిచ్చేటటువంటి కూలీ ఇవ్వటం అవసరమని నా అభిప్రాయం. ఆ విషయాన్ని ప్రభుత్వం ఏమైనా పరిశీలిస్తుందా అని అడుగుతున్నాను. రెండవ అంశమేమిటంటే ఈ కొలతల యొక్క మిషన్ విషయంలో సాధారణంగా వడ్లు కొనేటప్పుడు, అమ్మేటప్పుడు ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్స్ పెట్టాలని ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఇప్పుడు తూకం వేసేటప్పుడు చాలా మోసాలు చేసి నష్టం కల్గిస్తున్నారు. ప్రభుత్వం దాని మీద ఏమైనా చర్య తీసుకుంటుందా? మార్కెట్ యార్డ్‌లల్లో జరుగుతున్న దోపిడికి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించవల్సిందిగా గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ మూలింటి మారెప్ప: అధ్యక్షా, ఖాటాదారులను నాలుగవ తరగతి ఉద్యోగస్థులుగా పరిగణించుటకు వీలు కాదు. వారియొక్క జీతభత్యాలను కొనుగోలుదారుడే చెల్లించవలెనని బైలాస్‌లో ఆమోదించడమైనది. తరువాత ఖాటాదారుల విషయంలో వారి యొక్క యోగక్షేమాల కోసం లైసెన్స్ వుండి, ఐ.డి. కార్డు వుండి అందులో పనిచేస్తున్న వ్యక్తి చనిపోయినట్లయితే ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలివ్వడం, తీవ్రంగా గాయాలైతే వారికి రూ. 75,000/-లు ఇవ్వడం, మామూలుగా దెబ్బలు తగిలినట్లయితే రూ. 25,000/- లు ఇవ్వడం , తరువాత ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజీవ్ గృహ కల్ప క్రింద గాని, ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద గాని వారికి ప్రభుత్వం స్థలాన్ని ప్రత్యేకంగా మంజూరు చేసి ఇండ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, మేము ప్రశ్న ఒకటి అడిగితే, మంత్రిగారు వేరొకటి సమాధానం చెప్పారు.

(అంతరాయం)

శ్రీ డా. రాయపాటి శ్రీనివాస్: సార్, పి.ఎఫ్., ఇ.యస్.ఐ. గురించి మాట్లాడవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మూలింటి మారెప్ప: సార్, మార్కెట్ యార్డ్స్‌నందు పనిచేసే కూలీలకు ప్రతి మూడు సంవత్సరాలకొకసారి వారి లైసెన్సును రెన్యువల్ చేయడం జరుగుతుంది. మీరు మంచి అనుభవజ్ఞులు, మంచి ప్రశ్న వేశారు, కాబట్టి వారికి సంబంధించి నిర్దుష్టమైన కార్మిక, కర్షక సంక్షేమ పథకాల గురించి మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, పి.ఎఫ్. గాని, కార్మిక భీమాగాని దానిపై తప్పక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, నేను కోరేదేమిటంటే మార్కెట్ యార్డ్స్‌లో దడ్వాయిలకు చార్జీలను రైతుల నుండి కాకుండా, వ్యాపారస్థుల నుండి నేరుగా గాని, మార్కెట్ కమిటీగాని ఇచ్చినట్లయితే బాగుంటుంది.

శ్రీ మూలింటి మారెప్ప: గౌరవ సభ్యులకు నేను చెప్పేదేమిటంటే, మీరు, మేము చెప్పేదన్న వినండి. లేకపోతే మీరన్న మాకు సమాధానాలివ్వండి. మీరు ప్రశ్నలు వేశారు. మేము సమాధానాలు చెప్పాలి కదా. మేము చెప్పేది వినకుండా మా అజెండానే మీరు అజెండాగా మార్చుకుంటే ఎట్లా? ఇది పెద్దల సభా లేకపోతే పిల్లల సభా?

ఉ.11.00

మేము చెప్పింది వినండి. ఏదైనా తప్పులుంటే చెప్పండి సవరించుకుంటాము. ఇంకొకటి, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక, సామాజిక చైతన్యం కల్గించడానికి పుట్టిన పార్టీ ఇది. మీరు లైసెన్సు కలిగిన * క్రియేట్ చేస్తే తప్పు లేదు కాని .........

(అంతరాయం)

మీరు అడిగిన దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. మీకు ఏం కావాలి?

శ్రీ కె. నాగేశ్వర్ : యూనిఫామ్ రేట్లు ఇవ్వమని అడుగుతున్నాం. అది న్యాయమా? కాదా?

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రిగారు ముందు ఆ * అనే పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ ఎం. మారెప్ప : దాడ్వాయిల యొక్క వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాము.....

(శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ సిహెచ్. సీతారాములు శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ దాడి వీరభద్రరావులు మంత్రిగారు * అనే పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేయసాగారు)

ఛైర్మన్ : మీరంతా కూర్చోండి. సీతారామ్‌గారు మంత్రిగారి సమాధానాన్ని పూర్తి కానీవ్వండి. సమాధానం పూర్తయిన తర్వాత, మీరు అడిగిన తర్వాత మళ్లీ రాకపోతే మీరు అడగవచ్చు. I am coming to that.

శ్రీ సిహెచ్. సీతారాములు : * అనే మాటను వారు విత్‌డ్రా చేసుకోవాలి.

MR.CHAIRMAN : I will certainly agree with you. ఆయన చెప్పారు నిజమే. మంత్రిగారి నుండి అటువంటి మాట రాకూడదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రిగారు రైమ్ కోసం ఆ పదాన్ని వాడినట్లుగా ఉంది. అటువంటివి ప్రెస్ మీట్‌లో పనికి వస్తాయి కాని, ఈ హౌజ్‌లో పనికి రావు. దయచేసి ఆ వర్డ్‌ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను మీ ద్వారా .

శ్రీ ఎం. మారెప్ప : కొనుగోలుదార్ల నుండి దాడ్వాయిలకు......

శ్రీ దాడి వీరభద్రరావు : దయచేసి ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటారా లేదా?

శ్రీ ఎం. మారెప్ప : ఇది పెద్దల సభ. రాజ్యాంగ రీత్యా వచ్చిన వ్యక్తులు మీరు. లైసెన్సు కల్గిన * అన్నాను కాని వేరే కాదు. పెద్దల సభ అని మీకు అధికారం ఇస్తే, ...

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి : సార్ మేము అడిగిన దానికి మంత్రులు సూటిగా సమాధానం చెప్పితే, సభ్యులు తృప్తి చెందడానికి అవకాశం ఉంటుంది. కాని మంత్రులు అలా సూటిగా చెప్పకుండా సభ్యులు అడిగిన దానికి మంత్రులు ఇంకొక సమాధానం చెప్పితే మళ్లీ సమాధానం రప్పించుకునే హక్కు సభ్యుడికి ఉందా లేదా చెప్పండి. * అనే పదం మాత్రం గౌరవప్రదం కాదు. దాన్ని మంత్రిగారు ఉపసంహరించుకోవాలి.

* Expunged as ordered by the Chair.

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ మళ్లీ అందరూ ఆ పదాన్ని వాడుతున్నారు. ఎవరూ వాడొద్దు. That is not necessary.

శ్రీ పి. నాగేశ్వరరావు : ఒక సబ్మిషన్ సార్. సాధారణంగా హీటెడ్ ఆర్గ్యుమెంట్స్ జరుగుతున్నప్పుడు అటువంటి మాటలు పొరపాటున దొర్లుతుంటాయి. కాని ఇప్పుడు క్వశ్చన్ అవర్‌లో కూడా అటువంటి పొరపాట్లు దొర్లే పరిస్థితి వస్తోంది. దయచేసి మీరు ఒక రూలింగ్ ఇవ్వండి అటువంటి మాటలు యూజ్ చేయవద్దని. అటువంటి మాటలు ఉపయోగించడం నాకు కూడా ఇష్టం లేదని అన్న తర్వాత, మంత్రిగారి విజ్ఞప్తికే దాన్ని వదిలిపెడుతున్నాము. పొరపాటున అటువంటి మాటలు దొర్లితే I am sorry అనడంలో తప్పు లేదు. What is wrong in it ?

మిస్టర్ ఛైర్మన్ : నేను తొలగించాను.

శ్రీ పి. నాగేశ్వరరావు : మీరు తొలగించడం ఏమిటండీ? ఆయన ఉపసంహరించుకుంటే బాగుంటుంది. ఇది పెద్దల సభ అని మిమ్మల్ని ఇక్కడకు తీసుకుని వస్తే అని ఇంకా ఏదో కామెంట్ చేసి మధ్యలో ఆపేశారు. I know it ఇది పెద్దల సభ.

MR.CHAIRMAN: You think that I will agree with that word?

శ్రీ పి. నాగేశ్వరరావు : వారు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఆ వర్డ్‌ను మీరు రికార్డుల నుండి తొలగించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

Expunged as ordered by Hon'ble Chairman

## మనో వైకల్యం గల పిల్లలు ఉన్న ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు

ప్రశ్న నంబరు 24(1824)
శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః

గౌ. మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) మానసిక మాంద్యం గల పిల్లలను కలిగి ఉన్న ఉపాధ్యాయులు , ఉద్యోగులకు ప్రత్యేక రాయితీని కల్పించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

(ఆ) మానసిక మాంద్యం గల పిల్లలను కలిగి ఉన్న ఉద్యోగులను వైద్య సౌకర్యాలు లభ్యంగా వున్న పట్టణాలకు బదిలీ చేస్తున్నారా?

(ఇ) 15-2-2001 తేదీ గల సిబ్బంది (ఆర్ఆర్) ప్రజా ఇబ్బందులు, పింఛన్ల శాఖ, వ్యక్తిగత శిక్షణ మెమో నెం. ఎ3-14/17/14/90 ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతోపాటుగా అట్టి ఉద్యోగులకు సౌకర్యాలను సమకూర్చుతున్నారా?

**మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి )**

**:**

(అ) మానసిక మాంద్యం గల పిల్లలను కలిగి ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రత్యేక రాయితీని కల్పించే ప్రతిపాదనలు ఏవీ

లేవు.

(ఆ) ఇప్పటి వరకు 9-5-2008 తేదీ గల ఆర్థిక (డబ్ల్యు అండ్ ఎం ) శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం.134లో బదిలీ ప్రకారంగా వైద్య సౌకర్యాలు లభ్యంగా ఉన్న పట్టణాలకు మానసిక మాంద్యం గల పిల్లలను కలిగి ఉన్న ఉద్యోగులను బదిలీ చేయడానికి ఎటువంటి నిబంధన లేదు. అయితే సాధారణంగా అట్టి కేసులన్నింటిని మానవతా దృకృథంతో పరిశీలించడమవుతుంది.

(ఇ)1980 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సవరించిన పింఛన్ నియమావళి ప్రకారం 27-10-1979 తేదీన లేదా అటు పిమ్మట ఫించను పొందడానికి అర్హత గల సర్వీసులలో చేరినట్టి ఒక ప్రభుత్వ ఉద్యోగికి, సదరు నియమావళిలోని 50(5)వ నియమం క్రింద ప్రభుత్వం కుటుంబ పింఛన్‌ను మంజూరు చేస్తున్నది.

<u>కుటుంబ పింఛను చెల్లించదగు కాల పరిమితులు ఈ క్రింది విధంగా ఉన్నాయి :</u>

1. వితంతువు, విధురుడుల విషయంలో, జీవితకాలం లేదా తిరిగి వివాహం చేసుకునేంతవరకు, ఈ రెంటిలో ఏది ముందు అయితే అంతవరకు,
2. కుమారుడి విషయంలో ఆయనకు 21 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు,
3. వివాహం కాని కుమార్తె విషయంలో ఆమెకు 30 సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకు లేదా ఆమె వివాహం అయ్యేంతవరకు, దీనిలో ఏది ముందు అయితే అంతవరకు.

అయితే, ప్రభుత్వ ఉద్యోగి కుమారుడు లేదా కుమార్తె ఏదైనా మానసిక లోపం లేదా అశక్తతతో బాధపడుతున్నట్లయితే

లేదా శారీరక అశక్తుడు లేదా వికలాంగ కుమారుడు లేదా కుమార్తె అయినట్లయితే, కుటుంబ పింఛను మానసిక లోపం లేదా కుమార్తె పేరిట తిరిగి ప్రారంభించి జీవితకాలం ఆయనకు/ఆమెకు చెల్లించాలి.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా అడుగుతున్నాను లేదు అని సమాధానం చెప్పించుకోవడానికి మేము ప్రశ్న వేయాలా? మానసిక వైకల్యంతో పుట్టిన పిల్లలు కల్గిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ట్రీట్‌మెంట్ చేసుకునే దానికి పట్టణ ప్రాంతాలకు బదిలీ చేసే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. కాబట్టి అటువంటి వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్గించేందుకు ప్రభుత్వం ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అలాంటి ప్రతిపాదనలు ఏవీ లేవు అని చెప్పించుకోవడానికి మేము ప్రశ్న వేయాలా? కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదించి మంచి పేరు తెచ్చుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, వారు వేసిన ప్రశ్నలోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అడిగారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అటువంటి వెసులుబాటు ఉందని సభ్యులే చెపుతున్నారు. కాబట్టి అటువంటిది ఏమైనా రాష్ట్రం పరిశీలిస్తుందా అని అడుగుతున్నారు. అటువంటిది తప్పకుండా పరిశీలనలో తీసుకుంటామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## ఎస్.టి విద్యార్థులకు కంప్యూటర్ విద్య

ప్రశ్న నంబరు 25(1479)

శ్రీ కె.ఆర్. అమోస్,

గౌ. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ఎస్.టి. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు కంప్యూటర్ విద్య అందుబాటులో లేని విషయం వాస్తవమేనా?
(ఆ) రాష్ట్రంలోని అన్ని ఐటిడిఏలలో గిరిజన విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు కంప్యూటర్ కోర్సులను బోధించే శిక్షణా సంస్థలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలేమైనా ఉన్నాయా?
(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకోదలచిన చర్యలేమిటి?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ ):
(అ) లేదండీ
(ఆ)లేదండీ
(ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.ఆర్ అమోస్ : మొదటి ప్రశ్నకు జవాబు లేదండీ,అని అన్నారు. సమంజసంగానే ఉంది. అంటే **Yes** అని అర్థం. కాబట్టి ఉంటుంది అని అన్నప్పుడు, ఏ ప్రపోజల్స్ లేకుంటే, కంప్యూటర్స్ ట్రైనింగ్ కాని, ప్రోగ్రామ్స్ కాని ట్రైబల్ ఇనిస్టిట్యూషన్‌లో ట్రైబల్ స్కూల్స్‌లో ఉన్నదా? ఉంటే ఏ విధంగా నడుస్తోంది? దాన్ని ఏ

పద్ధతిలో ఇంప్లిమెంట్ చేస్తున్నారు? అవుట్ సోర్సింగ్ ద్వారా చేస్తున్నారా? గవర్నమెంట్ దాన్ని టేకప్ చేసి, ఇన్‌స్ట్రక్టర్స్‌ను అపాయింట్ చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇస్తున్నారా లేదా అనేది మొదటి ప్రశ్న.

ఉ.11.10

ఇక రెండోది, మనం ట్రైబల్ స్టూడెంట్స్‌కు కంప్యూటర్ విద్యను సరియైన పద్ధతిలో ఇవ్వాలని అనుకుంటున్నాము, ఇప్పటి వరకూ ఎంత మందికి ఈ స్కూల్స్‌లో కంప్యూటర్ ట్రైనింగ్ ఇచ్చారు, ఏ సోర్స్ నుంచి ఇచ్చారు, దాని తరువాత దీని మీద ఏమైనా ఎవాల్యుయేషన్ కూడ చేసారా అని రెండో ప్రశ్నగా అడుగుతు న్నాను.

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ : గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఈ కంప్యూటర్ విద్యా బోధన అనేది జరగ డంలేదు. కాని ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు 1000 పాఠశాలలలో కంప్యూటర్ విద్యా ప్రాజక్ట్‌ను ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా గిరిజన సంక్షేమ శాఖలో వున్న రెసిడెన్షియల్ స్కూల్స్ 46లో గిరి జన విద్యార్థులకు కంప్యూటర్ విద్యను నేర్పించడం జరుగుతున్నది. ఇది 5 సంవత్సరాల కోసం ప్రారంభించడం జరిగింది. ఇంకొక 2 సంవత్సరాలు కూడా దీనిని పొడిగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పాఠశాల విద్యాశాఖ వారు గుర్తించిన సంస్థలైన ఎన్ఐఐటి, యవరాన్, ఆప్‌టెక్, క్రియేటివ్ కంప్యూటర్ సంస్థల ద్వారా రెసి డెన్షియల్ స్కూల్స్‌లో కంప్యూటర్ విద్యను అందించడం జరుగుతున్నది. ఆ విధంగా ప్రతి సంవత్సరమూ ఈ 46 పాఠశాలల్లో 20700 మంది 10 వ తరగతి చదువుకునే పిల్లలకు కంప్యూటర్ విద్యను ఇవ్వడం జరుగుతు న్నది.

ఇది కాక, ప్రత్యేకంగా మా ట్రైకార్ ద్వారా ఇప్పటి వరకు 350 మందికి ఎన్ఐఐటి ద్వారా గ్రాడ్యుయేట్ లాంగ్‌టెర్మ్ కోర్స్ వారికి కంప్యూటర్ విద్యను అందించడం జరిగింది. ఒక్కొక్కరికి రు.13500 చొప్పున ఇచ్చి, గ్రాడ్యుయేట్ లాంగ్ టెర్మ్ కోర్స్ అందించే కార్యక్రమాన్ని చేపట్టాము. 1250 మందికి కంప్యూటర్ విద్యను అందించడం జరిగింది. అంటే 85 శాతం మందికి కంప్యూటర్ నేర్చుకున్న వారికి ప్లేస్‌మెంట్స్ కూడా ఇవ్వడం జరిగింది. అదే కాకుండా ట్యాలీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా ట్యాలీ అకౌంటింగ్ ప్యాకేజ్ కోర్స్‌ను 75 మందికి అందించడం జరిగింది. ఒక్కొక్క పిల్లవాడికి రు.10000 చొప్పున ట్రైనింగ్ ఖర్చుల క్రింద ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వారికి కూడా ప్లేస్‌మెంట్స్ ఇచ్చే కార్యక్రమం కూడా జరిగింది.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మనకు మొత్తం 990 ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. 260 గురు కుల పాఠశాలలు వున్నాయి. అందులో 75 రెసిడెన్షియల్ కళాశాలలు వుంటే అందులో 46 కళాశాలల్లో మాత్రమే ఇవ్వగలుగుతున్నామని అన్నారు. మిగతా వాటి సంగతి ఏమిటి ? ఆ పిల్లలకు కూడా అవసరం వున్నది. ట్రైబల్ డిపార్ట్‌మెంట్ నుంచి వారికి కంప్యూటర్లను ఇచ్చే ప్రతిపాదన ఏమైనా వుందా ? లేకపోతే ఇప్పుడు ఆ ప్రయత్నం చేసైనా కంప్యూటర్ విద్యను అందించే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, దీని ఎవాల్యుయేషన్ ఏమైనా టేకప్ చేసారా ? ఎవాల్యుయేషన్ టేకప్ చేస్తే బాగుంటుంది. గిరిప్రాంగణం అనే ప్రోగ్రామ్ క్రింద ఐటిడిఎ వారు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాలను నడుపు తున్నారని అన్నారు. వీటిని దృష్టిలో వుంచుకుని, ట్రైబల్ స్టూడెంట్స్ ఎక్కువ మంది వున్నారు కాబట్టి విస్తృత

మైన పరిధిలో చేస్తే బాగుంటుంది. కాని ఆన్సర్‌లో డజ్ నాట్ అరైజ్ అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని డజ్ నాట్ అరైజ్ అంటే బాగుండదు.

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు పెద్దలు ఆమోస్ గారు ఎవాల్యుయేషన్ గురించి అడిగారు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారి ద్వారా 46 రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కంప్యూటర్ విద్యాబోధన జరుగుతోంది, అటువంటి స్కూల్స్‌లో ఇప్పటి వరకూ వారు అధ్యయనం చేయడం జరిగింది. తరువాత, 265 స్కూల్స్ వుంటే, ఆశ్రమ పాఠశాలలు 990 వుంటే, 46 స్కూల్స్‌లో మాత్రమే విద్యాబోధన చేయడమేమిటి, మిగతా వాటిలో కూడా చేయాలని అన్నారు. ఆ 46 స్కూల్స్‌లో కూడా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు చేస్తున్నారు. వచ్చే సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఇంకా కావాలంటే డబ్బులు ఇవ్వమని అడుగుదాము. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో వీలుంటే నిధులను తెప్పించి మిగిలిన స్కూల్స్‌లో పెట్టించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఇదే కాకుండా స్కూల్‌కు రాని గిరిజన పిల్లలు వున్నారు. వారికి కూడా కంప్యూటర్ ట్రైనింగ్ ఇచ్చే ప్రపోజల్ ఏమైనా పెట్టారా ?

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ పెద్దలు చెప్పినట్లుగా ఎవరైతే 10వ తరగతి కాని, లేక ఇంటర్మీడియట్, లేక డిగ్రీ చదువుతూ డ్రాపవుట్స్‌గా వుండి, సుదూర గ్రామీణ ప్రాంతాలలో వుండే వారున్నారో, అటువంటి వారి కోసం ప్రభుత్వం కొత్తగా మారు మూల ప్రాంతాల అభివృద్ధి శాఖ అని ఒక శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో ఎక్కడ అటువంటి శాఖ లేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఆర్ఐఎడి అనే శాఖను డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు నెలకొల్పడం జరిగింది. దూర ప్రాంతాలలో వుండే వారికి, కనెక్టివిటీ లేని ప్రాంతాలకు, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ వంటి సదుపాయాలు, యువతకు ఎంప్లాయ్‌మెంట్ లేని వారికి ప్రత్యేకంగా ఫోకస్‌ను ఇచ్చే సదుపాయాలు, మిగతా వారితో సమానంగా తీసుకురావడానికి ఈ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది.

అందులో భాగంగా ఆర్ఐఎడి శాఖ గ్రామాలలో వున్న యువతీయువకులను గుర్తించి రిసోర్స్ పర్సన్ ద్వారా ఎంతమంది యువతీయువకులు చదువుకుని పని లేకుండా వున్నారో, వారి ఇంటరెస్ట్‌నుబట్టి డిఫరెంట్ ట్రేడ్స్‌లో ట్రైనింగ్ ఇస్తున్నాము. అందులో భాగంగా 22 జిల్లాలలో మొత్తం 17875 మందిని గుర్తించడం జరిగింది. అందులో 9145 మందికి ఇప్పటికే ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. చాలా మంది ట్రైనింగ్ పొందిన వారికి ఎక్కడ వీలైతే అక్కడ ప్లేస్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. రెడ్డీ ల్యాబ్స్, ఇన్‌ఫోటెక్ వంటి సంస్థలలో ఇవ్వడం జరిగింది.

## పురపాలక పాఠశాలలో ఉపాధ్యాయులకు పదోన్నతి అవకాశాలు

ప్రశ్న నెం . 26(1638)

సర్వశ్రీ గాదె శ్రీవాసులు నాయుడు, బి.మోహన్‌రెడ్డి

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివద్ధి శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా ?

అ) మునిసిపల్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు లభ్యంగా వున్న పదోన్నతి మార్గాలు ఏమిటి ?

ఆ) వారికి ఎప్పటిలోగా పదోన్నతులు కల్పించడమవుతుంది ?

ఇ) ఆ పాఠశాలలో సబ్జక్ట్ ఉపాధ్యాయులు లేని సందర్భాలలో విద్యాభివద్ధికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

## గౌ. మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు )

అ) మునిసిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు లభ్యంగా వున్న పదోన్నతి మార్గాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

(1) బిఇడి అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఖాళీల లభ్యతనుబట్టి, గణితం, సైన్సు, ఇంగ్లీషు, సాంఘిక శాస్త్రం, హిందీ, తెలుగు మొదలైన సబ్జక్టులలో స్పెషలైజేషన్ ప్రకారం స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతిని కల్పించడమయింది.

(2) అకౌంట్ టెస్ట్ పరీక్ష పాసైన స్కూలు అసిస్టెంట్లను ఖాళీల లభ్యతను బట్టి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిని కల్పించడమయింది.

(3) గ్రేడ్ –2 భాషా పండిట్‌లను ఖాళీల లభ్యతను బట్టి గ్రేడ్ 1 గా పదోన్నతి కల్పించడమయింది.

1965, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం ఆధీనంలో వున్న పాఠశాలలలో పదోన్నతులను, చట్టంలోని 74వ విభాగం క్రింద రూపొందించిన నియమాల ప్రకారం కల్పించడమయింది. కాగా కార్పొరేషన్లలోని పాఠశాలల విషయంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంలో ఎలాంటి ప్రత్యేక నియమాలు లేవు.

ఆ) 1965, ఎపిఎం చట్టం లోని 74వ విభాగంలో 1955, హెచ్ఎంసి చట్టంలో జారీ చేసిన నియమాలను అనుసరించి అర్హత గల ఉపాధ్యాయులు, ఖాళీల లభ్యతనుబట్టి పదోన్నతులను కల్పించడమవుతుంది.

ఇ) విద్యాభివృద్ధి కోసం మునిసిపలు పాఠశాలలలో విద్యా వాలంటీర్లను నియమించడమయింది. త్వరలోనే ప్రకటించే డిఎస్‌సి ద్వారా ఖాళీలను భర్తీ చేయడానికి కూడా చర్య తీసుకోవడమవుతున్నది.

ఉ. 11.20

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : మంత్రి గారు ఏ విధంగా పదోన్నతులు కల్పిస్తున్నారో స్పష్టంగా వివరించారు. దానితో ఏకీభవిస్తున్నాను. ఎన్ని మునిసిపాలిటీలలో ఈ ప్రక్రియ జరుగుతోంది? ఎన్ని కార్పొరేషన్సులో ఈ ప్రక్రియ జరుగుతోందనేది స్పష్టంగా చెప్పలేదు. ఉదాహరణకు మా విజయనగరం, శ్రీకాకుళం, విశా

ఖపట్నం జిల్లాలలోని నియోజకవర్గాలలో, అనకాపల్లి మునిసిపల్ కమిషనర్ గారిని, ఆముదాలవలస మునిసిపల్ కమిషనర్ గారిని, గ్రేటర్ విశాఖ మునిసిపాలిటీ కమిషనర్ గారిని కలిసి ఈ ప్రాబ్లెమ్ గురించి మాట్లాడితే మాకు గవర్నమెంటు నుంచి ఎటువంటి ఆదేశాలూ రాకపోవడం వల్ల మేము నింపలేకపోతున్నామని చెప్పడం జరిగింది. మరి ఇటువంటి ఆదేశాల కాపీ వారికి అందలేదా? లేకపోతే పదోన్నతులు కల్పించడానికి ఇష్టం లేదా? దయ చేసి, ఇప్పుడైనా ఆ కమిషనర్స్‌కి తదనుగుణంగా ఆదేశాలు జారీ చేసి, ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో వారి భవిష్యత్తు నష్టపోకుండా చూడాలని కోరుతున్నాను.

అయితే ఇందులో అన్ని సబ్జెక్టుల పోస్టులను ఇచ్చారు. గణితం, సైన్సు, ఇంగ్లీషు, సోషల్, హిందీ, తెలుగు. వ్యాయామం టీచర్ల పోస్టుల గురించి మెన్షన్ చేయలేదు. అసలు మునిసిపల్ కార్పొరేషన్సులో, మునిసిపాలిటీలలో సెకండరీగ్రేడ్‌కు సంబంధించిన పిఇటి పోస్టులే ఉన్నాయి తప్ప, వ్యాయామ టీచర్ల పోస్టులు కొత్తగా శాంక్షను లేదు. పోస్టులేం లేకపోవడం వల్ల పదోన్నతులు లేవు. అనకాపల్లి మునిసిపాలిటీలో 1989 వరకూ ప్రమోషన్సు రావడం కష్టం. కాని 1994 లో వచ్చిన ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లారని చెప్పి, ముందు ఉన్న పోస్టుల ప్రమోషన్సు ఆపివేయడం వల్ల చాలా మందికి నష్టం జరుగుతోంది. కాబట్టి ఈ అంశాలన్నీ పరిశీలించి, తగు విధాన నిర్ణయం తీసుకుని, స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, పదోన్నతులు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, ఈ మునిసిపాలిటీ స్కూల్సులో చాలా ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మీరిచ్చిన ఆన్సర్సు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. ఒక చోట నియమనిబంధనల ప్రకారమే చేశామంటున్నారు. ఇంకోచోట అసలు నియమాలే లేవంటున్నారు. డిపార్టుమెంటుకు రూల్సు లేకుండా ఎట్లా వుంటాయి అధ్యక్షా? రూల్సు లేవంటే ఎట్లా? అలాగే, డిఎస్‌సి విషయంలో విద్యావాలంటీర్లను తీసి, మళ్లీ అపాయింట్ చేస్తామంటున్నారు. అంటే విద్యాశాఖ అపాయింట్ చేసి, అందులోంచి కొందరు టీచర్సును మునిసిపాలిటీలకు ఇస్తే అప్పుడు సర్దుబాటు చేసి నియామకాలు చేస్తారు. అటువంటి పరిస్థితులలో నియామకాలు లేవని చెబుతున్నారు. స్కూలు ఎడ్యుకేషనులోనే రూల్సు లేవు. రూల్సు లేక, అపాయింటుమెంట్సు లేక, బదిలీలు లేక, ప్రమోషన్సు లేక విద్యాశాఖ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటపుడు మునిసిపాలిటీ వారు ట్రాన్స్‌ఫర్సు చేస్తూ పోతున్నారు. జిల్లా పరిషత్తుల్లో వారిని తీసుకుపోయి మునిసిపాలిటీలలో వేస్తున్నారు. మాకు లేని బదిలీలు మునిసిపాలిటీలలో ఎలా ఇస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. కనీసం భార్యాభర్తల కేసుల్లో చెయ్యమంటే రూల్సు లేవంటున్నారు. కాబట్టి ఎంతమందికి ప్రమోషన్సు ఇచ్చారు? ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఏ నియమ నిబంధనల ప్రకారం యాక్షను తీసుకున్నారు?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మొత్తం ఉపాధ్యాయుల సంఖ్య 12,383. ప్రస్తుతం పని చేస్తున్న వారి సంఖ్య 7,781. ప్రస్తుతం ఖాళీగా ఉన్న వారి సంఖ్య 4,543. డిఎస్‌సి ద్వారానే ఈ సెలక్షను జరగాలి. డిఎస్‌సికి మేము పంపింది 4,137. ప్రమోషన్సు ఇవ్వవలసిన ఖాళీల సంఖ్య 405. ఈ 405 ఖాళీలు 2 నెలల్లో ప్రమోషన్సు ద్వారా భర్తీ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

విద్యకు ఏ విధమైన ఇబ్బందీ లేకుండా విద్యా వాలంటీర్లను మాత్రం సరిపడా నియమించి, వారి ద్వారా పని చేయిస్తున్నాము. విద్యకు ఎటువంటి ఆటంకం లేదు. ఇది అన్ని చోట్లా ఉంది. మోహనరెడ్డి గారికి తెలుసు. ఉపాధ్యాయుల సమస్య మీద వారు ఉద్యమాలు చేసారు. మీ అందరికి తెలుసు. ఈనాడు ఉన్న పరిస్థితులలో నిబంధనల ప్రకారం వీరిని సెలక్టు చేయాల్సిన వారు విద్యా శాఖ వారు. డిఎస్‌సి కమిటీ ఉంది. వారు సెలక్టు

చేసి పంపిస్తేనే ఉపాధ్యాయులను మేము నియమిస్తాము. కాని ట్రాన్స్‌ఫర్స్ స్పౌస్ కేసులలో తప్ప వేరే కేసులు చేయడానికి అవకాశం లేదు. మేము ఆ కేసులు చాలా తక్కువ చేసాము, అది కూడా పైన పర్మిషన్‌తో. అందు చేత ట్రాన్స్‌ఫర్స్ పెద్దగా జరగడం లేదు. ప్రమోషన్సు విషయంలో డిఎస్‌సి ద్వారా జరిగిన సెలక్షను తర్వాతే ఖాళీల సంఖ్యను బట్టి ప్రమోషన్సు ఇవ్వడం జరుగుతుంది.

ఇకపోతే పిఇటి లకు ప్రమోషన్సు విషయం కూడా తమరు అడిగేరు. ఇది నిబంధనల ప్రకారం ఇవ్వడా నికి ఆదేశాలు ఇస్తాము. నిబంధనల ప్రకారం పిఇటిలకు ప్రమోషన్సు ఇవ్వడానికి తప్పకుండా కన్‌సెర్న్డ్‌కు ఆదే శాలు ఇవ్వడానికి త్వరలోనే ఏర్పాట్లు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : పిఇటి పోస్టులు లేవంటున్నారు. గ్రేడ్ 2 - వెయ్యి పి.డి. పోస్టులు అతి కష్టం మీద స్కూల్ ఎడ్యుకేషనులో శాంక్షను చేశారు. మునిసిపాలిటీలలో అయితే లేనే లేవు. మినిస్టరు గారు ఎట్లా చెబు తున్నారో నాకు అర్థమే కావడం లేదు. భార్యాభర్తల విషయంలో బదిలీలు చేశామన్నారు. మేము లిస్టు ఇచ్చాము. అది చేయకుండా ఉన్నారు. భార్యాభర్తలు అంటే అన్నీ భార్యాభర్తల కేసులే. కొన్ని చేసి కొన్ని ఎట్లా చెయ్యరు? అన్నీ చెయ్యాలి. పోస్టులున్నంత వరకూ, రిజర్వేషన్సు ఉన్నంత వరకూ అన్నీ చెయ్యాలి. కొందరిని ఎందుకు వదిలివేశారు?

తర్వాత, నియమనిబంధనలు లేవంటున్నారు. స్కూల్ ఎడ్యుకేషనులో ప్రమోషన్సుకు, బదిలీలకు ఏ రూల్సు ఉంటాయో అవే మునిసిపాలిటీలకు కూడా వర్తిస్తాయి. ఈ విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : స్పౌస్ కేసులు కొన్ని చేశారు, కొన్ని చేయలేదని మోహనరెడ్డి గారన్నారు. స్పౌస్ కేసులు అన్నీ ఒకటే పాలసీ. అవి ఏవైనా వుంటే తప్పకుండా అమలు జరుపుతాము.

శ్రీ బి. మోహనరెడ్డి : భార్యాభర్తల విషయంలో ఎడ్యుకేషను డిపార్టుమెంటులో బదిలీలు జరగడం లేదు. మా రూల్సు ప్రకారమే ఎయిడెడ్, మునిసిపాలిటీలలో జరుగుతాయి. అక్కడ జరగకుండానే హఠాత్తుగా ఒక లిస్టు తీసేశారు. 4 లక్షల మంది బదిలీలు ఎట్లా జరుగుతాయి? భార్యాభర్తల ట్రాన్స్‌ఫర్సు జరిగాయి సరే. భార్యాభర్తలంటే మరి అందరికీ వర్తిస్తుంది.

**POWER STATION NEAR NAVIPET, NIZAMBAD DISTRICT**

Q.NO. 27 (1703) Sri Reddyvari Venkat Rama Reddy

Will the Minister for Energy be pleased to State :-

(a) Whether there is any proposal to set up a 500 MW power generating station near by Navipet in Nizambad District, and

(b) If so, the time during which it will be set up?

**MINISTER FOR POWER (SRI MOHD. ALI SHABBIR)**

(a) Yes Sir,

(b) During XII Plan (2012-2017) M/s Singareni Collieries Company Limited and M/s Western Coal Fields Limited have been requested for supply of 2.6 million tones of coal per annum for setting up of the project. The project can be taken up immediately on sanction of coal linkage from M/s Singareni Collieries Company Limited M/s Western Coal Fields and completed within a period of 39 months from the receipt of coal linkage.

11.30

శ్రీ ఆర్. వెంకట్రామిరెడ్డి : ప్రప్రథమంగా నిజాంసాగర్‌లో నీళ్లు లేవు. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఒప్పుకొన్నందుకు నేను కంగ్రాట్యులేట్ చేస్తున్నాను. అయినప్పటికి The project can be taken up immediately on sanction of coal linkage from M/s. Singareni Collieries Company Ltd/ M/s Western Coal fields and completed within a period of I39 months. లింకేజీ మంజూరవడానికి ఎన్ని రోజులు పడుతుందో చెపితే సంతోషంగా ఉంటుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, 2007 లో కోల్ ఇండియా కంపెనీకి, అలాగే సింగరేణి కాలియరీస్ అండ్ కంపెనీ వారికి వ్రాశాము. ప్రస్తుతం ఉన్న ప్లాంట్స్‌లో కోల్ లేదు. ఇంపోర్ట్ చేసుకోని కోల్‌ని తెప్పించుకోవడం జరిగింది. వెస్టన్ కోల్ ఫీల్డ్స్ గానీ, మహానది కోల్ ఫీల్డ్ వారికి ఉత్తరాలు వ్రాశాము. మన ముఖ్యమంత్రి గారు కేంద్రంతో మాట్లాడడం జరిగింది. మన రాష్ట్రంలో థర్మల్ పవర్ ప్లాంట్స్ పెట్టాలని అనుకొంటున్నాము. ముఖ్యంగా నిజామాబాద్‌లో 500 మేగావాట్లకి సంబంధించిన థర్మల్ పవర్ ప్లాంట్ పెట్టాలనే ఆలోచన ఉంది. తొందరగా లింకేజీ వస్తే, తప్పనిసరిగా ఈ ప్రాజెక్టు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తు న్నాను.

**జిల్లా న్యాయమూర్తుల నిర్బంధ పదవీ విరమణ**

**ప్రశ్న నెం .28(1717)**

శ్రీదాడి వీరభద్రరావు
శ్రీ వెంకట శివారెడ్డి
శ్రీ చిగురుపాటి వరప్రసాదు

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 33 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన లేదా 50 సంవత్సరాల వయస్సు వచ్చిన జిల్లా జడ్జీలను ప్రభుత్వం నిర్బంధ పదవీ విరమణ చేస్తున్నమాట వాస్తవమేనా :

ఆ) అయితే, అట్టి విధంగా నిర్భంద పదవీ విరమణకు గురైన జిల్లా జడ్జీలు లేదా ఇతర మేజిస్ట్రేట్ల సంఖ్య ఎంత ?

ఇ) అట్టి పదవీ విరమణలు చెల్లవని హైకోర్టు తీర్పు ఇచ్చిన మాట కూడా వాస్తమేనా :

ఈ) వారిని తిరిగి నియమించుకోవడానికి తీసుకున్న చర్యలేమిటి?

**న్యాయ కోర్టులు శాఖ మంత్రి ( శ్రీ ఆర్. చెంగారెడ్డి)**

అ) అవునండీ

ఆ) (5) జిల్లా జడ్జీలు, మేజిస్ట్రేటులు ఎవరూ నిర్బంధ పదవీ విరమణ చేయలేదు.

ఇ) అవునండి. ఇద్దరు జిల్లా జడ్జీల విషయంలో హై కోర్టు తిరిగి నియమించుకోవలసిందిగా ఆదేశించింది.

ఈ) హై కోర్టు నుండి ప్రతిపాదనలు అందిన మీదట పై ఇద్దరు జడ్జీలను తిరిగి నియమించుకునే విషయంలో చర్య తీసుకోవడమవుతుంది.

★★★

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నిర్బంధ పదవీ విరమణ అనే నియమం ప్రభుత్వంలో ఉందా? ఉంటే జిల్లా జెడ్జీల విషయంలో ఉందా? మ్యాజిస్ట్రేట్స్ విషయంలో ఉందా? ఏ పరిస్థితుల్లో నిర్బంద పదవీ విరమణ అమలు నియమ నిబంధనలు సూచిస్తున్నాయి. ఐదు గురిలో ఇద్దర్ని మాత్రమే రీఇన్‌స్టేట్ చేసుకోవాలని హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. మిగిలిన ముగ్గుర్ని రీ ఇన్‌స్టేట్ చేయకపోవడానికి కల కారణాలేమిటి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, Service conditions of the Judiciary Officers ది Hon'ble Supreme Court ఒక కమీషన్‌ని 1996లో ఏర్పాటు చేసింది. జుడీషియల్ ఆఫీసర్స్ యొక్క సర్వీసెస్‌ని డిటర్మిన్ చేయడానికి దీన్ని వేయడం జరిగింది. Supreme Court ఆదేశాలపై The first national Judicial Pay Commission తరువాత A.P. High Court సిఫార్సుల మేరకు Andhra Pradesh Government ఒక Amendment తీసుకురావడం జరిగింది. This is the Act of 2006. ఆ అమెండ్‌మెంట్ ప్రకారం Judiciary Officers may.be reviewed for compulsory retirement from services at the age of 50 years or 55 years or 58 years or 33 years of qualifying service. ఇది సుప్రీం కోర్టు జడ్జీల డైరెక్షన్‌పై, హై కోర్టు చేసిన సిఫార్సులమీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమెండ్‌మెంట్స్ తీసుకురావడం జరిగింది. దీన్ని హై కోర్టు రెవ్యూ చేస్తూ, 2007వ సంవత్సరం ఫిబ్రవరిలో కొన్ని ప్రపోజల్స్ గవర్నమెంట్‌కి పంపించడం జరిగింది. అందులో ఐదుగురు District Judges were compulsorily retired attaining the age of 50 years and 55 years respectively. అందులో ఇద్దరు Hon'ble full bench of the High Court కి అప్పీల్ చేసుకోవడం జరిగింది. వారి పేర్లు చిరంజీవిబాబు మరియు వీరాచారి. వారు అపల్ చేసుకొన్న తరువాత, వారికి అనుకూలంగా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. ఆ జడ్జిమెంట్‌లో వారికి consequential benefits.... ఇవి ఈ అమెండ్‌మెంట్ గానీ, కమీషన్ గాని చేసిన సిఫార్సులు గానీ అర్బిటరీగా ఉంది. ఇల్లీగల్‌గా ఉంది. అన్‌కాన్‌స్టిట్యూషనల్ అని చెప్పడం జరిగింది. దీనిపైన హైకోర్టుకి అప్పీల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎస్.ఎల్.పి. లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు రాలేదు. అవి వచ్చిన వెంటనే ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఇచ్చారు. దాని ప్రకారం వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతోంది.

శ్రీదాడి వీరభద్రరావు : అధ్యక్షా, అవినీతి ఆరోపణలు ఉన్నాయా? లేక వారు ఇన్‌ఎఫీషియంటా? ఏ కారణాల వల్ల కంపల్‌సరీ రిటైర్‌మెంట్ చేశారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి : వారి సర్వీసెస్ ఏ విధంగా 50, 55,56 సంవత్సరాలకు వచ్చే వరకు వారి సర్వీస్ రిజిస్టర్స్‌ని వెరిఫై చేసి హై కోర్టు నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది. వారి సర్వీస్ మ్యాటర్స్‌ని హై కోర్టు చూస్తుంది. దీంట్లో ప్రభుత్వానికి సంబంధం లేదు. హై కోర్టు ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటోంది.

ప్రశ్న నెం. 29 x

21

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
5వ సమావేశం

ప్రశ్న నెం.1422 — శ్రీ బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రిగారు దయజేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) పుష్పాలు, పండ్లు, కూరగాయలు మొదలైన వాటి ఉత్పత్తిని ప్రోత్సహించి మెరుగు పర్చడానికి ఉద్యానవన అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా;

బి) అయితే, దానిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

వ్యవసాయం, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి)

సమాధానం

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(పై సమాధానం గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

ఎ & సి (ఉద్యానవన) శాఖ,
యు.ఓ.నోటు నెం.7934/ఉద్యానవన/ఎ2/2008-2, తేది.23-8-2008.

శ్రీ బి. చెంగల్‌రాయుడు :అధ్యక్షా, ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ద్వారా మూడు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయి. మన దగ్గర పంటలు ఎక్కువగా ఉన్నాయి. పండించే పంటలకు తగిన సదుపాయాలు కల్పించి వాటిని మార్కెటింగ్ చేయడానికి హార్టీకల్చర్ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా కూరగాయలు, పండ్లు, పూలు , వెజిటెబుల్స్ వంటి వాటికి మార్కెటింగ్ సౌకర్యం లభిస్తుందని మంత్రి గార్కి తెలియజేస్తున్నాను. ఈ బోర్డుని కాన్‌స్టిట్యూట్ చేయాలని కోరుతున్నాను. అలాగే రాష్ట్రం మామిడి కాయలు, బతాయి, ఆయిల్ పామ్, చిల్లీస్, టర్మరిక్ పండించడంలో అగ్రగామిగా ఉంది. బొప్పాయి, ద్రాక్ష ఎకరానికి ఎక్కువగా పండించడంలో ఆంధ్ర ప్రదేశ్ ముందంజలో ఉంది. వీటికి తగిన మార్కెట్ సౌకర్యాలు కల్పించడంలో మనం వెనకబడి ఉన్నాము. పండించి న పంట సక్రమమైన రీతిలో అమ్ముకోలేని పరిస్థితుల్లో రైతాంగం ఉంది. ఈ బోర్డు ద్వారా అమ్ముకొనే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వెస్ట్‌బెంగాల్‌లో పూల తోటలు ఎక్కువగా పండిస్తున్నారు. మహారా ష్ట్రలో కన్‌జంప్షన్ ఎక్కువగా ఉంది. కాబట్టి ఈ బోర్డుని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఒక హార్టీకల్చర్ బోర్డు కావాలని అడిగారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న హార్టీకల్చర్ బోర్డు ఉంది. వారు 25% సబ్సిడీని ఎవరు అప్లై చేసినా ఇస్తున్నారు. అది ప్రయత్నం చేస్తాము. అంతకు మించి స్టేట్ హార్టీకల్చర్ మిషన్ మన దగ్గర ఉంది. దీంట్లో పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాము. గౌరవ సభ్యుల సమాచారం కోసం కేవలం నాలుగు సంవత్సరాలో నాలుగు లక్షల80వేల ఎక రాలలో కొత్తగా తోటల విస్తీర్ణం పెంచడం జరిగింది అని తెలియజేస్తున్నాను .

**ఉ.11.40**

అదే విధంగా మైక్రో ఇరిగేషన్ కూడా దాదాపు 10 లక్షల ఎకరాలలో చేయడం జరిగింది. తెలుగు దేశం 9 సంవత్సరాలలో రూ. 166 కోట్లు మాత్రమే హార్టీకల్చరుకు ఖర్చుపెడితే, ఇప్పటికీ మనం రూ. 1,96 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ నాలుగేళ్లలో ఖర్చు పెట్టాము. చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నాము. వాళ్లు చెప్పినట్లు ఈ హార్టీ కల్చర్ మెషిన్ అన్నది మన వద్ద చాలా సమర్థవంతంగా పని చేస్తున్నది. అదే విధంగా స్పైస్ బోర్డు, కోకోనట్ బోర్డు అన్నది ఆల్ రెడీ వున్నది. సభ్యులు చెప్పినట్లుగా ప్రాసెసింగ్‌కు సంబంధించి సబ్సిడీలు చాలా పెద్ద ఎత్తున ఇవ్వడం జరిగింది. ఏదైనా ప్రాసెసింగ్ యూనిట్ పెట్టుకుంటే రూ. 50 లక్షల వరకూ సబ్సిడీ ఇవ్వడానికి మన స్టేట్ హార్టీకల్చర్ విషయంలో డబ్బులు బాగా వున్నాయి అధ్యక్షా. గత రెండు, మూడు సంవత్సరాలుగా మేం ఎంత ప్రమోట్ చేసినా ప్రాసెసర్స్ ముందుకు రావడం లేదు. దాని కోసం సభ్యుల ఏరియాల నుంచి ఎవరైనా ప్రాసెసర్స్ వచ్చే వారుంటే వారికి మేం తప్పకుండా ప్రత్యేకంగా ప్రోత్సాహం ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం . ఓరియంటేషన్ ఇచ్చే కార్యక్రమాలు కూడా చేశాం .

సభ్యులు అది బోర్డా మిషనా అని అడుగుతున్నారు. బోర్డు కంటే మిషన్ ఇంకా ఎక్కువగా స్ఫూర్తితో పని చేస్తున్నది. అబ్జెక్టివ్స్ రెండూ ఒకటే. దయచేసి సజెషన్సు ఇవ్వండి. నిధులు చాలా మస్తుగా వున్నాయి. విస్తీర్ణానికి గాని, ప్రాసెసింగ్‌కు గాని. దయచేసి మీ ఏరియాలో ఎవరైనా ముందుకు వస్తే చెప్పండి మేం తప్పకుండా వారికి సపోర్టు ఇస్తాం .

**POWER CUT IN THE STATE**

**LCQ No.** 30(**1731)**

**Sri Palle Raghunatha Reddy**
**Sri Anumula Revanth Reddy**

Will the Minister for Energy be pleased to state:

a) Whether it is a fact that ryots and industries are facing hardships due to power-cuts in the state; and

b) If so, the measures being taken to prevent the same?

SRI MOHAMMED ALI SHABBER ( MINISTER FOR ENERGY AND COAL, MINORITIES WELFARE, WAKF AND URDU ACADEMY) :

a) At present No Sir.

b) Does not arise.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో హైడల్, థర్మల్, గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల నుండి మొత్తం విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం ఎంత? రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంగా ఎన్ని మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నది? ఎంత డిమాండు వుంది? డిమాండుకు, సరఫరాకు మధ్య వుండే తేడా ఎన్ని మెగావాట్సు? అదే విధంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క మెగావాట్‌ను కూడా అదనంగా ఉత్పత్తి చేయని మాట వాస్తవమేనా? అలాగే ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం గత నెలలో 7 గంటల పాటు విద్యుత్తును సరఫరా చేయకుండా 3 గంటలు, 4 గంటల పాటు సరఫరా చేసిన మాట వాస్తవమా? దీని వల్ల రైతుల పంటలు ఎండిపోయిన మాట వాస్తవమా? పరిశ్రమలు దాదాపు నిలచిపోయిన మాట వాస్తవమా? వేళగాని వేళ, అర్ధ రాత్రి వేళ కరెంటు ఇవ్వడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా, విద్యుత్ షాక్ వల్ల, పాముకాటు వల్ల దాదాపు 260 మంది మరణించిన మాట వాస్తవమా? ఎక్స్‌గ్రేషియా ఎంత ఇచ్చారు? వారి కుటుంబాలలో ఎంతమందికి ఉపాధి కల్పించారు?

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని అనాథరైజ్డ్ కనెక్షన్సు వున్నాయి? వీటిని రెగ్యులరైజ్ చేసే ఆలోచన వుందా? ప్రతి ఏటా 50 వేల ఉచిత విద్యుత్ కనెక్షన్సు ఇస్తామన్నారు. లక్ష తాత్కాలిక కనెక్షన్సు ఇస్తామన్నారు. వాటి మాట ఏమిటి ? ఎంత వరకూ భర్తీ చేశారు? చివరగా ప్రతి సంవత్సరం 15 శాతం లోడ్ పెరుగుతూ వుంది. 1000 మెగావాట్సు విద్యుత్ అవసరం పెరుగుతూ వుంది. భావి అవసరాలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఏ విధంగా నిర్దిష్టమైన చర్యలు తేసుకుంటోంది. ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి? తమరి ద్వారా సమాధానం చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. మనందరికీ తెలుసు. భారత దేశంలో ఎక్కడా, ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు 7 గంటల ఉచిత విద్యుత్ సరఫరా దాదాపు నాలుగున్నర సంవత్సరాల నుంచి చాలా విజయ వంతంగా ఇచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వారు నాలుగు ప్రశ్నలు అడిగారు. నేను చెబుతున్న సమాధానాన్ని వినమనండి. వారికి వినే ఓపిక వుండాలి. మీరు అడిగిన వెంటనే సమాధానం చెప్పాలంటే మాకు కొన్ని లిమిట్సు వుంటాయి. నేను చెప్పేది వినాలి. నేను డీటెయిల్సులోకి పోతే వారు చాలా కష్టాలలో పడతారు. ఎందుకంటే వారు వ్యవసాయం దండుగ అని చెప్పారు. ఉచితంగా రైతులకు కరెంటు ఇవ్వలేము. ఇస్తే ఈ వ్యవస్థ కూలిపోతుంది. ఈ వ్యవస్థ కూలిపోతే రాష్ట్ర అభివృద్ధి

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, వారు ప్రశ్న అడిగారు. మీరెంత సప్లై చేశారంటే దానికి సీక్వెన్సు చెప్పాలి కదా అధ్యక్షా? వారు నేను చెప్పే ఆన్సరు వినడానికి ఎందుకు భయపడుతున్నారో తెలియడం లేదు. వినండి.

తర్వాత వారు ఉచిత కరెంటు ఇస్తే ఆ కరెంటు తీగెలలో కరెంటు ఉండక అవి బట్టలు ఆరేసుకోవడానికి పనికి వస్తాయని వారు చెప్పిన ఘనత వున్నది అధ్యక్షా.

(అంతరాయం )

అధ్యక్షా, వారి నాయకులు చెప్పినవే. వ్యవసాయం దండగ, పంచాయతీలు దండగ, ఉచిత విద్యుత్ దండగ అన్నారు.

( అంతరాయం )

మిష్టర్ ఛైర్మన్ : మినిష్టరు గారిని మాట్లాడనీయండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : (ప్రతి పక్ష సభ్యులను ఉద్దేశించి) తోడా సబర్ సే సునోయార్ వారు ప్రశ్న అడిగారు. సమాధానం చెప్పాలి. అధ్యక్షా, మీకు కూడా తెలుసు మన రాష్ట్రంలో ఎప్పుడూ కూడా సెవెంత్ నుంచి టెంత్ జూన్ వరకూ మాన్‌సూన్ వచ్చేది. కాని ఈ సారి అనుకోకుండా సెవెన్, ఎయిత్ ఆగస్టు వరకూ మాన్‌సూన్ రాలేదు. అంటే సుమారు. రెండు మాసాలు లేట్‌గా మనకు ఈ మాన్‌సూన్ రావడం వలన మాకు ఇబ్బంది వచ్చింది. అప్పుడు హైడ్రో జనరేషన్ కష్టమైంది. ప్రతి సంవత్సరం జూలైలో చేసేవారం . ఈరోజు ఈ హైడ్రో జనరేషన్ 40 మిలియన్ యూనిట్ అంటే 2,200 మెగావాట్ జనరేట్ చేస్తున్నాం అధ్యక్షా. కాని ఆగస్టు పదవ తేదీ వరకూ మేం కేవలం 800 మిలియన్ యూనిట్స్ అంటే కేవలం 400 మెగావాటే చేశాం . అంటే సుమారు 1800 మెగావాట్ షార్ట్ ఫాల్‌గా వుంది. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఆదేశం ఇచ్చారు. వారు మమ్మల్ని మీరు ఎక్కడ అయినా సరే ఈ పవర్‌ను కొనుగోలు చేయండి, ఒక్క నిమిషం కూడా రైతులకు పవర్ తక్కువ చేయడానికి వీలు లేదని చెప్పడం జరిగింది. దానికి మేం ఏ విధంగా కరెంటు కొన్నామో? ఎక్కడ నుంచి తెచ్చామో తమ దృష్టికి తీసుకు వస్తాను.

2006 లో 1433 మిలియన్ యూనిట్స్ కొనడం జరిగింది. దానికి రూ. 600 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రేటు యూనిట్ రూ. 4.22 పైసలు అయింది. అలాగే , 2007-08 లో మేము 4 వేల 75 మిలియన్ యూనిట్సు కొనడం జరిగింది. దానిని బయట నుంచి తీసుకోవడం జరిగింది. దాని రేటు రూ. 4,89 పైసలు యూనిట్. అప్పుడు మేము రూ. 1991 కోట్లతో కరెంటు కొనడం జరిగింది. ఈ రోజు కేవలం ఏప్రిల్, మే, జూన్, జులై , ఆగస్టు ఈ 5 మాసాలలో 2,543 మిలియన్ యూనిట్ కరెంటు కొన్నాము. దానికి బయట పర్ యూనిట్ రూ. 7.34 పైసలకు కొనడం జరిగింది. కేవలం నాలుగున్న మాసాలలోనే రూ 1, 866 ఖర్చు పెట్టి కరెంటు తేవడం జరిగింది. ఆ విధంగా కొని రైతులకు 7 గంటల కరెంటు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదని మనవి చేస్తున్నాను

ఉ.11.50

మనం ఇంకా అదనముగా కొనుగోలు చేయాలంటే కూడా బయట కొనలేని పరిస్థితులలో, మేము కరెంట్ ఇచ్చినాము. కాని ఒకసారి గమనిస్తే, మీరు ఇంతవరకు రైతులకు ఎన్ని కనెక్షన్లు ఇచ్చారని గౌరవ సభ్యులు అడిగారు. 2003-04 సంవత్సరంలో 23 లక్షల పంపు సెట్లు ఉంటే, ప్రస్తుతం 26 లక్షల పంపు సెట్లు ఉన్నాయి. అంటే అదనముగా 2 లక్షల 90 వేలు క్రొత్త కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. మీరు ఎంత కరెంట్ సరఫరా చేశారు? అని, ఎంత పవర్ క్రొత్తగా జనరేట్ చేశారని కూడా గౌరవ సభ్యులు అడిగారు. 2003-04 లో ఇన్‌స్టాల్డ్ కెపాసిటి 10,695 ఉంటే, ప్రస్తుతం ఆగస్టు-2008 వరకు 12 వేల 384 మెగావాట్లు ఇన్‌స్టాల్డ్ కెపాసిటి ఉంది. ఈ నాలుగు సంవత్సరాలలో మేము అదనముగా పెంచిన కెపాసిటీ 1,688 మెగావాట్లు. కాని రాబోయే 11th Plan వరకు అదనముగా 14 వేల మెగావాట్లు పెంచేందుకు టెండర్స్ ప్రోగ్రేస్‌లో ఉన్నాయి. ఉదాహరణకు ఈ నవంబర్, డిసెంబర్లలో అదనముగా 500 మెగావాట్లు విజయవాడ నుంచి వస్తుంది. 2009 ఫిబ్రవరి వరకు కాకతీయ భూపాల్ పల్లి నుండి 500 మెగావాట్లు రాబోతుంది. అలాగే 2009 చివరి వరకు కొత్తగూడెం నుండి 500 మెగావాట్లు, ఆర్.టి.పి.పిలో 220 మెగావాట్లు రాబోతుంది.

మొన్ననే అధ్యక్షా, మన యుపియే ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు జూలై 17వ తేదీన వచ్చి, క్రిష్ణపట్నంలో 1600 మెగావాట్ల ప్రారంభించారు. గవర్న్‌మెంట్ కంపెనీస్‌లో ఎక్కడ లేనివిధంగా, మన జెన్కోకు అంత పెద్ద ప్రాజెక్ట్ వచ్చింది. మనము 1600 మెగావాట్ల మొత్తానికి ఆర్డర్ ఇచ్చాము. Government of India Altra Megha Project భారత దేశంలో ఆరు శాక్షన్ చేస్తే, అందులో ఒకటి మన రాష్ట్రానికి ఓపెన్ టెండర్‌లో రిలయన్స్‌కు Four thousand Ultra Mega Project మన దగ్గర మొదలవుతుంది. దాని నుండి మన రాష్ట్రానికి 2 వేల మెగావాట్లు మనకు వస్తుంది. అలాగే ఎన్‌టిపిసి ద్వారా సింహాద్రికి expansion 2nd phase లో 1000 మెగావాట్లు వస్తుంది, ఇది ఒక సంవత్సరం క్రితమే మొదలైయింది. మరో రెండు సంవత్సరాలు కూడా కలుపుతున్నాము.

కాబట్టి, గత ప్రభుత్వంలో ఈ జెన్కో కంపెనీని మూసివేయాలని ప్లాన్ చేసారు. ఒక్క మెగావాట్ కూడా ఆ కంపెనీద్వారా పెంచకుండా, కేవలం ప్రైవేట్ రంగంలో గ్యాస్ రంగంలోని వారికి ఇచ్చినందుకు ఈరోజు ఇన్ని ఇబ్బందులు వచ్చాయంటే కేవలం, గత ప్రభుత్వం డబ్బులకు లాలూచిపడి, ప్రైవేటు కంపెనీలతో అగ్రిమెంట్ చేయడం వల్ల, వారి దగ్గర గ్యాస్ లేకున్నా... గ్యాస్ ఉత్పత్తి చేసే కంపెనీ అయిన ఓఎన్‌జిసితో అగ్రిమెంట్ చేయకుండా, మధ్యవర్తి అయిన గేయిల్, Gail is a Transporter. గేయిల్‌తో అగ్రిమెంట్ చేసి

ఈరోజు ప్రతి సంవత్సరం రూ.1,300 కోట్లు, రాష్ట్ర ప్రజానీకాన్ని ముంచే కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత గత ప్రభుత్వానిదే అధ్యక్ష.

శ్రీ దాడి వీరభద్రరావుః కాకినాడలో ఓఎన్‌జిసి పెట్టడానికి స్థలం ఎందుకు ఇవ్వలేదు? ప్రయివేటు వాళ్లకు అమ్మేశారు.

(సభ్యులు ఎ.రేవంత్ రెడ్డి, శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి నుండి సభకు అంతరాయం)

శ్రీ మహ్మద్ ఆలి షబ్బీర్ ః అధ్యక్షా, ఓఎన్‌జిసి అంతకుముందే ఉన్నది, గౌరవ సభ్యులకు తెలియదనుకుంటున్నాను. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ మీరు ఎంత పెంచారంటే, ఇప్పటివరకు ఈ నాలుగు సంవత్సరాలలో 1,688 మెగావాట్లు పెంచినాము. రాబోయే నాలుగు సంవత్సరాలలో మరో 14 వేల మెగావాట్లు పెంచి, మొత్తం 26 వేల మెగావాట్లకు చేరుతుంది. అవన్నీ గవర్న్‌మెంట్ కంపెనీస్ Relience తప్పా, మొత్తం జెన్కో కంపెనీ ద్వారా చేపడుతున్నాము. అన్నీ ప్రభుత్వ కంపెనీ అయిన బిహెచ్ఇఎల్ ద్వారా చేస్తున్నాము. ఏవిధమైన గ్యాస్ కంపెనీలను బేస్ చేసుకొని చేయలేదు. ప్రస్తుతం గ్యాస్ లేనందు వలన మనకు 52 వేల మెగావాట్లు షాట్‌ఫాల్ ఉంది. ఈ 2 వేల మెగావాట్లు గ్యాస్ కూడా వచ్చినట్లయితే బాగుంటుంది. కాని గ్యాస్ రావడం లేదు, గ్యాస్ షార్టేజి ఉంది. తెలిసి కూడా అప్పుడు ఇలాంటి కార్యక్రమాలు చేశారు. 2003-04లో వాళ్ల హయాములో 12 వేల మిలియన్ యూనిట్లు వాళ్లు సప్లై చేశారు. గత సంవత్సరం ఈ ప్రభుత్వం 15 వేల మిలియన్ యూనిట్లు సప్లై చేసింది. అంటే 22 శాతం సప్లై పెరిగినా, అగ్రికల్చర్ గాని ఇతర రంగాలకు కూడా ఎలాంటి అంతరాయం లేకుండా సప్లై చేశాము. నాలుగున్నర సంవత్సరాలలో A కేటగిరిలో, ఒక్క నయాపైసా కూడా పెంచలేదు.

(గతంలో రైతులకు 9 గంటలు కరెంట్ ఇచ్చాము, మీరు 6 గంటలు ఇస్తున్నారని సభ్యులు ఏ. రేవంత్ రెడ్డి మరియు మిగిలిన ప్రతి పక్ష సభ్యులతో సభకు అంతరాయం)

శ్రీ మహ్మద్ ఆలి షబ్బీర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రైతులు గురించి మాట్లాడారు ఓ.కె. ప్రతి సభ్యునికి రైతుల గురించి మాట్లాడే హక్కు ఉంది, చాలా మంచిది. కాని, 2003-04వ సంవత్సరంలో 2 లక్షల 76 వేల మంది రైతుల మీద కేసులు పెట్టిన ఘనత గత ప్రభుత్వానిదే. అంతమంది రైతులు జైలుకెళ్లి వచ్చారు, దేని గురించి.. ఇల్లీగల్ కనెక్షన్ అని, బిల్లు కట్టలేదని.. ఆ.. రైతులను.. జైలుకు పంపించిన వాళ్లు.... ప్రస్తుతం మేము ఉచిత కరెంట్ ఇస్తూ వుంటే, ఇల్లీగల్‌గా ఎన్ని కనెక్షన్స్ ఉన్నాయని మూడవ ప్రశ్న అడిగారు అధ్యక్షా.. ఎన్ని కనెక్షన్ ఉన్నాయంటే, మా దృష్టిలో ఇంకా 2 లక్షల వరకు అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నప్పటికీ, మేము ఎవరి కనెక్షన్ కూడా కట్ చేయడం లేదు. వారికి కౌన్సిలింగ్ చేసి, వారికి కూడా ఉచిత కరెంట్ ఇస్తున్నామని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

(సభ్యులు శ్రీ ఏ.రేవంత్ రెడ్డి ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ.. సభకు అంతరాయం కలిగించారు)

(సభ్యులు శ్రీ దాడి వీరభద్ర రావు రైతుల మీద లాఠీ చార్జ్ చేసింది మీరు... అని సభకు అంతరాయం కలిగించారు)

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, 2008-09 సంవత్సరానికి గాను, ఇఆర్‌సి అంటే ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తేనే, వినియోగ దారుల నుంచి సర్వీసు చార్జీల రూపేణా రూ.25

వసూలు చేయాలి. అలా కాని పక్షంలో, ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తే, అంత వరకే సర్వీసు చార్జీలు వసూలు చేయాలనే ఆదేశాలిచ్చిన మాట వస్తవమా? కాదా? ప్రభుత్వం ఇది అమలు చేస్తుందా? లేదా?. గ్రామాలకు ఇచ్చే విద్యుత్‌లో, గ్రామాలకు సప్రేట్‌గా, వ్యవసాయానికి సప్రేట్‌గా ఫీడర్ చార్జీలను వేస్తామని ప్రభుత్వం చెప్పింది. వాటి మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? అదేవిధంగా గతములో దక్షిణాది రాష్ట్రాలకు ఇచ్చే విద్యుత్‌ను ఎక్కువగా తమిళనాడు వాడుకుంటుంది. మనకు అదనముగా, 75 మెగావాట్ల విద్యుత్ కావాలని, కేంద్రాన్ని ముఖ్యమంత్రిగారు విజ్ఞప్తి చేసారు. అది ఏమైనా అమలులోకి వచ్చిందా? ఎక్కడివరకు వచ్చిందో మంత్రిగారు చెప్పవలసినదిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, మన ప్రభుత్వం ఇండస్ట్రీస్, అగ్రికల్చర్ వంటి డెడికేటెడ్ ఫిగర్స్‌కి హెచ్‌వీడియస్ అని హై-ఓల్టేజ్ సిస్టంను చాలా జిల్లాలలో పెట్టాము. దాని కొరకు ఇప్పటికే చాలా వందల కోట్ల రూపాయలతో ప్రతి జిల్లాలో అమలు జరుగుతుంది. ప్రస్తుతం సభ్యులు ఈ ప్రశ్న వేసి ఉండకపోతే, ఏ జిల్లాలో హెచ్‌వీడియస్ కార్యక్రమాలు జరుగుతున్న దానికి సంబంధించిన లిస్ట్‌ను సభ్యులకు అందజేసేవారము. అలాగే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు. కేంద్ర గ్రిడ్ నుంచి మనకు రావలసింది వస్తుంది. గత ప్రభుత్వం రెండుమూడు లెటర్లు ఇచ్చింది. ఖాయంగా 180 మెగావాట్లకు మన వాటా 100 మెగావాట్లు వచ్చేది. మాకు ఖాయంగా అవసరం లేదు మాదగ్గరే surplus ఉందని, మన ముఖ్యమంత్రిగారు, ప్రధాన మంత్రిగారి జోక్యంతో మళ్లీ రిస్టోర్ చేసి, 100 మెగావాట్లు తీసుకువస్తున్నాము. అలాగే కాయంకులం గాని అలాంటి ప్రాజెక్టులు వద్దని గత ప్రభుత్వాలు రాసిచ్చినారు. ఎందుకంటే, అప్పుడు రేటు ఎక్కువ ఉండేది. ఆ రేటు ఎక్కువ ఉందని రాసిచ్చారు, నేను తప్పుపట్టడం లేదు.

మ.12.00

కాని ఇప్పుడు మనం Rs.7.79 పైసలతో కొనడం వల్ల అది చీప్‌గా అనిపిస్తుంది . దాని కొరకు అడిగితే 50 మెగావాట్లు మళ్లీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది . 100 కాయగాన్, 50 కాయంకుళంలో ఇంకా అవసరం ఉన్న చోట తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం మాకు అందుతుంది . రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుత్ నియోజన పథకం ప్రకారం కూడా 800 కోట్ల రూపాయలు 14,000 హ్యాంలెట్స్ అందరికి కూడా ఎలక్ట్రిసిటీ ఇచ్చి కేవలం రూ.125/-కే మీటర్స్ ఇచ్చే కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం మాకు సహకారం చేసింది అధ్యక్షా . కాబట్టి ఈ రోజు భారత దేశంలో ట్రిపుల్ అవార్డు మూడు సంవత్సరాల నుంచి నంబర్ వన్‌గా డిపార్టుమెంటు సర్టిఫికేట్ తీసుకున్న ఘన త మా ఎనర్జీ డిపార్టుమెంటుకు ఉందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తూ, T & D losses కూడా ఇతర రాష్ట్రాలన్నింటికంటే తక్కువ 18% to 19% మన తర్వాత గుజరాత్, ఇంకా నార్త్ సైడ్ వెల్తే 50% to 52% T& D losses లో ఉంది . కాని మన దగ్గర మాత్రం T&D losses 17% to 18% చేశాం అధ్యక్షా . ఈ యొక్క లాసెస్ ఇంకా తగ్గించడానికి కూడా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు కంప్లీట్‌గా HUDS ను తీసుకువచ్చి చేస్తూ మరి భారత దేశంలోనే అందరికంటే the best electricity రైతులకు ఉచితంగా కరెంటు ఏడు గంటలు సప్లై చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 27 లక్షల ఫార్మర్స్‌కు మేం ఉచిత కరెంట్ ఇస్తున్నామని కూడా మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను .

MR.CHAIRMAN: Now the Question Hour is over.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of the 34th Annual Report of Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2006-2007, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2) A copy of the audit Report on the Accounts of Vijayawada, Guntur, Tenali, Mangalagiri, Urban Development authority for the years 2001-2002 and 2002-2003 as required under Sub-Section 4 of Section 24 of Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with reasons for delay.

3) A copy in each of the Annual Accounts and Reports of Andhra Pradesh Vaidya Vidhana Parishad for the years 1995-1996 to 1999-2000, in pursuance of Section 19 (5) of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986 (Act 29 of 1986), along with reasons for delay.

## ప్రభుత్వ బిల్లులు

### 2008, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనల) బిల్లు

SHRI MOHD. FAREEDUDIIN ( MINISTER FOR CO-OPERATION) Mr. Chairman, Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill, 2008".

MR.CHAIRMAN: Motion moved. Now the Question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill, 2008".

(Pause)

Motion was adopted and the Bill was introduced.

MR.CHAIRMAN: Now tea break for ten minutes.Afterwards the matter under Short Discussion would be taken-up for discussion.

(The House then adjourned at 12.03 p.m. for tea break for ten minutes.)

మ. 12.20

**(తేనేటి విరామానంతరం మ. 12.26 ని.లకు సభ తిరిగి సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

**లఘు చర్చ**

**పాఠశాల విద్య, ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ చర్యల గురించి**

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినంత వరకు వెల్ఫేర్ మెజర్స్‌కు సంబంధించి ఈరోజు మాట్లాడుకుని, రేపు స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మాట్లాడుకుంటే మంచిదని నేను బాగుంటుంది. ఇది మా అందరి విజ్ఞప్తి.

MR. CHAIRMAN: Minister for School Education. Are you agreeing?

Sri C. DAMODARA RAJANAARASIMHA: Yes Sir, I am agreeing for that.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఏదో హోం వర్క్ జరిగినట్టుంది. మీరు కూడా అలా హోం వర్క్ చేసుకుని వస్తే చాలా బాగుంటుంది. ఇబ్బంది ఉండదు.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, రేపు చర్చ జరుగుతుందా? రేపటికి ఇన్‌క్లూడ్ అవుతుంది కదా.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, as per agenda ప్రకారం మొన్న బి.ఏ.సి.లో అనుకున్నాం ఎడ్యుకేషన్‌కూడా వరుసగా ఈ టాపిక్స్ అన్ని short discussions లో పూర్తి చేసినట్లయితే బాగుంటుంది. ఇంకా సివిల్ సప్లైస్‌ను కూడా అందులో కలిపారు. దానికి కూడా ఒక రోజు కావల్సి వస్తుంది. దయచేసి వున్న agendaను మార్చకుండా వున్నది వున్నట్టుగా ఎడ్యుకేషన్‌కు సంబంధించి కంప్లీట్ చేయవల్సిందిగా మేము కోరుతున్నాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సార్, మొన్న బిజినెస్ అడ్వయిజరి కమిటిలో చాలా విషయాలు మాట్లాడుకున్నాం. మాట్లాడుకున్న ప్రకారంగా మనం understanding ప్రకారం చాలా సార్లు మార్చుకోవడం జరిగింది. మార్చుకున్న తరువాత కూడా హౌస్ మొదలవగానే ప్రశ్నోత్తరాల కంటే ముందుగానే అడ్జార్న్‌మెంట్ నోటీసులు, రూల్ 311 క్రింద చర్చకు నోటీసులు ఇస్తున్నారు. అప్పుడు మేమేమి అభ్యంతరం చెప్పడం లేదు. నిన్న అనుకున్నట్టుగా కాకుండా ఎడ్యుకేషన్‌కు సంబంధించి కొన్ని ఇబ్బందులున్నాయి. చర్చించడానికి వీలుగా ఈరోజు కొంత, రేపు కొంత సమయం కేటాయిస్తే బాగుంటుందని మేము విజ్ఞప్తి చేశాము. వెంటనే మీరు మంత్రిగారి అనుమతితో అవకాశం కల్పించారు.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఇప్పుడు వెల్ఫేర్ సపరేటు చేయలేదు. Welfare attached with Education అంటే స్కూళ్లకు సంబంధించినటువంటి Hostels, Scholarships గురించి తప్ప జనరల్‌గా వెల్ఫేర్ గురించి మనం అనుకోవడం జరుగలేదు. మళ్లీ దాన్ని తెరపైకి తెస్తే ఎట్లా. కావాలంటే సోషల్ వెల్ఫేర్‌ను

వేరుగా పెట్టండి. నిన్న మాత్రం welfare attached to education అని అనుకున్నాం. ఈ రెండు కలిపే వుంటుంది.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావు గారు మీరు చెప్పేదేమిటంటే వెల్ఫేర్ సపరేటుగా పెట్టమంటున్నారు. Any how, we are going to split the issue for two days. We are not closing it today. It is not possible. I am insisting about this from morning itself. Anyhow, one-hour time has been completed. Today we are not completing this topic. It will be set to other day.

శ్రీ దాడి వీరభద్రరావు: అట్లా చేయండి సార్, వెల్ఫేర్ అనేది attachedగా వుంటుంది. సార్, దానిపై ప్రిపేర్ అయిన సభ్యులు వున్నారు, మొదలు పెట్టండి. అయిన వరకు మాట్లాడుతారు. మిగిలినది రేపు మాట్లాడుతారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సార్, మొత్తం రేపటికి వాయిదా వేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(రవాణా శాఖా మంత్రి) : సార్, ఇప్పుడు నాకు agenda లో వున్నటువంటి దాని ప్రకారం నాకు తెలిసినంత వరకూ Education attached with Welfare. సభ్యులను మాట్లాడమనండి. ఎలాగు రేపు మంత్రి గారి రిప్లై వుంటుంది. ఎడ్యుకేషన్ గురించి కొంత మంది మాట్లాడుతారు. అలాగే వెల్ఫేర్ గురించి మాట్లాడేవాళ్లు మాట్లాడుతారు. అందరూ మాట్లాడిన తరువాత కావాలంటే రేపు మంత్రి గారు రిప్లై ఇస్తారు.

మ.12.30

శ్రీ డి. రామిరెడ్డి : రేపు అయితే డిటేల్డ్‌గా మాట్లడటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ కె. లక్ష్మీ నారాయణ : ఈ రోజు మొదలుపెట్టండి, ఇద్దరు, ముగ్గురు మాట్లాడుతారు.

MR. CHAIRMAN : ( addressing the Minister for School Education) : Minister garu do, you agree for this?

SRI C. DAMODAR RAJA NARASIMHA(MINISTER FOR SCHOOL EDUCATION) : Yes Sir, I will agree. I will agree with the Hon'ble Members. I will give the reply tomorrow.

(అంతరాయం)

శ్రీ కె.లక్ష్మీ నారాయణ : ఇప్పుడు ఇక్కడ ఇద్దరు మినిస్టర్స్ ఉన్నారు కాబట్టి, ఎవరు ఏది మాట్లాడదలచుకున్నా మాట్లాడండి. ఎటూ రిప్లయ్స్ రేపు వస్తాయి. ఈరోజు మొదలు పెట్టినా మొత్తం డిస్కషన్ కంప్లీట్ కాదు. ఇప్పటికే పన్నెండున్నర అయింది. ఒకటిన్నర వరకు అంటే ఇద్దరు, ముగ్గురు కంటే ఎక్కువ మాట్లాడేందుకు అవకాశం ఉండదు. రేపు కంటిన్యూ అవుతుంది. రిప్లయ్ కూడా రేపే వస్తుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : డిస్కషన్ రెండు రోజులు అలో చేస్తున్నారా? అలా చేస్తే పరవాలేదు.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : ఇక్కడ స్కూల్ ఎడ్యుకేషన్‌తోపాటు, వెల్ఫేర్ మెజర్స్ ఇష్యూ కూడా ఉంది. ఆ విధంగా రెండు భాగాలుగా డిస్కస్ చేసుకోవాలని బిఏసిలో కూడా నిర్ణయించాము. కాబట్టి నేను ఏమంటున్నాను అంటే ఈ రోజు వెల్ఫేర్ మెజర్స్‌కు సంబంధించి మాట్లాడుకుందాము. రేపు స్కూల్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుదాం. దాంట్లో తప్పేముంది?

MR. CHAIRMAN : Let us not insist on that. They want to sort out some issues. కాబట్టి రెండు రోజులు ఉంటుంది. So, we will take it up. Some negotiations are going on. The discussion will be there tomorrow also.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : అధ్యక్షా, ఒక ముఖ్యమైన సబ్జక్టు ఈ రోజు డిస్కస్ చేసేందుకు నాకు మొదటగా అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నిన్న ఆరోగ్యం గురించి డిస్కస్ చేసుకున్నాము. ఈ రోజు విద్య గురించి డిస్కస్ చేసుకుంటున్నాము. ఈ విధంగా ఈ హౌజ్‌లో రెండు ముఖ్యమైన విషయాల మీద డిస్కస్ చేసుకోవడం చాలా సంతోషం.

ప్రత్యేకించి, విద్యా రంగం విషయానికి వస్తే, పాఠశాల విద్య వరకే పరిమితం అయ్యాము ఈ రోజు. పాఠశాల విద్య, దానికి సంబంధించి స్కాలర్‌షిప్పులు వెల్ఫేర్ మెజర్స్‌కు సంబంధించిన సబ్జెక్టు కాబట్టి ఇనేషియేట్ చేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన విషయాల్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకుని రావాలన్నదే నా ఉద్దేశ్యం.

విద్య యొక్క ఆవశ్యకత గురించి అందరికీ తెలుసు. విషయాన్ని రిపీట్ చేయాలని నా ఉద్దేశ్యం కాదు. అయితే కన్‌క్లూడ్ చేయడానికి కొంత ఇన్‌ఫర్మేషన్ అవసరం కాబట్టి, కొన్ని విషయాలు నేను ప్రస్తావిస్తాను. అధ్యక్షా, అరవై ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నూటికి నూరు శాతం అక్షరాస్యతను మనం సాధించలేకపోయాము అనేది ప్రధానమైన సమస్య. అలా సాధించిన ఇతర రాష్ట్రాలను కాని, ఇతర దేశాలను గాని, ప్రక్కన కేరళ రాష్ట్రం కాని చూసినా, మనకన్నా ఆలస్యంగా స్వాతంత్ర్యం వచ్చిన దేశాలను చూసినా, వారిని చూసి మనం ఎంత వెనుకబడ్డామో మనకు తెలుస్తుంది. వీటికి కారణాలు అన్వేషించి, అధ్యయనం చేసి ఒక ఫేజ్డ్ మ్యానర్‌లో ఒక టార్గెట్ పెట్టుకుని నూరు శాతం అక్షరాస్యత సాధించే ప్రయత్నాన్ని అటు కేంద్రం, ఇటు రాష్ట్రం చేస్తున్నా, ఎప్పటికప్పుడు మనం ఆ టార్గెట్‌ను పోస్ట్‌పోన్ చేసుకుంటూ వస్తున్న విషయం మీ ద్వారా తెలియచేస్తున్నాను. మొదట 2010 సంవత్సరం నాటికి నూరు శాతం అక్ష్యరాస్యత అని అన్నారు. తర్వాత 2015 సంవత్సరం అన్నారు, ఇప్పుడు 2020 సంవత్సరం అంటున్నారు. ఎప్పటికి నూరు శాతం అక్షరాస్యత వస్తుంది అనే విషయాన్ని ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితిలో మన విద్యా వ్యవస్థ ఉంది. కాబట్టి ఈ విషయంలో పార్టీలకతీతంగా ఒక యజ్ఞంలాగా చేసి ఈ సమస్యను పరిష్కరించుకోవలసిన అవసరం ఉంది.

ఇంకొకటి ఏమిటంటే మన దేశ పరిస్థితి ఇతర దేశాలకు భిన్నంగా ఉన్న పరిస్థితి ఏమిటంటే, ఎక్కువ మంది యువత, తక్కువ మంది పెద్దలు ఉన్న దేశం మనది. పిల్లలు ఎక్కువగా ఉన్న దేశం. సమస్య అక్కడే ఉంది. దానికి ఎంత అటెన్షన్ పే చేయాలో, ఎంత ప్రయార్టీ ఇవ్వాలో దీనిని బట్టే అర్థమవుతోంది. కాబట్టి, తప్పనిసరిగా ఈ శాసనమండలిలో అయినా ఎక్కువ సేపు దీని గురించి చర్చ జరిపి, అటు యావద్భారతదేశానికి ఇటు మన రాష్ట్రానికి కూడా కొన్ని సూచనల్ని మనమైనా, ప్రత్యేకించి ఈ మేధావి వర్గం నుండి కూడా ఇవ్వవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఇంకొకటి ఏమిటంటే, నూరు శాతం

అక్షరాస్యత లేకపోవడం వల్ల మన దేశంలో సమస్యలన్నింటికి అదే కారణమని మనమందరూ చెప్పుకుంటున్నాము. ఎక్కువ మందికి తెలుసును కూడా. అటు శాంతిభద్రతల సమస్య అయినా, ఇటు అనారోగ్య సమస్య అయినా, అవగాహన లోపం అయినా ఇంకొక సమస్య అయినా అక్షరాస్యత లేకపోవడమే కారణం అని అందరూ చెపుతున్న అంశం. కాని దాన్ని మనం ఇంతవరకు సాధించలేకపోయాము. ఇంతవరకు నూరు శాతం అక్షరాస్యత సాధించే దిశగా తీవ్ర ప్రయత్నం గాని, ప్రయార్టీ గాని లేదనిపిస్తోంది.

ఇక సమస్యల గురించి చెప్పుకుంటూ వస్తే, మూడు, నాలుగు సెషన్స్ నుండి మేము విద్యా సమస్యల గురించి చెప్పుకుంటూ వచ్చాము. టీచర్ల సమస్యల గురించి గాని, డిఎస్సి నియామకాల గురించి కాని, మధ్యాహ్న భోజన పథకం గురించి, పాఠశాలలు మూసివేత విషయం గురించి గాని టీచర్ల నియోజకవర్గాల నుండి ఎన్నికైన సభ్యులు ప్రస్తావిస్తూ వచ్చారు. కాబట్టి వాటి జోలికి నేను పోవడం లేదు. వాటన్నింటి గురించి మంత్రిగారు కూడా పీరియాడికల్‌గా రెవ్యూ చేసి, ఆన్సర్స్ ఇస్తున్నారు. ఎలాగూ ఇస్తారనే ఉద్దేశ్యంతో నేను వాటి గురించి ఎక్కువ లోతుగా వెళ్లడం లేదు.

నేను ప్రధానంగా రెండు విషయాల్ని మీ ద్వారా ప్రస్తావించదలచుకున్నాను. మొట్టమొదట క్వాలిటీ ఎడ్యుకేషన్ గురించి చెపుతాను. క్వాలిటీ ఎడ్యుకేషన్ కల్పించే విషయంలో ఈ అరవై ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎంతగా తారతమ్యం పెరిగిపోయిందంటే, చదువుకున్న వాళ్లు, కాస్త డబ్బు ఉన్న వాళ్లకు ప్రయివేటు విద్య, ప్రయివేట్ వైద్యం. అసలు ఏ మాత్రం నోట్లో నాలుక లేని వాళ్లకు, ఏ మాత్రం వనరులు లేని వారికి గవర్నమెంట్ విద్య, గవర్నమెంట్ వైద్యం. ఈ విధంగా రెండుగా సొసైటీ డివైడ్ అయిపోయింది. ఈ విధంగా రెండుగా డివైడ్ అయిపోయిన ఈ సొసైటీలోని తారతమ్యాన్ని తగ్గించడానికి మనం చేస్తున్న లాంగ్ రేంజ్ ప్లాన్ ఏమిటి? వెంటనే మనం రూపొందించవలసిన పథకాలేమిటి? రాబోయే 25 సంవత్సరాల గురించి మనం అమలు చేయబోయే పథకాలేమిటి అనే విషయాల మీద పార్టీ రహితంగా అధ్యయనం జరగాలని నేను సూచిస్తున్నాను.

మరొకటి ఏమిటంటే, పాఠశాల విద్య గురించి మాట్లాడుతున్నాం కాబట్టి చెపుతున్నాను. మన రాష్ట్రం నుండి కొంత మంది మేధావుల్ని, అధికారుల్ని ఇతర దేశాలకు పంపించారు అధ్యయనం చేయమని. వారు ఇచ్చిన రిపోర్టులు, వారు ఇచ్చిన రిమార్కుల ప్రకారం జపాన్ వంటి దేశాల్లో గోల్డ్ మెడల్ వచ్చిన వాళ్లు, స్టేట్ ర్యాంకర్సే ప్రైమరీ స్కూళ్లో టీచర్లుగా ఉన్నారు. అలా ఒక్క జపాన్ దేశంలోనే కాదు, చాలా దేశాల్లో. అలాంటి క్వాలిటీ ఉన్న టీచర్లను విద్యార్థులకు ఫౌండేషన్ వేయడానికి ఉపయోగిస్తున్నారు. బేసిక్‌గా మనం ఎక్కడ వెనుకబడి ఉన్నామనే విషయంపై దృష్టిసారించవలసిన అవసరం ఉంది. మన ప్రైమరీ ఎడ్యుకేషన్, మన హైస్కూల్ ఎడ్యుకేషన్ అందించే పాఠశాలలకు ఇటువంటి క్వాలిటీ ఉన్న టీచర్లను వేయడానికి ప్రయత్నిస్తున్నామా? అటువంటి పరిస్థితిని మనం ఎప్పుడు తీసుకుని రాగలము? మరొక చిన్న ఉదాహరణ ఇక్కడ చెపుతాను అధ్యక్షా. గత 40,50 సంవత్సరాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం 8 ఇంజనీరింగ్ కాలేజీలు నెలకొల్పితే, అప్పుడు ఉన్న సెటప్‌కు అనుగుణంగా, ఇప్పుడు 400,500 ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చేశాయి. నాకు ఈ మధ్య ఒక ఓల్డ్ స్టూడెంట్ కనపడి చెప్పింది ఏమిటంటే, నాకు ఎక్కడా ఉద్యోగం రాలేదండీ, ఆఖరకు ఫలానా ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చిందని చెప్పాడు. ఎక్కడా ఉద్యోగం రాని ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌కి రెడీగా ఉన్న ఉద్యోగం ఏమిటంటే, ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్ పోస్టు. ఇదీ ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితి. అలాగే చాలా మంది పెద్ద పెద్ద పోస్టులకు ట్రై చేసి......

(అంతరాయం)

పోస్టు దొరకడం మంచిదే. క్వాలిటీ లేని వ్యక్తికి ఆఖరి అవకాశం ఏమిటంటే, ఇంజనీరింగ్ కాలేజ్‌లో లెక్చరర్ పోస్టు. అతను చాలా పరీక్షలు వ్రాశాడు. చాలా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాశాడు, ఉద్యోగం రాలేదు. ఆఖరకు ఎక్కడా రాని వ్యక్తికి రెడీగా ఉన్న ఉద్యోగం ఏమిటంటే ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్ పోస్టు. దీన్ని బట్టి అలాంటి వ్యక్తుల్ని ...

(అంతరాయం)

నేను ఇక్కడ కార్పొరేట్ సంస్థలా, ప్రయివేట్ సంస్థలా, గవర్నమెంట్ సంస్థలా అని మాట్లాడటం లేదు. క్వాలిటీ ఉన్న టీచర్ల ఆవశ్యకత గురించి ప్రస్థావించాలన్నది నా ఉద్దేశ్యం. క్వాలిటీ ఉన్న టీచర్లను మనం గవర్నమెంట్ స్కూల్లో అపాయింట్ చేస్తున్నామా? మనమందరం గవర్నమెంట్ స్కూల్స్‌లోనే చదువుకున్నాము. క్వాలిటీ ఉన్న టీచర్స్ చదువు చెప్పారు. నా వరకు నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ తెచ్చుకుని మెరిట్‌లో చదువుకుని, ఈనాడు ఇక్కడకు ఒక గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సి.గా రావడం జరిగింది.

మ.12.40

ఆ క్వాలిటీ వున్న టీచర్ల యొక్క అవసరం ఎంతో వుంటుంది. అందులో పేద వారికి ఎంత వుంటుందో, గ్రామీణ ప్రాంతాలకు ఎంతో వుంటుందో, స్వయంగా అనుభవం వున్న వ్యక్తిగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అసలు బేసిక్ రూట్‌ను మార్చవలసిన అవసరం వుంది. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో, హైస్కూల్ ఎడ్యుకేషన్‌లో మార్పు తీసుకు రావలసిన అవసరం మరింత వుంది. ఈ మధ్య నేను కొన్ని స్కూల్స్‌కు పర్యటనకు వెళ్లినపుడు గుంటు పల్లి స్కూల్‌లో మాథ్స్ టీచర్ లేరు, 2 బ్యాచెస్ వెళ్లిపోయాయి, వాలంటీర్లను వేసాము, వాలంటీర్లు ఏమి చెబు తారు, వేరే వాళ్లను వెతుక్కుంటున్నామని చెప్పారు. హైస్కూల్ ఎడ్యుకేషన్‌లో కొన్ని బ్యాచెస్‌కు బ్యాచెసే స్కూల్ టీచర్లు లేకుండా వెళ్లిపోయిన సంఘటనలు, ఇంపార్టెంట్ సబ్జక్ట్‌లు టీచ్ చేయని సంఘటనలు చాలా చాలా వున్నాయి.

మనకు నంబరాఫ్ టీచర్ పోస్టులు లెక్క కాదు. ఎంత మంది విద్యార్థులు, ఎన్ని వేల మంది విద్యా ర్థులు, ఎన్ని బ్యాచెస్ టీచర్స్ లేకుండా బయటకు వెళ్లిపోతున్నారనేది ఆలోచించాలి. ప్రైవేటు స్కూల్స్, గవర్న మెంట్ స్కూల్స్ అని మనం డిస్కషన్ చేయకుండా 100 శాతం, 90 శాతం ఫలితాలు సాధించామని కొన్ని వేల స్కూల్స్ చెబుతూ వుంటే, మనం మన స్కూల్స్‌లో మాత్రం 40 నుంచి 50, 50 నుంచి 60 శాతం చేరుతున్నా మని అంటే, నూటికి 30 మార్కులు వచ్చే వారిని ఈ విధంగా పెంచుతున్నామని, అదేదో గొప్ప విషయంగా జిల్లా పరిషత్ మీటింగ్స్‌లో గొప్పగా చెప్పుకునే పరిస్థితులలో వున్నాము. డిఇఒ గారు దానిని గొప్పగా చెబుతున్నారంటే, ఎంత తక్కువ స్థాయిలో మనం వున్నామో ఒకసారి ఆలోచించండి.

ఇది ఒక పరిస్థితి కాదు, ఒక పీరియడ్ కాదు, ఒక గవర్నమెంట్ కాదు, అన్ని గవర్నమెంట్స్‌లో జరుగు తున్న విషయం . తప్పకుండా క్వాలిటీ టీచర్లను అపాయింట్ చేయాలి. క్వాలిటీ లేనిదే ఎడ్యుకేషన్ లేదు. ఆ తారతమ్యం పెరిగిపోతోంది. మనం బలవంతపు చదువుల కోసం మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలను

పెట్టి డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి ఉపయోగించే స్కూల్స్ గానే గవర్నమెంట్ స్కూల్స్ అయిపోతున్నాయి. కాని ఏ స్కూల్ అయినా కోరుకున్న స్కూల్‌గా వుండాలి కాని బలవంతంగా చేర్చుకునే పరిస్థితి వుండకూడదు.

ఏ స్కూల్ అయినా పరవాలేదు, ఎక్కడ చేరినా మంచి ఎడ్యుకేషన్ వుంది అని అనుకుని ఏదైనా స్కూల్‌లో చేరే పద్ధతి వుండాలి. ఆ తారతమ్యాన్ని మనం ఎప్పుడు తగ్గించగలుగుతాము ? దీని మీద ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? ముందు ముందు ప్రభుత్వానికి ఏమైనా లాంగ్ టెర్మ్ ప్లాన్ ఏమైనా వుందా అనే విషయాలపై మంత్రి గారు తన సమాధానంలో చెబుతారనే నేను భావిస్తున్నాను.

ఇక రెండో విషయం ఏమిటంటే, వనరులను మనం సరిగ్గా వినియోగించుకోలేకపోతున్నాము. గవర్నమెంట్ కాలేజ్ ఒకటి విజయవాడలో వుంది. 50 సంవత్సరాల పాటు ఉదయం డిగ్రీ, సాయంత్రం జూనియర్ కళాశాల షిఫ్ట్ సిస్టమ్‌లో నడిపితే, రెండు కాలేజీలకూ రిజల్ట్ బాగానే వచ్చాయి. ఒకే సంస్థలో వున్న ఒకే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో రెండు కాలేజీలనూ నడిపాము. ఒక జిల్లాలో కాని, ఒక రాష్ట్రంలో కాని, ఒక ప్రాంతంలో కాని, మనకు 14 రకాలైన స్కూల్స్ వున్నాయి. జిల్లా పరిషత్ స్కూల్ కాని, మునిసిపల్ స్కూల్స్ కాని, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ కాని, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కాని, నవోదయ స్కూల్స్ కాని వున్నాయి. ఎన్నో రకాలైన స్కూల్స్ వున్నాయి. ఒకదాని వనరును మరొకదానికి వాడుకునే అవకాశమే లేదు. ఒక చోట వున్న టీచర్‌ను మరొక చోటకు పంపించే అవకాశమే లేదు. ఒక స్కూల్‌ను కట్టించే డబ్బుతో లక్షమంది స్టాఫ్‌కు ఎక్స్‌ట్రా రెమ్యూనరేషన్ ఇస్తే టీచర్ల కొరతను మనం నివారించవచ్చు.

ఒకే ప్రాంతంలో వుండే వనరులను సమన్వయం చేసుకునే పరిస్థితి మనకు లేదు. అది సాధించుకున్నపుడు మాత్రం విద్యా రంగంలో గణనీయమైన పరిస్థితులను సాధించగలము. అందుకే మనకు ఇప్పుడు ఇట్లా డివైడ్ అయిపోయింది. లక్ష రూపాయల స్కూలు, ఐదు లక్షల రూపాయల స్కూలు, ఉచిత స్కూల్ – ఒకే ప్రాంతంలో ఒకే చోట వున్నాయి. దీనిని బట్టే విద్యార్థులలో అసమానతలు ఏర్పడుతున్నాయి, అసూయా ద్వేషాలు ఏర్పడుతున్నాయి, పెరుగుతున్నాయి, శాంతి భద్రతల సమస్యలు వస్తున్నాయి. ఒకరి మీద మరొకరికి ద్వేషం పెరిగిపోతోంది, సాంఘిక సమస్యలకు కారణం అదే అవుతోంది.

వనరులను ఉపయోగించుకుని, వాటిని పది మందికీ పంచడానికి వుండే అవకాశాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, కాన్ఫిడెన్స్ పెంచడం . ఒకప్పుడు గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుకుంటే నాకు ఇంజనీరింగ్‌లో సీట్ వస్తుందని, నాకు మెడిసిన్‌లో సీటు వస్తుందని, మంచి భవిష్యత్తు వుంటుందని ఒక కాన్ఫిడెన్స్ వుండేది. గవర్నమెంట్ స్కూల్స్‌లో, రూరల్ ఏరియాలలో చదువుకునే పిల్లలకు, ట్రైబల్ ఏరియాలలో చదువుకునే పిల్లలకు, మీకు మంచి భవిష్యత్తు వుందనే కాన్ఫిడెన్స్‌ను బిల్డప్ చేసే కార్యక్రమం కాని, కెరీర్ గైడెన్స్ ఇచ్చే కార్యక్రమం కాని మనకు లేవు. ఎన్ని బ్యాచెస్ హాస్టల్ నుంచి బయటకు వెళ్లాయి, వారి భవిష్యత్తు ఎట్లా వుంది అనేది ఇప్పటి వరకూ లెక్కలు సేకరించి, ఉపాధి కల్పనకు సంబంధించిన లెక్కలు సేకరించి ఓల్డ్ స్టూడెంట్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో చెప్పనపుడు, ఆ స్కూల్‌లో చదువుకోవడానికి ఏ పిల్లవాడు ఇంటరెస్ట్ చూపించడు. అది లేనపుడు ఆ విద్య నిర్బంధ విద్యే అవుతుంది కాని స్వేచ్ఛా విద్య కాదు.

28 సంవత్సరాల పాటు నేను విద్యా రంగంలో వున్న వ్యక్తిని కాబట్టి నాకున్న అనుభవంతో అనేక విషయా లను సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. కాబట్టి నాకు కొంత సమయం ఎక్కువగా ఇవ్వాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. నేను ఈ మధ్య బందరు వెళితే నాకు చెప్పారు. 42 మంది స్ట్రీట్ చిల్డ్రన్ వున్నారు, వారు చదువుకోడానికి ఏమైనా చెయ్యగలరా అని అడిగారు. అదొక పెద్ద సమస్య. ఏ ఊరికి ఆ ఊరు బాల కార్మికులు కాని, స్ట్రీట్ చిల్డ్రన్ కాని, మరిన్ని ఇబ్బందులు వున్న సంఘటనలు వున్నాయి. జిల్లాకు ఒక యూనివర్సిటీ అంటు న్నాము, జిల్లాకు ఒక 30 ఇంజనీరింగ్ కాలేజీలు, ప్రొఫెషనల్ కాలేజీలు అంటున్నాము. ఇంతమంది విద్యావేత్తలు కలసి వందలలో, పదులలో వున్న స్ట్రీట్ చిల్డ్రన్ సమస్యలను కాని, అనాథ పిల్లలకు సంబంధించిన సమస్యలను కాని సాల్వ్ చేయడానికి ప్రయత్నించినపుడు అదొక పెద్ద సమస్య కాదు. వనరులను వినియోగించుకోవడంలో .......

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఉంటే కనుక వున్న దానిని అభినందిస్తున్నాను, లేని దానిని అడుగుతున్నాను. మన వ్యవస్థలో అన్నిటి కన్నా ఆఖ రుగా వున్నది విద్య. ఆ విద్యను పిల్లలు డైరక్ట్‌గా అసెస్ చేయలేరు. అందులో స్కూల్ పిల్లలు అసలే అసెస్ చేయలేరు. కాలేజ్ వారు కొంత అసెస్ చేయగలరు. అసలు పాపం, పుణ్యం ఏమీ తెలియని వారు స్కూలు పిల్లలు. వారు ఏమీ చెప్పలేరు. తల్లితండ్రులు వారి ఇబ్బందులలో వారు వుంటారు. చెప్పిందే విద్య, వారికి అందిందే విద్య. వారికి ఆకలైనా సంతోషమే, చదువు వున్నా సంతోషమే, లేకపోయినా సంతోషమే. టెంత్ క్లాస్ అయిన తరువాత ఏమవుతుందో తెలియని పరిస్థితి.

కాబట్టి ఆ రకంగా ఆ యాస్పెక్ట్‌లో నివేదికలు ఎన్ని ఇచ్చినా, పెద్దగా దానిని ఖాతరు చేయడం లేదు. కాగ్ ఏమి చెప్పినా, హైకోర్టులు ఏమి చెప్పినా, విద్య మీద పెద్దవారు ఏమి తమ నివేదికలలో చెప్పినప్పటికీ దానికి ప్రయారిటీ ఇవ్వడం లేదు. చివరిగా నేను ఒకటే చెప్పి ముగిస్తున్నాను. విద్యా యజ్ఞం అనేది మనకు కావాలి. ఈ ప్రభుత్వం రైతులను ఉద్ధరించడానికి జలయజ్ఞం మొదలు పెట్టింది. కాని ఈ రాష్ట్రానికి విద్యాయజ్ఞం కూడా కావాలి.

ఒక కుటుంబంలో ఒక పిల్లవాడు చదువుకుంటే మిగిలిన వారు కూడా చదువుకుంటారు. ఇదొక చెయిన్ రియాక్షన్. మన పెదనాయన కొడుకు చదువుకుంటే, ఇంకొకరికి హెల్ప్ చేస్తాడు, యజమాని చదువు కుంటే నౌకరుకు హెల్ప్ చేస్తాడు. ఇంటి ప్రక్క వాడు మరొక ప్రక్క వాడికి హెల్ప్ చేస్తాడు. చెయిన్ రియాక్షన్ ద్వారా కొన్ని లక్షల మంది చదువుకుని బయటకు వచ్చారు. ఆ చెయిన్ రియాక్షన్‌లో ఇంటికి ఒకడు చదువు కుంటే, ఆ కుటుంబాన్ని ఉద్ధరిస్తాడు కాబట్టి పేద పిల్లలు వున్న కుటుంబాలను ప్రభుత్వం, సమాజం దత్తత తీసు కోవాలి, అది వారి బాధ్యత కూడా. కార్పొరేట్ సంస్థలు, మల్టీ నేషనల్ కంపెనీలు మనకు ఎన్నో వున్నాయి. ఒక్కొ క్కరికి ఒక్కొక్క రకమైన బాధ్యతను అప్పగించండి.

సత్యం కంప్యూటర్స్ వారు 108 ఎమర్జెన్సీ వాన్స్‌ను ఇచ్చారు.

( 108 వాన్స్‌ను గవర్నమెంట్ ఇచ్చింది అని ట్రెజరీ బెంచెస్ నుంచి వినవచ్చింది )

సత్యం కంప్యూటర్స్ వారు మంచి పని చేసారని ప్రెయిజ్ చేసాను కాని నేను ఇంకేమీ అనలేదు కదా.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

వారు ఒక మంచి పని చేసారని మెన్షన్ చేసానే కాని, ప్రభుత్వం చేయలేదని నేను అనలేదు. అటువంటి వారి యొక్క సహాయం తీసుకుని ఇంకా మిరాకిల్స్ చేయవచ్చు. ఆ విషయం చెప్పడానికే నేను ఎగ్జాంపుల్‌గా చెప్పాను. ఈచ్ వన్ రీచ్ వన్ అనే పద్ధతిలో వుండాలి. వారి దగ్గర నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తీసుకుని, ఎడ్యుకేష న్‌ను, ప్రత్యేకించి హైస్కూల్ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్దెన్ చేయడానికి ప్రయత్నించండి. హైస్కూల్ ఎడ్యుకేషన్‌ను గవ ర్నమెంట్ కంట్రోల్‌లో వుంచుకుని, దానిని స్ట్రెంగ్దెన్ చేయడానికి ప్రయత్నించండి. ఆ రకమైన ప్రయత్నాలు మీరు చేసినపుడు ఒక రకమైన హుషారు వుంటుంది.

హైస్కూల్ ఎడ్యుకేషన్‌లో మంచి ఫౌండేషన్ పడకపోతే, డ్రాపవుట్స్ ఎక్కువ అవుతాయి. 12 లక్షల మంది 10వ తరగతి పరీక్షకు వెళితే, ఇంటర్మీడియట్‌కు, డిగ్రీకి వచ్చేసరికి వారి శాతం 20 శాతానికి తగ్గిపో తోంది.

మ.12.50

పదిహేను లక్షల మంది ఒకటవ తరగతి నుంచి మొదలు పెడితే పదవ క్లాసు దగ్గరకు వచ్చేసరికి లక్షల మంది మధ్యలో డ్రాప్ అవుతున్నారు. ఈ డ్రాపవుట్స్‌కి కారణాలేమిటో అధ్యయనం చేయాలి. ఒక సమగ్రమైన విద్యా విధానం ఉండాలి. అన్నీ అధ్యయనం చేసి సమన్వయం చేసి ఒకే సారి అమలు చేయాలి. ఒకదాని తర్వాత ఒకటిగా చేస్తే, ఈ మధ్యలో కొన్ని వందల, వేల బ్యాచ్‌లు బయటకు పోయి చాలా ఇబ్బందులు పడతారు. యువత, చిన్న పిల్లలు ఎక్కువ ఉన్న ఇటువంటి దేశంలో, పేదరికం ఎక్కువ ఉన్న ఈ దేశంలో, ఎన్నో వనరులున్న ఈ దేశంలో కోట్ల కోట్ల కోటీశ్వరులున్నారు. వారినందరినీ ఇన్‌వాల్వ్ చేసి, దీనిని సాధించడానికి ఒక టార్గెట్ ఉండాలి. ఒక సమగ్రమైన ప్లానింగ్ ఉండాలి. ఒక యజ్ఞం చేయాలి. నాన్ పొలిటికల్‌గా ఉండాలి. ఇలాంటి మేధావుల సభలో డిస్కషన్ జరగాలి. అందరి సలహాలూ తీసుకోవాలి. అలాంటి విద్యావిధానాన్ని స్థాపించడానికి వాళ్ల స్కాలర్‌షిప్పులు గాని, వాళ్ల వెల్ఫేర్ స్కీమ్సు గాని, సమగ్రమైన విద్యా విధానంగా ఉండాలని సూచిస్తున్నాను. Thank you very much for giving me this wonderful opportunity.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, ప్రాథమిక విద్య, సాంఘిక సంక్షేమం రెండూ కలిపి మాట్లాడే అవ కాశం నాకు కల్పించినందుకు మొట్టమొదటిసారిగా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. విద్య, వైద్యం అనేవి పబ్లిక్ సెక్టారులో గాని, ప్రైవేటు సెక్టారులో గాని ఏదో ఒక సెక్టారులో ఉంటే బాగుంటుందని కొందరు మేధా వులు సూచించారు, మారిన పరిస్థితుల దృష్ట్యా. ఇప్పుడు ఈ ప్రైవేటు విద్య కోసం ప్రజలలో కొంచెం ఎక్కువ మోజు పెరిగి, అటు మొగ్గు చూపుతున్న విషయం మనకు తెలిసిందే. దానికి కారణాలు సవాలక్ష ఉంటాయి. ఎక్కువ క్వాలిఫైడ్ టీచర్సు ఉన్నప్పటికీ గవర్నమెంటు స్కూల్సుకు విద్యార్థులు పోవడం తగ్గుతోంది. దానికి కార ణాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు ఏం మాట్లాడినప్పటికీ ఉపాధ్యాయ ప్రతినిధులు కాచుక్కూర్చున్నారు, ఏం జరుగుతుందోనని. వాళ్లు ముందుగానే కొన్ని విత్‌డ్రా చేసుకున్నారు. పది శాతం స్కూల్సు క్లోజ్ చేశారని, ఎందుకు క్లోజ్ చేశారని చిన్నపాటి చర్చ కూడా జరిగింది.

( గౌ.డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

ఏది ఏమయినప్పటికీ, విద్య మీద ప్రజలకు అవగాహన బాగా పెరిగి, ఆరోగ్యం మీద కాస్త తగ్గిందేమో ననిపిస్తోంది. ఈ విద్య ద్వారా తమ దగ్గర బంధువులూ, వారూ ఉన్నత స్థాయిలో ఉన్నారు కాబట్టి, విద్య ద్వారా తమ బిడ్డలు ముందుకు వెడతారనే మోజులో ఉన్నారు. సామాన్యులు కూడా అప్పో సప్పో చేసి ప్రైవేటు స్కూల్సు వైపు మొగ్గు చూపిస్తున్నారు. కొఠారియా కమిషన్ కావచ్చు, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి రిపోర్టు కావచ్చు, వాటిని ఆధారం చేసుకుని కొన్ని కమిటీలు చేసిన సూచనలు కావచ్చు. విద్య రూపాంతరం చెంది, ఈ పరిణామాలలో ప్రైవేటు దిశలో వెడుతున్న నగ్నసత్యాన్ని మనం అంగీకరించాలి. ఇంకా ముందుకు పోతే, ఈ విద్య మీద ఎక్కువ ఖర్చు జరుగుతున్నది. వైద్యం మీద ఎక్కువ ఖర్చు పెడుతున్నాయి ప్రభుత్వాలు. ఈ బర్డెన్‌ను ఎట్లా తగ్గించు కోవాలా అని గత ప్రభుత్వాలు ఆలోచించాయి. ఇప్పుడు ప్రభుత్వం సామాన్యుడికి ఈ విద్యను తీసుకుపోవడం ఎలా, ఆర్థికంగా చేయూతనెలా ఇవ్వాలి, వారిని ఏ విధంగా తీర్చిదిద్దాలి, ఆర్థికంగా సహాయం చేయడంతో బాటు, వారికి మానసికంగా కూడా చేయాల్సిన కార్యక్రమాలు ఏమిటి? అక్కడ చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే ఇన్సూ రెన్సు స్కీమ్సు ఏమిటి? చదువుకుంటున్న విద్యార్థులకు ఏదైనా అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే వారి తల్లి దండ్రులకు ఊరట కలిగించే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం డా.వై.ఎస్. రాజశే ఖర రెడ్డి గారి నేతృత్వంలో కొన్ని పథకాలను తీసుకువచ్చింది. వాటిని మీ ముందు పెట్టే ప్రయత్నం చేస్తాను.

అధ్యక్షా, అన్నిటి కన్నా ముందు ఈ చదువు డబ్బుతో ముడిపడి వుంది. కేవలం బుర్ర పెంచుకోడా నికి పుస్తకాలు కావాలి. నోటు పుస్తకాలు కావాలి. ట్యూషన్ ఫీజులు కట్టాలి. హాస్టలు ఫీజులు కట్టాలి. బట్టలు కావాలి. ఎకామిడేషను కావాలి. ఇవన్నీ వుంటే చదువు సాగుతుంది. ఒక సామాన్యుడు తన కడుపు నింపు కుంటూ తన బిడ్డలకు చదువు చెప్పించుకోడానికి ఇవన్నీ సమకూర్చాలంటే చాలా ఖర్చు అవుతుంది. అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ముందుకు వచ్చి నేను ఉన్నాను అండగా అంది. మీ బిడ్డలకు చదువు చెప్పిస్తాం. ఫీజు కడతాం. బువ్వ పెడతాం. హాస్టలు ఎకామిడేషను ఇస్తాం అంటూ ముందుకు వచ్చిన ప్రభుత్వం డా.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు కూడా చేశారు. చెయ్య లేదని చెప్పడం లేదు. వారి శక్తి కొద్దీ చేశారు. కాని తక్కువగా చేశారు. ఎక్కడైతే అణచివేయబడ్డారో వారికి విద్యాబుద్ధులు నేర్పితే, వారు ఎక్కడ తిరగబడతారో అని తక్కువగా మెతుకులు విదిలించారని మనవి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం 2003-04లో రూ. 175.35 కోట్లు 2,76,880 మందికి ఖర్చు చేశారు. రాజ శేఖర రెడ్డి గారు వచ్చిన పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం రూ.232.30 కోట్లు ఈ సోషల్ వెల్ఫేర్ మెజర్స్ మీద విద్యార్థు లకు ఖర్చు చేసే ప్రయత్నం చేయడం జరిగింది. 3,46,475 మంది విద్యార్థులకు ఈ సౌకర్యాలు కల్పించారు. దీనిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి పేరు కూడా ఉంది. కేవలం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని చెప్పడం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.54 కోట్లు 2003-04 లో ఇస్తే, 2004-05లో రూ.84 కోట్ల 35 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇలా తీసుకుంటే, 2008-09లో రూ.1000 కోట్లు సోషల్ వెల్ఫేర్ మెజర్స్ ఫర్ ద స్టూడెంట్ కమ్యూనిటీకి మంజూరు చేయడం జరిగింది. ఈ వెయ్యి కోట్లు భోజన వసతి కావచ్చు, ఫీజులు కావచ్చు. ఫీజులు రూ.33,500 కోట్లు నుంచి రూ.44,500 కోట్లు చేసి, ఎకనామిక్ ఎలిజిబిలిటీ ఇన్‌కం సీలింగ్ లక్ష రూపా యలకు పెంచి, వాటికి రీయింబర్సుమెంటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి, జీవో రిలీజ్ చేసింది.

ఇకపోతే, ఈ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు తమ బిడ్డలు చదువుకునేటప్పుడు గ్రూప్ ఇన్సూరెన్సు తీసుకువచ్చి, హాస్టల్‌లో వాళ్ల పిల్లలకు ఏదైనా జరగరానిది జరిగితే, వారి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్సు క్లెయి మును ఇచ్చిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను.

అధ్యక్షా, నిన్న గంట ప్రిపేర్ అయి వస్తే ఐదు నిమిషాలే నాకు టైమిచ్చారు. ఈ రోజు విద్య, సోషల్ వెల్ఫేర్ కాబట్టి కాస్త ఎక్కువ టైమివ్వాలి.

హాస్టల్సు ఎన్ని పెట్టామో చూడాలి. బాయిస్ హాస్టల్స్, గరల్స్ హాస్టల్స్, డిసేబుల్డ్ ఎన్ని? బోర్డర్సు ఎంత మంది – ఇవన్నీ మీ ముందు పెట్టే ప్రయత్నం చేస్తాను అధ్యక్షా.

అక్కడ చదువుతున్న పిల్లలకు ఫ్రీ లాడ్జింగ్, ఫ్రీ బోర్డింగ్, ఫ్రీ టెక్స్ట్ బుక్స్, ఫ్రీ నోట్ బుక్స్, కాస్మొటిక్ ఛార్జెస్, డ్రెస్సింగ్ ఛార్జెస్, స్టిచింగ్ ఛార్జెస్ – ఇవన్నీ కూడా ప్రొవైడ్ చేసి, అక్కడ వాళ్లు ఇతరుల మధ్య ఏ విధంగానూ నామోషీ పడకుండా, తలెత్తుకుని స్కూలుకు వెళ్లే విధంగా అన్ని సౌకర్యాలూ ఈ ప్రభుత్వం కల్పించిందని మీ దృష్టికి తెస్తున్నాను. మెస్ ఛార్జీలు పెరిగితే, 40% పెంచి, రూ.412 ఉన్న దానిని రూ.535కు 9, 10 తరగతుల వారికి పెంచి, రూ.475 ఐదవ తరగతి నుంచి 7,8 తరగతుల వరకూ డైట్ ఛార్జీలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది.

మ .1.00

ఆన్‌లైన్ ద్వారా స్కాలర్‌షిప్స్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టి, నెలరోజుల్లోపు విద్యార్థులచే బ్యాంక్‌అకౌంట్ ఓపెన్ చేయించి, బ్యాంకుల ద్వారా స్కాలర్‌షిప్స్ ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం చేస్తోందని తెలియజేస్తున్నాను.

'మధ్యాహ్న భోజన పథకం' ద్వారా ఒకటి నుండి ఐదవ తరగతి పిల్లలకు రూ.500 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఆరు, ఏడు తరగతుల పిల్లలు 730 మండలాల్లో ఈ సంవత్సరం తీసుకోవడం జరిగింది. ఈ పథక విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,అందరికి భోజన వసతి కల్పించాలన్న ఉద్దేశ్యంతో, అక్టోబర్ 13వ తేదీ నుండి ఈ పథకాన్ని ప్రారభించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల, ఏ జిల్లాకి ఆ జిల్లాని ఎంకరేజ్ చేయడం వల్ల, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచడం వల్ల, నాన్ టీచింగ్ స్టాఫ్‌ని పెంచడం వల్ల, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే రిజల్ట్స్ ఎక్కువగా రావడం జరుగుతోంది. కడప జిల్లాలోని చిట్వేల్ హై స్కూల్‌కి నేను వెళ్లి చూశాను. ఆ ప్రాంతంలో ఉన్న ప్రైవేటు స్కూల్స్ పిల్లలు ప్రభుత్వ స్కూల్‌లో *చేరడం జరిగింది.* కొత్తగా చేరిన విద్యార్థులను అడిగితే ప్రైవేటు స్కూల్‌లో కంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదువు బాగా చెపుతున్నారని అన్నారు. విద్యలో ఆ జిల్లా రెండవ స్థానంలో ఉందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మా జిల్లా స్టేట్‌లో ఫస్ట్ ఉంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : గవర్నమెంట్ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నప్పుడు సరైన రిజల్ట్స్ రాలేదని ఉపాధ్యాయ ప్రతినిధులు చెపితే బాగుంటుంది. ఎక్కడైతే సక్రమమైన, న్యూట్రీషియస్ ఫుడ్, న్యూట్రీషియస్ ఫుడ్ ఇవ్వగల్గుతారో అక్కడ విద్యార్థుల బ్రెయిన్ బాగా పనిచేసి కంపటీషన్‌తో ముందుకు వెళతారని ప్రభుత్వం గుర్తించింది. మంత్రి గారు గుర్తించారు. విద్యార్థులకు న్యూట్రీషియస్ ఫుడ్ ఇచ్చే ప్రయత్నాలు బాగా జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. క్యాంపస్ సెలక్షన్స్‌లో మెరిటోరియస్ స్టూడెంట్స్‌ని తీసుకొంటున్నారు.

సాంఘీక సంక్షేమ హాస్టళ్ల నుండి వస్తున్న విద్యార్థులు కాంపటీషన్స్‌లో నెగ్గుకు రాలేకపోతున్నారు. దీనికి గల కారణాలను పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను. క్యాంపస్ సెలక్షన్స్‌లో నెగ్గుకు వచ్చే వసతులు కల్పించడానికి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మిడ్ డే మీల్స్‌కి రూ.5.50 కోట్లు ఖర్చు అవుతోంది. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి పిల్లలకు 120 గ్రాముల బియ్యం, 50 మంది పిల్లల లోపు ఉంటే, 3.50 వంట చేసే వారికి ఇవ్వడం జరుగుతోంది. అది మూడు నెలలకు ఒకసారి చొప్పున ఇస్తున్నారు. ప్రతి నెలా అడ్వాన్స్‌గా ఇచ్చి, దీన్ని పెంచగల్గితే మంచి తిండి కల్పించిన వారమౌతామని తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, గత 50 సంవత్సరాల నుండి ఎన్నో పార్టీలు ప్రభుత్వ పగ్గాలు చేపట్టాయి. చాలా అనుభవజ్ఞులైన వారు విద్యా మంత్రులుగా రావడం వల్ల, భారతదేశంలో ఉత్తమమైన ఆదర్శమైన విద్యా విధానం ఆంధ్రప్రదేశ్‌లో రూపొందిందని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషన్‌కి రెండు పర్పసెస్ ఉంటాయి. అవి ఒకటి ఇంటిగ్రేషన్ రెండు డెవలప్‌మెంట్. ఈ రెండూ చాలా ప్రధానమైనవి. దూరదృష్టి కల శ్రీ పి.వి.నర్సింహారావు గారు ఇక్కడ విద్యా శాఖ మంత్రిగా ఉండి, విద్యారంగంలో ఎన్నో సంస్కరణలను తీసుకు వచ్చారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యారంగాన్ని చాలా ముందుకు తీసుకువచ్చారు. ప్రభుత్వాలంటే కేవలం యంత్రాంగం ఒకటే కాదు. ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయ సంఘాలు కూడా కేవలం టి.ఎ. డి.ఎ.ల కోసం పోరాడకుండా, ఈ రాష్ట్రాభివృద్ధి కోసం పోరాడాలని మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో మంది సహకారంతో రాష్ట్రం యొక్క విద్యా విధానం రూపొందించబడుతోంది. కానీ దురదృష్టవశాత్తు నేను కౌన్సిల్‌లో ఉన్నప్పుడే ఇటువంటి విధానాలు చిన్నాభిన్నం చేయడానికి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకే ఈ మాట మాట్లాడాల్సి వస్తోంది.

ఎన్.సి.ఇ.ఆర్.టి. వారు ఈ మధ్య 30 రాష్ట్రాల్లో ప్రైమరి ఎడ్యుకేషన్ విషయమై సర్వే నిర్వహించారు. వారి సర్వే ప్రకారం మన రాష్ట్రం 23వ స్థానంలో ఉంది. ఈ విషయమై ఆలోచించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రైమరీ ఎడ్యుకేషన్ ఏ స్థాయికి వచ్చిందో ఒక సారి ఆలోచించాలి. విద్యా శాఖకు ఐదుగురు మంత్రులు ఉన్నారు. కానీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి మినిస్టర్ లేరు. పిల్లలు లేరు, టీచర్స్ లేరు. డబ్బు మాత్రం ఉంది. సర్వశిక్షా అభయాన్ పేరుతో నడుస్తోంది. దానికి మాత్రం మంత్రి ఉన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్‌కి ఒక మంత్రి, వెల్ఫేర్‌కి ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఈ స్థాయిలో ప్రైమరీ ఎడ్యుకేషన్ రావడంతో అందరం బాధపడాల్సిన విషయంగా తయారైంది. నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను. ఆయన కూడా చాలా బాధపడ్డారు. ఏమి చేయాలని నన్ను అడిగారు. హైస్కూల్ ఎడ్యుకేషన్ నుండి ప్రైమరి ఎడ్యుకేషన్‌ని సపరేట్ చేయాల్సిందిగా సూచించాను. ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రైమరీ ఎడ్యుకేషన్‌ని వేరు చేశారు. హై స్కూల్ ఎడ్యుకేషన్‌ని వేరు చేశారు. ప్రైమరీ ఎడ్యుకేషన్ నిమిత్తం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, ప్రైమరీ ఎడ్యుకేషన్‌ని స్ట్రెంథెన్ చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా చేయకపోతే, ప్రైమరీ ఎడ్యుకేషన్ కొలాప్స్ అయ్యే ప్రమాదం ఉంది. సమర్థులైన ఉపాధ్యాయులు మన దగ్గర ఉన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని డెవలప్ చేసుకొన్నాము. మానిటరింగ్ సెక్షన్ మాత్రం కొలాప్స్ అయింది. మానిటరింగ్ సెక్షన్ అంటే ఇన్స్‌పెక్షన్ కాదు. బ్యూరోక్రసీలో మానిటరింగ్ సెక్షన్ అంటే ఇన్స్‌పెక్షన్ సెక్షన్ అంటారు. కాలాలు మారాయి. టీచర్ ఎవాల్యుయేషన్ పైన అమెరికాలో లిటరేచర్ వచ్చింది. ఏవిధంగా టీచర్‌ని ఇవాల్యుయేట్ చేయాలన్న దానిపై ఎంతో విశ్లేషణ జరిగింది. దీనిని అధ్యయనం చేయకుండా, కేవలం పాత బ్యూరోక్రసీ పద్ధతిలో టీచర్స్‌ని తప్పు పట్టడమే చాలా గొప్పతనమని ఇన్స్‌పెక్షన్ అని అనుకొంటున్నాము. అది కాదని నేను మనవి చేస్తున్నాను.

ను.1.10

మానిటరింగ్ సెక్షన్ మీ వద్ద లేదు. రెండవ విషయం, డిస్ట్రిక్ట్సులోపలట ఒక డి.ఇ.ఓ. స్కూలు ఎడ్యుకేషన్, హైస్కూలు ఎడ్యుకేషన్ను, ప్రైమరీ ఎడ్యుకేషన్ నిర్వహించలేరు. కాబట్టి మరొక డిఇఓను ప్రైమరీ ఎడ్యుకేషన్ కొరకు నియమించినట్లైతే అతను దానిని నిర్వహించగలడు. ఇది కాకుండా లోకల్ బాడీస్ ఇతర రాష్ట్రాల లోపట ప్రైమర్ ఎడ్యుకేషన్ అభివృద్ధిలో చాలా ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. సపోర్టింగ్ ఎడ్యుకేషన్ లో లోకల్‌బాడీస్ పాత్ర మీకు కనబడటం లేదు. కాబట్టి మనం లోకల్ బాడీస్‌తో దీనిని సపోర్టింగ్‌గా మనం ఎసోసియేట్ చేస్తేనే మనం ప్రైమరీ ఎడ్యుకేషన్ను డెవెలప్ చేయడానికి అవకాశం వుంటుంది. ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి నేను మూడు ప్రపోజల్స్ మీ ముందు పెట్టాను.

ఇక సెకండరీ ఎడ్యుకేషన్ గురించి రెండు మూడు పాయింట్సు మీముందు పెడతాను. అధ్యక్షా, టీచర్సు సమస్యల గురించి చెప్పదలచుకోలేదు. టీచర్సులో నైరాశ్యం వుంది. దాని గురించి మా మిత్రులు మాట్లాడతారు. నేను విద్యా విధానం గురించి ఎక్కువ మాట్లాడ దలచుకున్నాను. చాలా మందికి విద్యా విధానం మీద చాలా దురభిప్రాయం వుందని తేలింది. ప్రోగ్రెస్‌ను డెవలెప్‌మెంటును వ్యతిరేకిస్తున్నామనే భావన మీకు వుంది. ఉపాధ్యాయులుగా మేం ఛేంజ్ కోరతాం . కాని పిల్లవాడిని తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకునే మేం ఇందులో అభివృద్ధికి ముందుకు పోతామని మనవి చేస్తున్నాను. అన్నింటికన్నా ప్రధానంగా మీరు పెట్టింది ఏమిటంటే ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారు. చాలా మందికి దురభిప్రాయం ఏముందంటే మేం అపోజ్ చేస్తున్నామని. మాకు ఇంటెన్షన్ తెలుగు భాషలోనే అంటే మాతృభాషలోనే విద్య బోధించాలని . కాని మార్కెటు యొక్క పరిస్థితుల దృష్ట్యా , దేశం యొక్క అవసరాల దృష్ట్యా మేం ఇంగ్లీషు మీడియాన్ని స్వాగతిస్తున్నామని మనవి చేస్తున్నాను. అయితే, స్వాగతం చెబుతూ ఒక కాషన్‌గా చేస్తున్నాను. మీరు ఒకసారి ఆలోచించండి. ఇంగ్లీష్ మీడియం కొరకు మీరు ఏమి ప్రిపేర్ అయ్యారు? టీచర్సు ప్రిపరేషన్ ఏవిధంగా వుంది? టెక్స్ట్ బుక్ ప్రిపరేషన్ ఏమిటి? అదే కాకుండా మీరు పిల్ల వాడిని ఏవిధంగా ప్రిపేర్ చేశారు? ఒకసారి మీరు టీచర్ ప్రిపరేషన్ చూసినట్లైతే , టీచర్ తెలుగు మీడియంలో చదువుకున్న వారు, 10 సంవత్సరాలు తెలుగు మీడియంలో పని చేసిన వారు. అకస్మాత్తుగా ఒకనాడు అతనిని తీసుకు వచ్చి 5 రోజులు అతనికి ట్రైనింగ్ ఇచ్చేసి ఇంగ్లీషులో చదువు చెప్పమంటే ఎలాగండీ? ఇంగ్లీషు మాట్లాడటం వేరు, ఇంగ్లీషులో చదువు చెప్పడం వేరని మీకు మనవి చేస్తున్నాను. దీనిని మీరు గుర్తించాలని కోరుతున్నాను. టీచర్సు ఇంగ్లీషులో మాట్లాడలేరా అని మీరడగవచ్చు. టీచింగ్ ఈజ్ డిఫరెంట్ అండ్ స్పీకింగ్ ఈజ్ డిఫరెంట్. నేను ఒక టీచరుగా ఈ విషయం చెబుతున్నాను.

అంతేగాకుండా, పిల్లవాడి యొక్క సరౌండిగ్సు యొక్క భాష టీచరుకు తెలిసి వుండాలి. ఇంతకు ముందే అడుగుతున్నారు, దొండకాయను ఇంగ్లీషులో ఏమంటారు? బెండకాయను ఏమంటారని? పిల్లవాని యొక్క పరిసరాలను గురించి మీరు ఆలోచించి వున్నట్లైతే బాగుంటుంది. ( 6 వ తరగతికి చెందిన పుస్తకాన్ని సభకు చూపుతూ,) మీరు ఈ పుస్తకాన్ని ఆరవ తరగతికి పెట్టారు. సిబిఎస్ సిలబస్‌కు ఈ పుస్తకం పెట్టారు. నేను ఎక్కడకు వెళ్లినా ఎమ్మెల్సీగా ప్రవర్తించను. కాబట్టి నేను క్లాసులో టీచరుగా కూర్చుని చూశాను. నేను మేథమెటిక్స్ క్లాసులో కూర్చున్నాను. క్లాసులో టీచరు చదువు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాడు. సక్సెసర్, సక్సెసర్ అంటున్నాడు. స్పెడిసె సర్, స్పెడి సెసర్ అంటున్నాడు. నాకు అర్థమైపోయింది. చాలా తికమక పడుతున్నాడు. అప్పుడు నేను అన్నాను. పుస్తకం అక్కడ పెట్టవయ్యా అన్నాను. అప్పుడు పుస్తకం అక్కడ

పెట్టేసి, నేనొక చాక్‌పీస్ తీసుకుని పిల్లవాడిని అడిగాను. ఆరు తర్వాత ఏ సంఖ్య వస్తుందిరా అని అడిగాను. అతను ఏడు సంఖ్య వస్తుందని చెప్పాడు. మరి ఆరుకన్నా ముందు ఏ సంఖ్య వస్తుందిరా అన్నాను. 5 అని అన్నాడు. ఇది అయిన తర్వాత నేను అన్నాను దిస్ బాయ్ ఈజ్ నెక్స్ట్ టు హిం అని చెప్పాను. అంటే నెక్స్ట్ అనే పదాన్ని కాంక్రీట్‌గా యూస్ చేశాను. దిస్ బాయ్ ఈజ్ బిఫోర్ యు అని చెప్పాను. ఈ రెండూ చెప్పిన తర్వాత, అప్పుడు నేను ఏమన్నానంటే వాటీజ్ నెక్స్ట్ టు 6 అన్నాను. అతను 7 అన్నాడు. అంటే టెక్స్ట్ బుక్ ప్రిపరేషన్ అంత బాగా వుండాలి. పిల్లవాడిని ఫిక్షన్‌ను దృష్టిలో పెట్టుకుని మీరు టెక్స్ట్ బుక్‌ని ప్రిపేర్ చేయాలి. మేం ఇంగ్లీష్ మీడియానికి వ్యతిరేకం కాదు. ఒక సంవత్సరానికి మీరు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెడతాం అంటున్నారు. మీరు మీ ఆలోచన ప్రకారం యాజిటీజ్ సిబిఎస్ సిలబస్‌ను తీసుకు వచ్చి ఇక్కడ పెట్టారు. ఆ టెక్స్ట్ బుక్‌ను తీసుకు వచ్చి ఇక్కడ పెట్టారు. మీరు పిల్ల వాని యొక్క బ్యాక్ గ్రౌండ్ ఎలా వున్నదో చూడకుండా ఇతర భాషల్లో టెక్స్ట్ బుక్ తీసుకువచ్చి ఇక్కడ పెట్టారు. ఇతర దేశాలలో టెక్సట్ బుక్సు గురించి ఎంత బాధ పడతారో చూడండి. పిల్లవాడు ఎంత బాధ పడతాడో మీరు చూడండి. మూడు దేశాలకు చెందిన మూడు రకాల టెక్స్ట్ బుక్స్ ,చూడటం జరిగింది. మూడు రకాల కాన్సెప్ట్ వుంది. చైనాకు వెళ్లి నేను చూశాను. ఒకటి కాన్సెప్ట్ ఏమిటి? అది ఏ విధంగా స్టూడెంట్‌కు చెబుతున్నారు? టీచరుకు సంబంధించి టెక్స్ట్ బుక్ వేరు. థర్డ్ రెఫరెన్సు బుక్స్ వేరు. ఇతర దేశాలలో ఏం జరుగుతున్నది? మన వద్ద చదువు ఏ స్థాయికి తీసుకు వచ్చారు? పిల్లవాడికి అర్థం కాకుండా మనం ఏం చేయిస్తున్నాం అంటే బట్టీ పట్టిస్తున్నాం . ఈ బట్టీ పట్టించడం మూలంగా ఏం జరుగుతుందంటే, వెనుకట చదువు అంటే ఇన్ఫర్మేషనే.

మీరు ఈ నాడు కార్పొరేట్ రంగం, కార్పొరేట్ రంగం అని అంటున్నారు. ఈ కార్పొరేట్ రంగంలో ఏందొరుకుతుంది? ఇన్ఫర్మేషన్ మాత్రమే దొరుకుతుంది. ఈ నాడు 6 మూళ్ల 18 చెప్పడం ప్రధానం కాదు. 17 ఎందుకు కాదు, 15 ఎందుకు కాదు అని లాజిక్ చెప్పిన వాడే టీచర్ అయిపోయాడు అని మనవి చేస్తున్నాను. లాజికల్ అప్రోచ్‌మెంట్ ఈజ్ ఇంపార్టెంట్. అలా అయినప్పుడు , పిల్లవాడి గ్రాహ్య శక్తికి ఇంపార్టెన్సు ఇస్తున్నప్పుడు ఇంగ్లీష్ మీడియంలో చెప్పండి గాని, దాని యొక్క డెసిషన్‌ని దృష్టిలో పెట్టుకుని మీరు తయారు చేయండని చెప్పాను. కాబట్టి టెక్స్ట్ బుక్ ప్రిపరేషన్ సరిగా లేదన్నది ఒకటి.

ఇక టీచర్సు ప్రిపరేషన్ దగ్గరకు వస్తాను. ఒకసారి ఆలోచించండి. టీచర్ ఇంగ్లీష్ మాట్లాడటం అవసరం . కాని టీచరు చెప్పడానికి వస్తే, పిల్లవాని యొక్క స్థాయికి వచ్చి ఆ పదాలను ఉపయోగిస్తూ టీచరు చెప్పాలి.

ఒక చిన్న ఉదాహరణ మీకు చెబుతాను. 24 నుంచి 8 తీసి వేస్తే ఏమౌతుంది? బాగానే వుంది. ఇదే ఇంగ్లీష్‌లో చెప్పేప్పుడు సబ్‌ట్రాక్ట్ 8 ఫ్రం 24 అంటారు. అంటే ఇంగ్లీష్ యొక్క స్ట్రక్చర్ వేరు, తెలుగు యొక్క స్ట్రక్చర్ వేరు. ఇంత ప్రిపరేషన్ మీద మీరు అధ్యయనం చేయకుండా కేవలం ఒక జీవో తీసి, పెట్టండిరా అంటే , మీరు ఎవరి మీద ప్రయోగం చేస్తున్నారు? నిన్నటి వరకూ ఇంగ్లీష్ మీడియం చూడని పిల్లవాడిని, నిన్నటి వరకూ ఎబిసిడిలు రాని పిల్లవాడిని తీసుకు వచ్చి ఈ విధంగా చేయడం సరికాదు. ఇంగ్లీషు మీద మోజున్న మాట వాస్తవం . ఎందుకంటే భాష మీద మోజు కాదు. ప్రజలలో దరిద్రాన్ని పోగొట్టుకోవాలనే భావన ప్రజలలో ఏర్పడింది. దానిని ఎవరూ గుర్తించడం లేదు. నా పిల్లవాడు ఐఎఎస్ కావాలని అనుకుంటారు. కొంత మందికి ఇంగ్లీషు వచ్చింది కాబట్టి ఐఏఎస్ అయ్యారు. కాబట్టి తల్లిదండ్రులు అతని కొడుకుకు అలా వచ్చింది కాబట్టి నా కొడుకు కూడా అలాగే కావాలని అనుకుంటున్నారు. దరిద్రం పోగొట్టుకోవాలని అనుకుంటున్నారు. కాని

ఐఏఎస్ కావాలంటే దానికి కల్చరల్ బ్యాక్ గ్రౌండ్ వుండాలి. దానిని చూడటం లేదు. కేవలం ఇంగ్లీష్ మీడియం వల్ల వచ్చింది అనుకుంటున్నారు. అలాంటి చోట మీరు ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారు. ఆ విధంగా మొదలు పెడితే పిల్లలు తెల్లబోతున్నారు. వారికి అర్థం కావడం లేదు. చివరకు ఎక్కడకు దారితీస్తుందంటే, మీరు డెవెలప్‌మెంట్ ఏదైతే వుందో అది డిస్ ఇంటిగ్రేషన్‌కు దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. మీరు చదువు ఇంటిగ్రేషన్‌కు దారి తీస్తుందని అనుకుంటున్నారు. కాని అలా కాదు. డిసింటిగ్రేషన్‌కు దారి తీస్తుంది. కాబట్టి మేం ఇంగ్లీష్ మీడియానికి వ్యతిరేకం కాదు. పిల్లవాడికి అర్థం కావడం లేదని మేం అంటున్నాము. మేం అక్కడ కూర్చోవాలని కుతూహలం లేదు. మేం అటువైపు కూర్చోవాలని అనుకోవడం లేదు. మంత్రులు కావాలనుకోవడం లేదు. పిల్లవాడికి చదువు రావాలని మాత్రమే మాకు కుతూహలం వుందని మనవి చేస్తున్నాను. అందుకోసం చాలా సవినయంగా మనవి చేస్తున్నాను, ఎస్‌సి, ఎస్‌టిల పిల్లల ఘోష చూస్తుంటే చాలా బాధ కలుగుతోంది.

ఇంకా చదువు చూస్తుంటే, మాథమెటిక్సు, సైన్సు ప్రతిని చూస్తుంటే ఈ నాడు ప్రోగ్రెస్ అంటే , మాథమెటిక్సు , సైన్సులో వుంది. స్కూల్సులో ల్యాబ్స్ లేవు. ల్యాబ్స్ సంగతి పోనీయండి, స్కూల్సులో టాయిలెట్సు లేవు. ఇన్‌ఫ్రాక్ట్‌స్ట్రక్చర్ గురించి నేను ప్రస్తావించ దలచుకోలేదు. ఆడపిల్లలు బడికి వస్తారంటే వారికి ఏమికావాలో మీరు ఆలోచించడం లేదు. దీని వల్ల వారి డ్రాపౌట్స్ చాలా ఎక్కువ అవుతున్నాయి.

చివరకు వరంగల్ జిల్లా గురించి చెబుతాను. మా వరంగల్ జిల్లాలో అన్నిచోట్ల కన్నా ఎక్కువ ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. 900 ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. గవర్నమెంట్ స్కూల్సులో ఎక్కడకు వెళ్లినా గాని పిల్లలందరూ బెంచెస్ మీద కూర్చుంటారు. కాని ఇక్కడ ఆశ్రమ పాఠశాలల్లో పిల్లలను కింద కూర్చోపెడతారు. ఏమిటని అడిగితే, ఇది ఆశ్రమ స్కూలు అని చెబుతారు.

ము.1.20

అంటే ఆశ్రమ స్కూలువాళ్లు బెంచీల మీద కూర్చునే అధికారం లేదా? అని అడుగుతున్నాను. మనం పిల్లవాడిని ఇంటిగ్రేషన్ కోసం తీసుకొస్తున్నామా? లేకపోతే పిల్లవాని మీద ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ డెవలప్‌చేసేదాని కోసం తీసుకొస్తున్నామా? ఒక వైపున పరిస్థితి ఇలా ఉంటే, రెండవ వైపు మీరు ఏమి చేస్తున్నారంటే, ఏ రాష్ట్రంలో లేనివిధంగా శ్రీ పి.వి.నరసింహారావుగారు చేసిన పని ఏదైతే ఉందో, దానిని కాకుండా చేస్తున్నారు. పి.వి.నరసింహారావుగారు చాలా దూర దృష్టితో రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టడం ద్వారా గత 50 సంవత్సరాలలో, అద్భుతమైన రిజల్ట్స్ తీసుకువచ్చారు. గత సంవత్సరం, ఒక ఎస్సీ స్కూల్ యొక్క రిజల్ట్స్ చూస్తే, 16 మంది ఐ.ఐ.టికి సెలక్ట్ అయ్యారు. అంటే, పిల్లవానికి మంచి వాతావరణంలో చదువు చెప్పిస్తే, వానికి అర్థమవుతుంది, ఆ పిల్లవానిని తీసుకుపోయి, మీరు కార్పొరేట్ రంగానికి పంపించారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః క్లోజ్ చేయండి.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, సభకు వినాలని లేకుంటే, మాట్లాడాలనే కుతూహలం నాకు లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః బాగుంది, మాట్లాడండి.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, ఎందు కోసం అంటే మీరందరు దీనిని గుర్తించాలి. కార్పొరేట్ రంగానికి మీరు అప్ప చెప్పారు. ఒక్కొక్క పిల్లవాని పైన దాదాపు రూ.40 వేలు ఖర్చుపెడుతున్నారు. అదే డబ్బును ప్రభుత్వ యాజమాన్యం మీద ఖర్చుపెడితే, చక్కటి స్టూడెంట్ తయారవుతాడు. ఈ పిల్లవానిని కార్పొరేట్ రంగానికి పంపిస్తే, ఏమవుతుందంటే, పిల్లవానికి ఉన్న సహజమైన సామాజిక స్పృహపోయి, అతను ఆ శ్రీమంతుల పిల్లలను చూస్తాడు. అదే, కల్చర్ అబ్బుతుందని మీకు మనవిచేస్తున్నాను. కనీసం, నాకు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో నైనాగాని, స్పృహగల స్ఫూర్తి కలిగిన మనుషులు కనిపించలేదు. కార్పొరేట్ రంగానికి మనం పంపించడం వలన, రేపటి నుంచి ఏమి జరుగుతుందంటే, మీ పిల్లలకు ఎలైట్ కల్చర్ వచ్చేస్తుంది. దేశంలో సోషలిజము, ఈక్వాలిటీ గురించి మాట్లాడే ఒక్క విద్యార్థి కూడా కనబడకపోవచ్చునని మీకు మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇక కాలేజీల గురించి చెపుతాను. యూనివర్శిటీలు మీరు పెంచుతున్నారు, సంతోషం. చాలా యూనివర్శిటీలు పెంచండి. పెంచినా గాని, యూనివర్శిటీ యొక్క ప్రధానమైన ఉద్దేశం ఏమిటంటే, రిసర్చ్, అది ప్రైమరీ స్కూల్ కాదు. అక్కడ టీచింగ్ కాదు ప్రధానం. అక్కడ అన్నింటికంటే ప్రధానమైనది ఏమిటంటే, Research is more important. ఎంత ఫండ్స్ ఇస్తున్నాం, ఎంత ఫండ్స్ ఇవ్వగలుగుతామోనని ఆలోచిస్తున్నాం. మీరు జిల్లాకొక రిసర్చ్ పెట్టండి. కాని, రిసర్చ్‌కి తగినట్లుగా ఫండ్స్ ఇస్తున్నమా? లేదా? ఆలోచించాలి. డబ్బులు కేటాయించడం ప్రధానం కాదు, ఆ డబ్బుకు తగిన ఫలితాలు ఏమి ఉన్నాయో ఒక్కసారి చూసుకోండి. దానిమీద ఎకౌంటింగ్ చూసుకోండి. Accountability is more important. ఈనాడు కేవలం, ఎన్నికల ప్రచారం కోసమై మనం, స్కూల్స్ పెట్టుకొని, ఇది చేశాం, అది చేశాం అని చెపుతున్నారు. కాని, దేశం యొక్క అభివృద్ధి ఏమి జరిగిందనేది చాలా ప్రధానం.

మనం చైనాను చూసినట్లయితే, చైనాలో, వాళ్ల క్యాపిటల్ అంటే, హ్యూమన్ క్యాపిటలే ఆ దేశానికి క్యాపిటల్ అయిపోయింది. మన దేశం కూడా అలా కావాలంటే, మీరు సదుద్దేశంతో ఖర్చుపెట్టిన ప్రతి పైసా కూడా అది ఇన్‌వెస్ట్‌మెంట్‌గా గుర్తించండి. దానికి ఎకౌంటబిలిటీ ఎంత ఉందో చూసుకోండి. ఆ ఎకౌంటబిలిటీ లేకుండా, మన యూనివర్శిటీలపైన, డబ్బు ఖర్చుపెడితే ఏమి లాభం జరుగుతుంది. రిసర్చ్ రోజురోజుకు దిగజారి పోతున్నది. రిసర్చ్ చివరికి ఎక్కడికి వచ్చిందయ్యా అంటే, యష్పాల్ కపూర్ లాంటి వారు, మొన్ననే వ్యాసం రాసారు. అంటే ఈ దేశంలో బహుశా, వచ్చే పదేళ్లలో రిసర్చ్ కనబడదని వారు అన్నారు. ఈనాడు ఉన్న యావరేజ్ వయస్సు 85 సంవత్సరాలు. అదే చైనాలోపల, రిసర్చ్ ముప్పయ్యైదు నలభై సంవత్సరాల క్రింద ఉన్నది. ఆ దేశంలో ఉండే రిసర్చ్ ఏమిటి? మన దేశంలో ఉండే రిసర్చ్ ఏమిటి? కేవలం యూనివర్శిటీలను పెట్టినంత మాత్రాన రిసర్చ్ పెరగదు. దానికిచ్చేటువంటి డబ్బు ఎంత కేటాయిస్తున్నాం? ఆ డబ్బును యూనివర్శిటీల వైస్-చాన్సిలర్స్ ఏవిధంగా ఉపయోగిస్తున్నారు? దాని ఎకౌంటబిలిటీ ఎంత? వీటన్నింటి మీద కూడా మీరు ఆలోచన చేసి, సరియైన విద్యా విధానాన్ని రూపొందించవలసిఉందని మనవిచేస్తున్నాను.

అన్నింటికన్నా ప్రధానమైన ప్రైమరీ ఎడ్యుకేషన్ను కాపాడండి. టీచర్ల సమస్యలను సభ్యులు కావాలని ప్రస్తావించలేదు. మేము కేవలం ఉపాధ్యాయులం, ఉపాధ్యాయుల ప్రతినిధులుగా, మాకు ఉపాధ్యాయుల సమస్యలు ఎంత ప్రధానమో, ప్రజల యొక్క విద్యాబుద్ధులు కూడా అంతే ప్రధానం. దాని కోసం మేము

మాట్లాడితే, మమ్ములను గురించి, వీళ్లు ఎప్పుడూ టీచర్ల సమస్యలు, టీచర్ల సమస్యలని మాట్లాడతారని మీరు అంచనా వేయకండి. మీ అంత దేశభక్తి లేకపోయినా, మేము కూడా దేశ భక్తులను ఉత్పత్తి చేసే వర్గం నుండి వచ్చామని చెపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్: అధ్యక్షా, ఈరోజు సమాజం రెండు మార్గాలలో పయనిస్తుంది. ఒకటి ప్రభుత్వ విద్యనా? లేక కార్పొరేట్ విద్యనా? చాలా మంది కార్పొరేట్ విద్య వైపు మొగ్గుచూపుతున్నారు. అక్కడ ఏదో మంచి విద్య దొరుకుతుందని, మా వాడికి చిన్నప్పటినుంచి ఇంగ్లీషులో పాఠాలు బోధిస్తున్నారని, ఇంగ్లీషు నేర్పిస్తున్నామని, కష్టమో..నష్టమో...ఇబ్బందో..ఏదైతేనేమి..నానా అవస్థలుపడి, ఆర్థికంగా దారిద్ర్యంలో ఉన్నప్పటికీకూడా, కార్పొరేట్ విద్యవైపు మొగ్గుచూపించే ఈ పరిస్థితులలో, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం కార్పొరేట్ విద్యకు సరిసమానమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో, కృషిచేస్తున్నారని, ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను, మనమందరం అభినందించాల్సిన అవసరం ఉందని నే ను మనవిచేస్తున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే, ఈ కార్పొరేట్ విద్య ఎందుకు ఏర్పడింది? ఈ విద్యను అమ్ముకునేటువంటి శాలలు ఎందుకు ఏర్పడినవి? అనంటే, ఇది ఈరోజు చెప్పిన, ఈరోజు వచ్చినటువంటి విషయం కాదు. నేను ఈ సందర్భంగా సభకు అతి ప్రాచీనమైన ఒక విషయాన్ని నేను మనవిచేయదలచుకున్నాను. వేదవ్యాసుడు రాసినటువింటి సంస్కృత మహాభారతంలో, అరణ్యా పర్వంలో నుంచి ఒక శ్లోకాన్ని నేను ఇక్కడ ఉటంకించిదలచాను. అది ఏమిటీ అంటే, " అట్ట సూలా జనపద శివ సూలా చతుష్పద ప్రమదా కేశ సూలిన్య భవంతి కలది యుగే... కలియుగం ఎట్లా ఉంటుందని శ్రీ కృష్ణ పరమాత్ముని ధర్మరాజు అడిగితే.. కలియుగం ఎప్పుడు వచ్చింది అని అనుకోవాలి బావా.. అని ప్రశ్నిస్తే, అట్ట సూలా జనపద – అట్టా బాయిల్డ్ – బాయిల్డ్ రైస్, జనపద పద – జన వాసాలలో అన్నాన్ని అమ్మేటటువంటి శాలలు ఏర్పడినప్పుడు అనుకో బావా...కలియుగం వచ్చిదని, – అట్ట సూలా జనపద శివ సూలా చతుష్పద – విద్యను అమ్మేటటువంటి శాలలు ఏర్పడినప్పుడు అనుకో కలియుగం వచ్చిందని. ప్రమదా కేశ సూలిన్య – ప్రమదలు మానాన్ని అమ్ముకునే హీనపరిస్థితిలోకి దిగజారినప్పుడు అప్పుడు అనుకో బావా... కలియుగం వచ్చిందని, భవంతి కలది యుగే – కలియుగం అప్పుడు వచ్చింది అనుకో బావా అన్నాడు. మరి అది వచ్చిందని ఇబ్బంది పడడం కాదు, దానిని తొలగించడం కోసం ప్రభుత్వం ఏమేమి చేస్తోంది అనే విషయాలు, మనం ప్రధానంగా చర్చించుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, కార్పొరేట్ విద్యకు సమానంగా, మన ప్రభుత్వం కూడా విద్యను అందించాలనే, చాలా తీవ్రమైన ప్రయత్నం కొనసాగిస్తున్నారు. ఈరోజు ఇంగ్లీషు విద్య అనేది అవసరం. ఇంగ్లీషు బోధిస్తున్నారనే ఆతృతతో, శ్రద్దాసక్తులతో, చాలామంది, తమ పిల్లలు ఇంగ్లీషు విద్య వైపు పంపించే పయత్నం చేస్తున్న ఈ కాలంలో, దాదాపు 6,500 పాఠశాలలను ఈ రాష్ట్రంలో ఇంగ్లీషు విద్యను బోధించడం కోసం గుర్తించి, ప్రభుత్వం వాటిని భౌగోళిక పరిస్థితులకు అనుకూలంగా, ఏఏ జిల్లాలలో ఎన్ని ఉండాలనే నియమాన్ని విధించింది. కచ్చితంగా, బడుగు, బలహీన, పేద, మైనారిటీల ప్రజలు కూడా ఇంగ్లీషు పాఠశాలలలో విద్యను అభ్యసించే అవకాశం కల్పించిన ప్రభుత్వం, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వమని నేను మీకు మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా, దాదాపు, ఈ రాష్ట్రంలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల సంఖ్య, స్త్రీ, పురుషులతో కలిపి ఒక కోటి 30 లక్షల 5 వేల మంది ఉన్నారు. ఈరోజు మనం ఒక కోటి 30 లక్షల 5 వేల మందికి విద్యను అందిస్తున్నాము. వీళ్లల్లో 2 లక్షల 52 వేల 936 మంది మాత్రమే టీచర్లున్నారు. దయచేసి, ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి ఒక చిన్న విజ్ఞప్తి చేస్తున్నాను, ఏమిటంటే, ఒక్కొక్క క్లాస్‌లో 60 మంది మాత్రమే ఉండవలసిన చోట, ఈరోజు 80 నుంచి దాదాపు 130 మంది వరకు ఉండే పరిస్థితులేర్పడినాయి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః హుస్సేన్ గారు రేపు సెషన్ ఉంటుంది, మిగిలినది రేపు కంటిన్యూ చేయండి.

శ్రీ షేక్ హుస్సేన్ః ఓ.కే సార్.

DEPUTY CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House then adjourned at 1.30 p.m. to meet again at 4.30 p.m. on Thursday, 28th August, 2008)

సా.4.30

( సభ సా.4.30ని.లకు తిరిగి సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**ప్రభుత్వ బిల్లులు**

MR.CHAIRMAN: Now, the Minister will move L.C.Bill No. 1 of 2008.

అ) 2008, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

SRI R.CHENGA REDDY(MINISTER FOR LAW AND COURTS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Advocates’ Clerks’ Welfare Fund (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Advocates’ Clerks’ (Amendment) Bill, 2008, be taken into consideration.

(PAUSE)

MR.CHAIRMAN: Motion moved.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ల గుమాస్తాల సంక్షేమ నిధి చట్టం 1992లో వచ్చింది. దానికి సవరణ తీసుకురావడం ద్వారా ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2008 అని చెపుతారు. ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ల కమీషన్ చట్టములో 65 సంవత్సరాలకు బదులుగా 45 సంవత్సరాలు అని ఇక్కడ ప్రపోజ్ చేయడం జరుగుతోంది. అది 15 (1) మరియు 16 (1) పరిచ్ఛేదం క్రింద తీర్మానం చేయడం జరిగింది. దీన్ని సవరించాలని ఆంధ్ర ప్రదేశ్

అడ్వకేట్ల గుమాస్తాల సంక్షేమ నిధి కార్యదర్శి అభ్యర్థించడం జరిగింది. కమిటీచే గుర్తించబడిన ఏదేని అడ్వకేట్ల గుమాస్తాల సంఘములోని సభ్యుడుగా ఉంటూ, రాష్ట్రములో గుర్తించబడిన ప్రతి అడ్వకేట్ల గుమాస్తా నిధి సభ్యుడుగా చేరడానికి, కమిటీకి దరఖాస్తు చేసుకోడానికి నిర్దిష్టపరిచిన వయస్సును 65 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలకు తగ్గించాలని, అందుకొరకు ఈ చట్టం తీసుకువచ్చాము. రెండవది, కమిటీ సభ్యులు ఉద్యోగ విరమణ ప్రయోజనాలను పొందడానికి వీలుగా ఈ చట్టం యొక్క పరిచ్ఛేదము 16(1) క్రింద మినహాయింపులను చేర్చాలని ప్రతిపాదించడం జరిగింది. 15(1), 16(1)ని సవరణ తీసుకురావడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ల గుమాస్తాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సవరణలు తీసుకురావడం జరుగుతోంది. ఇందులో పెద్ద ఇబ్బందేమీ లేదు. ప్రస్తుత సమాజంలో జూనియర్ అడ్వకేట్స్ ఏ విధంగా నివశిస్తున్నారన్నది మనందరికి తెలుసు. అక్కడ ఉన్న గుమాస్తాల పరిస్థితి మరీ దీనంగా ఉన్నందువల్ల, ఈ చట్టానికి సవరణ తీసుకురావడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. A.P. Advocates' Clerks" Welfare Fund Act 1992లో వచ్చింది. It is for the benefit of Advocates Clerks. At present there are 3200 మెంబర్స్ ఉన్నారు. వీటికి source of income Admission Fee by కోర్టు వకాలత్‌లో వారికి వస్తుంది. గవర్నమెంట్ గ్రాంట్ కూడా ఇస్తుంది. ఇందులో డెత్ బెనిఫిట్ మొదట్లో పెట్టినప్పుడు, రూ.15000ల నుండి ఇప్పుడు లక్షా 50వేల వరకు పెంచడం జరిగింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.500 నుండి 3000 వేల వరకు పెంచడం జరిగింది. Financial Assistance అవసరమైనప్పుడు ఈ కమిటి రూ.30,000లు సహాయం చేయడం జరుగుతోంది. ఇంతవరకు రూ. 3,27,42,000 లు 397 కుటుంబాలకు బెనిఫిట్ అయింది. ఈ రిటైర్‌మెంట్ బెనిఫిట్ కూడా రూ. 29,17,139లతో 140 మంది అడ్వకేట్స్, 503 మంది అడ్వకేట్ క్లార్క్స్ లబ్ది పొందడం జరిగింది. 2400 నుండి క్రీమియేషన్ బెనిఫిట్ క్రింద రూ. 24,25,600లను 150 కుటుంబాలకు ఇవ్వడం జరిగింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, తొందరగా బిల్స్ పాస్ చేసుకొందామనే ఉద్దేశ్యంతో వచ్చాము. ఈ ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ల కమీషన్ చట్టములో 65 సంవత్సరాలకు బదులుగా 45 సంవత్సరాలు ఎందుకు వయస్సుని తగ్గించారో చెప్పమనండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, 65 సంవత్సరాలు ఉండడం వల్ల రిటైర్ కాబడిన ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు ఈ వెల్ఫేర్ ఫండ్ మెంబర్‌గా సౌకర్యం పొందడానికి వీలౌతోంది. గుమాస్తాలకు ఈ సదుపాయం రావడం లేదు. ఈ గుమాస్తాలకు ఈ సవరణ చేయాల్సిన అవసరం వచ్చింది. ఈ బిల్‌ని పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను. సబ్ సెక్షన్ 16 of the Principal Act లో మెంబర్‌కి 30 సంవత్సరాల సర్వీస్ ఉంటే ,పది సంవత్సరాలు కమిటిలో మెంబర్‌గా ఉంటే, వారికి ఈ డెత్ బెనిఫిట్‌లో 50 శాతం వస్తుంది. ఇది అడ్వాంటేజ్‌గా ఉంటుంది. కాబట్టి, దీనిని గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎక్కువ మంది పేద వారు, నిజాయితీగా పనిచేసే వారు, చాలా మంది ఈ గుమాస్తాలుగా ఉన్నారు. వారు గుమాస్తాలుగానే రిటైర్ అవుతున్నారు. ఇటువంటి వారికి సహాయం చేయడంకోసం ఎంత ఇచ్చినా న్యాయంగానే ఉంటుంది. ఈ బిల్ ప్రవేశపెట్టినందుకు మంత్రి గార్ని అభినందిస్తున్నాను.

సా. 4.40

శ్రీ బి. చెంగల్రాయుడు: అధ్యక్షా, శ్రీ ఆర్. చెంగా రెడ్డి గారు మన శాసన మండలిలో మొట్టమొదట ఇక్కడ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుని తదుపరి శాసన సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టబోతున్నారు. This is the first time. ఈ సభను పునరుద్ధరించబడిన తరువాత మొట్ట మొదటి బిల్లు Advocates' Clerks' Welfare Fund. Double 's వచ్చాయి ఇందులో. దాదాపు ఈ సభలో ఇరవై మంది అడ్వకేట్స్ వున్నారు. అంటే 20% ఇక్కడ అడ్వకేట్స్ వున్నారు. Now, non-practicing నాతో కూడా కలిసి, నాకు కుడి వైపున, ఎడమ వైపున, ముందు వైపున, వెనుక వైపున, మీతో కూడా కలిపి అందరూ అడ్వకేట్స్ అవుతారు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, అడ్వకేట్ చేసే పనికి, క్లర్క్ చేసే పనికి చాలా వ్యత్యాసం వుంది. అది మీకు కూడా తెలుసు మాకంటే కూడా. We prepare the case to present before the Judge. Whereas మిగితా పనినంత క్లర్క్ చేస్తుంటారు. ప్రతి ఒక్కటి, ఎప్పుడు రావాలి, ఎవరిని పిలిపించాలి, ఏ కేసు ఎప్పుడు hearingకు వస్తుంది అనే విషయాలన్ని క్లర్క్ చూస్తుంటాడు.

మిస్టర్ ఛైర్మన్: క్రొత్త అడ్వకేట్ కన్న పాత ప్లీడరు చాలా అనుభవజ్ఞుడు అని సామెత వుంది.

శ్రీ బి. చెంగల్రాయుడు: అవును సార్. " ప్లీడర్ గారి పాత గుమాస్తా క్రొత్త అడ్వకేట్ కన్న అనుభవజ్ఞుడు'' అనే నానుడి వుంది. అలాంటి క్లర్క్‌లు తేది.16.06.08న ఒక రిక్విజిషన్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు మంత్రివర్యులకు ఇస్తే, దానికి వెంటనే స్పందించి, సెక్షన్ 15 (1), సెక్షన్ 16(1) లను మాడిఫై చేస్తూ, పది సంవత్సరాలు వెల్ఫేర్ ఫండ్ తీసుకున్నటువంటి అనుభవం, ముప్పై సంవత్సరాల అనుభవం వున్న వాళ్లకు అందులో అవకాశం కల్పించడం, ఆ Death Relief Fundను 50% మేర వ్యక్తి బ్రతికున్నప్పుడే రీ ఫండ్ తీసుకునే అవకాశం, సాధారణంగా చనిపోయిన తరువాత వారి బిడ్డలకో, వారసులకో వెళ్లే బదులు ఆయన బ్రతికుండగానే 50% ఫండ్ వెనక్కు తీసుకునే అవకాశం ఈ చట్టం ద్వారా కల్పించారు. అందుకు అనుగుణంగా నేను ఈ ప్రతిపాదనను బలపరుస్తూ, అందరం కలిసి ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుదామని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కోల రాజ్యలక్ష్మి: గౌరవనీయులైన మంత్రి వర్యులు ప్రవేశ పెట్టిన బిల్లునందు కొద్దిగా అర్థమవడం లేదు. ఏమిటంటే ముప్పై సంవత్సరాల సర్వీసు కంప్లీట్ చేసినటువంటి వాళ్లు 45 ఏళ్లకే రిటైర్‌మెంట్ అంటే, 15 సంవత్సరాలకే సర్వీసులో చేరి వుండాలి. దాన్ని తమరు కొంచెం క్లారిఫై చేయవల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే 60 ఏళ్ల నుంచి 45 ఏళ్లకు కుదించినప్పుడు, సెక్షన్ 16 (1) లో అతనికి 30 ఏళ్ల అనుభవం వుండాలని అన్నారు. అలా ఉండాలంటే 45 ఏళ్లకు రిటైర్‌మెంట్ ఇచ్చినట్లయితే 30 ఏళ్ల సర్వీస్ అంటే అతను 15 సంవత్సరాలకే సర్వీసులో చేరి వుండాలి. దీనిపై చిన్న క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బి. చెంగల్రాయుడు గారు అడ్వకేట్స్ క్లర్క్ మీద ప్రభుత్వం తీసుకువస్తున్నటువంటి ఈ సవరణను వారు బలపర్చడం చాలా సంతోషంగా వుంది. అదే మాదిరి, గౌరవ సభ్యురాలు, డా. కోల రాజ్యలక్ష్మి గారు అడిగినట్లు 45 సంవత్సరాలు మీరు తగ్గిస్తే అప్పుడు 15 సంవత్సరాలు అని అన్నారు. ఇది 30 సంవత్సరాల సర్వీసు వున్న వాళ్లకు వర్తిస్తుంది. అంటే 15 సంవత్సరాలనేది

ఏమి కాదు. 15 సంవత్సరాలకే బాగా చదువుకుని అడ్వకేట్స్ వద్ద క్లర్క్స్‌గా చేరుతున్నారు. కాబట్టి ఈ సవరణను ఆమోదించవల్సిందిగా నేను కోరుతున్నాను. ఇది రిటైర్‌మెంట్ కాదు గాని, ఎవరైనా రిటైర్ కావాలంటే కావచ్చు.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, సభ్యులకు ఈ సవరణ గురించి కొంత అయోమయం వుంది, దాన్ని క్లియర్ చేసినతర్వాత ఒక్క నిమిషంలో బిల్లును ఆమోదించవచ్చు.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి: చెప్పాం కదా. యాక్ట్ 1992లో వచ్చింది. 1992లో వచ్చింది కాబట్టి అంతకు ముందు నుండి అడ్వకేట్ క్లర్క్స్ వున్నారు.అప్పటి నుండి మనం పరిగణనలోనికి తీసుకున్నా కూడా 30 సంవత్సరాల సర్వీసు అందులో కలిసి వస్తుంది.

MR.CHAIRMAN: Now, what is your Question? You are not asking for clarification. Then what clarification do you want from the Minister?

శ్రీ పాలడుగు వెంకట్రావు: సార్, బిల్లు ఆమోదానికి తీసుకున్నప్పటికి మొత్తం ఎక్కువ మంది సభ్యులకు confusion వున్నది. All the Members are in confusing.

MR. CHAIRMAN: Entire the House, except you, nobody is confusing.

(సభలో నవ్వులు)

(అంతరాయం)

శ్రీ ఆర్. చెంగా రెడ్డి: సార్, మెంబర్స్ కావడానికి యాక్ట్ 1992లో నుంచి వచ్చింది కాబట్టి దాని కోసమే ఇది చెప్పడం జరిగింది. This is the only for advantage. 1992 for enrolment.

SRI R. VENKATRAMA REDDY: Sir, what Hon'ble Minister is saying is that this Act came into force in 1992. ఆ రోజుకు 30 ఏళ్ళవుతుందనేది వాస్తవం. కానీ, ఇందులో రెగ్యులర్ ప్రాసెస్‌లో మెంబర్లవుతుంటారు కదా, అప్పుడు 30 ఏళ్లు ఎట్లా అవుతుందని నేను అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, మీరు లాయరుగా పనిచేసిన అనుభవజ్ఞులు కదా. దానిపైన మీరే సరైన క్లారిఫికేషన్ బాగుంటేమో అని నా అభిప్రాయం.

(సభలో నవ్వులు)

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి: సార్, ఆ 45, 15 అనేది మాకు confusion వుంది. క్రొత్తగా వచ్చిన సభ్యులం కాబట్టి అర్థం కావడం కొంచెం కష్టంగా వుంది. ఎందుకంటే లా కోర్సు చదివిన వాళ్లకు అర్థమౌతుంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు: సార్, నిజంగా మాకేమి అర్థం కాలేదు. అర్థం కాకున్నా బిల్లు పాస్ చేయమంటే ఎలా?

(సభలో నవ్వులు)

శ్రీ పోచిరెడ్డి సుబ్బా రెడ్డి: సార్, 65 నుండి 45కు తగ్గించారు. ఆ 65 నుండి 45కు తగ్గించడానికి గల కారణాలేమిటి. యాక్టు అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. అది రిటైర్‌మెంట్ వయస్సా లేకుంటే కమిటీలో మెంబరుగా చేరడానికి ప్రారంభ వయస్సా లేక అర్హత వయస్సా తెలియజేయవల్సిందిగా గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

సా.4.50

శ్రీ ఆర్. చెంగారెడ్డి : ఇందులో మీరు కన్‌ఫ్యూజ్ కావలసిన అవసరం లేదు. వెల్ఫేర్ ఫండ్‌లో మెంబర్‌గా చేరడానికి 45 సంవత్సరాలు ఉండాలి.

శ్రీ పి.సుధాకర్ రెడ్డి : అడ్వకేట్స్ క్లర్కుల సంక్షేమ నిధిలో సభ్యులుగా చేరడానికి 65 సంవత్సరాలు బదులు 45 సంవత్సరాలకు కుదిస్తున్నారు ఎన్‌రోల్‌మెంట్ నిమిత్తం. అసలు అడ్వకేట్ క్లర్కులుగా చేరడానికి ఏదైనా నిర్దిష్ట వయో పరిమితి ఉందా? లేనట్లయితే, 65 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలకు ఎందుకు కుదించవలసి వస్తోంది అనే సంశయం ఉన్న మాట వాస్తవం. 45 సంవత్సరాలకే ఎందుకు కుదించాలి? 30, 40 సంవత్సరాలకు కుదించవచ్చు కదా ! ఎందుకు చేయకూడదు? చాలా మంది అడ్వకేట్స్ క్లర్క్స్ 30 సంవత్సరాల వాళ్లు ఉన్నారు. వారందరూ ఈ ఫండ్‌లో చేరరాదా? ఎందుకు చేరకూడదు? కాబట్టి మనం ఈ బిల్లును వారి సంక్షేమం కొరకే తెచ్చాం కాబట్టి, 30 సంవత్సరాల వాళ్లే ఎక్కువగా క్లర్కులుగా పనిచేస్తున్నారు కాబట్టి, వారంతా సభ్యులుగా చేరేటట్లుగా 45 సంవత్సరాలకు బదులుగా 30 సంవత్సరాలు చేయండని అంటున్నాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అడ్వకేట్స్ క్లర్క్స్ అసలు గవర్నమెంట్ క్యాటగిరా? నాన్ గవర్నమెంట్ క్యాటగిరా? ఒకటి. రెండవది, ఒకవేళ గవర్నమెంట్‌ది కానప్పుడు ఈ క్లాజ్ అవసరమా? చాలా మంది ప్రయివేటు వ్యక్తుల దగ్గర చాలా మంది క్లర్కులు ఉన్నారు. వారందర్నీ ఎందుకు చేర్చకూడదు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అది గవర్నమెంట్ క్యాటగిరి కాదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : గవర్నమెంటుది కానప్పుడు అడ్వకేటు క్లర్కులకే ఎందుకు ఈ విధమైన వెల్ఫేర్ ఫండ్? గవర్నమెంట్‌కు చెందని సంస్థలు చాలా ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ ఆర్. చెంగారెడ్డి : ఆ వయస్సు ఉన్న వాళ్లు మెంబర్లుగా కావాలనుకుంటే కావచ్చు, లేకపోతే లేదు. దానికేముంది? కాకపోతే వెల్ఫేర్ ఫండ్ నుండి రిప్రజెంటేషన్స్ వచ్చాయి. వాటిని ఎగ్జామిన్ చేసి ఈ బిల్లును పెట్టడం జరిగింది.

శ్రీ బి.మోహన్ రెడ్డి : ప్రయివేట్ క్లర్కుల కొరకు ప్రభుత్వ పరంగా వెల్ఫేర్ ఫండ్ పెట్టడం మొట్టమొదటిసారి చూస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : వెల్ఫేర్ ఫండ్స్ చాలా ఉన్నాయి. మాకు కూడా ఉంది. మా దగ్గర కూడా క్లర్కులు ఉన్నారు. దాన్ని బైలాస్ ప్రకారం సొసైటీలో రిజిస్ట్రేషన్ చేసుకునేటప్పుడు వారి ఇష్టం వచ్చినట్లు పెట్టుకుంటారు. దాంట్లో గవర్నమెంట్ ఇంటర్‌ఫియరెన్స్ అవసరం లేదు. 1992లో ఎందుకు పెట్టారో తెలియదు, దానికి ఇప్పుడు అమెండ్‌మెంట్ ఎందుకు తీసుకుని వస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. మా దగ్గర కూడా గుమస్తాలు ఉంటారు. వారిని కూడా ఇందులో చేర్చండి.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : గవర్నమెంట్ నిధుల్ని ఈ సంక్షేమ నిధికి ఇస్తున్నప్పుడు తప్పకుండా గవర్నమెంట్ యొక్క భాగస్వామ్యం కూడా ఉంటుంది. కాబట్టి నా ఆలోచన ఏమిటంటే, జనరల్‌గా 30 సంవత్సరాలు వయస్సు కల్గిన వారు ఉన్నారు. అది రీజనబుల్ వయస్సు. కాబట్టి 45 సంవత్సరాలకు బదులుగా 30 సంవత్సరాలు చేస్తే సహేతుకంగా ఉంటుందనేది మా ఆలోచన. ఎట్లాగూ మారుస్తున్నాం కాబట్టి, దాన్ని 30 సంవత్సరాలకు మార్చమని మా యొక్క కోరిక.

SRI B RADHAKRISHNA : Sir, it is a statutory fund and it is already there. హైకోర్టులోనే కాదు, డిస్ట్రిక్ట్ కోర్టుల్లో ఉంది. అయితే ఇక్కడ వయస్సు, it was 65 years and has been reduced to 45 years. అంతకు ముందు 65 సంవత్సరాలు వస్తే తప్ప రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు అర్హులు అయ్యేవారు కాదు. It is very much in favour of advocates' clerks'. అదొకటి. రెండవది ఇక్కడ చిన్న ambiguity ఉంది. " Provided that a member who completes 30 years of service as an Advocate Clerk and who is on the rolls of Advocates' Clerks Welfare Fund for a period of not less than 10 years"...అన్నారు. కాబట్టి మెంబర్‌షిప్‌కు 30 సంవత్సరాలు సర్వీసు ఉండాలన్నారు. అడ్వకేట్స్ క్లర్క్స్ 30 సంవత్సరాల సర్వీసు చేసిన తర్వాత, వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలంటే కష్టం. ఈరోజుల్లో డిగ్రీలు చేసిన తర్వాత 30,35 సంవత్సరాల వయస్సు వచ్చినా ఉద్యోగాలు రావడం లేదు. కాబట్టి 30 సంవత్సరాల సర్వీసు అన్న దాన్ని తగ్గిస్తే బాగుంటుంది.

SRI R CHENGA REDDY : Sir, " A recognized clerk of the Advocate in the State, not below the age of 65 years and being a Member of any Advocates' Clerks' Association, recognized by the Committee, may apply to the Committee for admission as a member of the fund in such a form as may be prescribed."...అని అంతకు ముందు ఉండేది. ఇప్పుడు 30 సంవత్సరాల సర్వీసు పెట్టడానికి గల ఉద్దేశ్యం ఏమిటంటే, వాళ్లు 30 ఏళ్ల సర్వీసు చేసి, పదేళ్లు మెంబరుగా కంటిన్యూ అయి ఉంటే, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు ఎలిజిబిలిటీ వస్తుంది.

శ్రీ బి. రాధాకృష్ణ : 30 సర్వీసుల సర్వీసు చేయని వాళ్లకు కూడా వస్తుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి : వాళ్లకు 50 శాతం బెనిఫిట్ మాత్రమే వస్తుంది.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : 30 సంవత్సరాల సర్వీసు అని పెట్టి 45 సంవత్సరాలు ఉన్న వాళ్లు మాత్రమే ఎలిజిబుల్ అని చెప్పడం సమంజసం కాదు.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : 30 ఏళ్లు సర్వీసు అనే మాట తీసేయండి. ఎందుకంటే 15 ఏళ్లు లోపు వాళ్లు ఉద్యోగంలో చేరితే బాల కార్మికులవుతారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇందులో నాకు అర్థం కానిది ఏమిటంటే, 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారికి మాత్రమే ఈ బెనిఫిట్ అప్లయ్ అవుతుందని. అయితే దానికి, దీనికి సంబంధం లేదు. రెండవది, 65 సంవత్సరాలు ఉంటేనే తప్ప గతంలో మెంబర్‌షిప్ ఇచ్చే వారు కాదు. ఇప్పుడు 45 సంవత్సరాలు ఉంటే చాలు మెంబర్‌షిప్ కావడానికి. కాబట్టి మెంబర్‌షిప్‌కు, దీనికి సంబంధం లేదు. మెంబర్‌షిప్‌కు 45 సంవత్సరాలు ఉండాలి, 30 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేస్తేనే బెనిఫిట్‌కు ఎలిజిబిలిటీ వస్తుంది. లేకపోతే రాదు. కాబట్టి రెండింటిని సెపరేట్‌గా చూస్తే, క్లారిటీ ఉంటుంది. క్లబ్ చేస్తే మాత్రం కన్‌ఫ్యూజన్ వస్తుంది.

సా.5.00

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఆర్.చెంగారెడ్డి : ఇందులో యాంబిగ్యువిటీ ఏమీ లేదు. మీ అందరి ఒపీనియన్ ఏమిటనేది తెలుసుకుని, ఇందులో నిజంగా యాంబిగ్యువిటీ వున్నట్లయితే దానిని తీర్చడానికి నేనిక్కడ వున్నది. ఇందులో పెద్ద యాంబిగ్యువిటీ ఏమీ లేదు.

( తిరిగి అంతరాయం )

A clerk having 45 years of age is eligible to become a Member. ఆ సర్వీస్‌లో ఆయనకు 30 సంవత్సరాలు కనుక లేకపోతే పెర్ ఇయర్ రు.3000 కు ఎలిజిబిలిటీ వుంటుంది.

MR. CHAIRMAN : Now, I will request the Minister to move the motion for passing the bill.

SRI R CHANGA REDDY : Sir, I beg to move :

" That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2008, be Passed."

MR. CHAIRMAN : Motion moved.
Now, the question is :

"" That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2008, be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**ఆ) 2008, ఆంధ్ర ప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు**
**(2008) సంవత్సరపు ఎల్.సి.బిల్లు నెం . 3) (ఆమోదించబడినది)**

CHAIRMAN : Now, I will request the Minister to move the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008, for consideration

SRI R CHENGA REDDY : Sir, I beg to move :

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008, be taken into consideration."

MR. CHAIRMAN : Motion moved. Now, discussion on the Bill. I will request the Minister to explain the salient features of the Bill.

శ్రీ ఆర్ చెంగారెడ్డిః : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, మన ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో యూనివర్సిటీలను పెట్టుకోవడం జరుగుతోంది. ఈ యూనివర్సిటీలలో కొన్ని కన్వెన్షనల్ యూనివర్సిటీలు మొదటి నుంచీ వున్నాయి. ఎగ్జిస్టింగ్ కన్వెన్షనల్ యూనివర్సిటీస్‌లో లార్జ్ నంబరాఫ్ అఫిలియేటెడ్ కాలేజెస్ వున్నాయి కాబట్టి కాలేజెస్ అన్నీ కూడా అటు సూపర్‌విజన్‌కు కాని, ఇటు మానిట రింగ్‌కు కాని, కోర్సులు రన్ చేసుకోవడానికి కాని కొన్ని ఇబ్బందులు వుంటాయి కాబట్టి కొన్ని యూనివర్సిటీలను యాడ్ చేయడం జరిగింది. మనకు మొత్తం 31 యూనివర్సిటీలు వున్నాయి. అందులో కన్వెన్షనల్ యూనివ ర్సిటీలు 16 వున్నాయి. స్పెషలైజ్డ్ యూనివర్సిటీలు 15 వున్నాయి. 2004లో మనం 10 కన్వెన్షనల్ యూనివ ర్సిటీలను పెట్టుకున్నాము. మొదట్లో ఫేజ్ 1లో 4 యూనివర్సిటీలను, ఫేజ్ 2 లో 6 యూనివర్సిటీలను పెట్టాము. ఇది కాకుండా స్పెషలైజ్డ్ యూనివర్సిటీని కూడా పెట్టుకోవడం జరిగింది. అట్లా పెట్టుకోవడంలో ఉద్దేశ్యం ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ విధంగా కాన్‌స్టిట్యూట్ చేసిన కమిటీలో చాలా ఎక్స్‌పర్ట్‌లు, అనుభవం వున్న వారు చాలా మంది వున్నారు. యూనివర్సిటీ ఏ విధంగా పెడితే బాగుంటుంది, ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సిటీలను ఏ విధంగా పెంచాలని అధ్య యనం చేయాడానికి ఆ కమిటీని నియమించడం జరిగింది.

వారు చెప్పిన ప్రకారంగా ఈ యూనివర్సిటీలనుఏర్పాటు చేయడం జరుగుతోంది. గవర్నమెంట్ ఇప్పుడు కొత్తగా మళ్లీ 6 యూనివర్సిటీలను కరీంనగర్, మహబూబ్‌నగర్, కర్నూలు, నెల్లూరు, శ్రీకాకుళం, కృష్ణా – ఇవన్నీ అక్కడ వున్న కాలేజీల జురిస్‌డిక్షన్స్ కూడా మార్చి, అక్కడక్కడ, ఆయా జిల్లాలలో యూనివర్సిటీలను పెట్టడం జరుగుతోంది. ఈ యూనివర్సిటీలు కన్వెన్షనల్ యూనివర్సిటీలు ఎస్టాబ్లిష్డ్ యూనివర్సిటీలుగా వున్నాయి.

కొత్తగా పెట్టబోయే 4 యూనివర్సిటీలకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరుగు తోంది. ఈ కొత్త యూనివర్సిటీలకు కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ను, ఫాకల్టీలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. శాతవాహన యూనివర్సిటీని కరీంనగర్, దాని చుట్టుప్రక్కల 10 కిలో మీటర్ల వ్యాసార్ధంలో అది విస్తరించవచ్చు. రాయలసీమ విశ్వవిద్యాలయం కర్నూలు, దాని చుట్టుప్రక్కల 10 కి.మీ. వ్యాసార్ధంలో దానిని విస్తరించవచ్చు. కృష్ణా విశ్వవిద్యాలయం కృష్ణా మరియు దాని చుట్టుప్రక్కల 10 కి.మీ. వ్యాసార్ధంలో దానిని విస్త రించవచ్చు. పాలమూరు విశ్వవిద్యాలయం మహబూబ్‌నగర్ లోనూ, విక్రమపురి విశ్వవిద్యాలయం నెల్లూరు లోనూ, బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం, దాని చుట్టుప్రక్కల 10 కి.మీ. వ్యాసార్ధంలోను విస్తరించ వచ్చునని ఈ యాక్ట్‌లో పొందుపరచ బడింది.

జిఒ ఎంఎస్ నెం 89, హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, డేటెడ్ 25-6-08 తేదీలో 6 యూనివర్సిటీ లను అమెండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీస్ యాక్ట్‌ను ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఈ బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : ఒక అచ్చు తప్పు వుంది. 9వ పేజీలో 4వ కాలమ్‌లో కృష్ణా అని అన్నారు. ఆ ఊరు ఎక్కడా లేదు. దానిని సరి చేసుకోండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : మచిలీపట్నం, కృష్ణా విశ్వవిద్యాలయం .

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అమెండ్‌మెంట్‌ను మూవ్ చేయండి. మచిలీపట్నం అని అంటే ఎట్లా ? మీరు కృష్ణా అండ్ అరౌండ్ 10 కి.మీ. అన్నారు. ఎక్కడ నుంచి 10 కి.మీ ? విజయవాడ నుంచా, మచిలీ పట్నం నుంచా ? మీరు మచిలీపట్నమని పెట్టదలచుకుంటే అమెండ్‌మెంట్‌ను అఫిషియల్‌గా మూవ్ చేయండి. కృష్ణా డిస్ట్రిక్ట్‌లో ఎక్కడ నుంచి 10 కి.మీ. ? అన్ని యూనివర్సిటీలకూ పేర్లు వున్నాయి. అవి పెట్టే ప్లేసెస్‌కూ పేర్లు వున్నాయి. ఇది ఒకటే యాంబిగ్యువిటీతో వున్నది. మీరు ఏమి చెప్పదలచుకున్నా ఒక అమెండ్‌మెంట్‌ను పెట్టండి. Then we will accept it.

సా. 5.10

శ్రీ ఆర్. చెంగారెడ్డి : కృష్ణా అంటే మచిలీపట్నమే. మచిలీపట్నానికి 10 కిలోమీటర్ల దూరంలో యూని వర్సిటీ పెట్టడం జరుగుతుంది. మచిలీపట్నమే.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, నెల్లూరు జిల్లాకు యూనివర్సిటీ ఇచ్చారు. మినిస్టరు గారికి కృ తజ్ఞతలు. అయితే రాజమండ్రిలో పెట్టిన యూనివర్సిటీకి నన్నయ యూనివర్సిటీ అని పేరు పెట్టారు. ఒంగో లులో పెట్టిన యూనివర్సిటీకి ఎర్రన యూనివర్సిటీ అని పేరు పెట్టారు. కాని కవిత్రయంలో అతి ముఖ్యుడు, భారతంలో 15 పర్వాలు రాసిన తిక్కన గారి పేరును నెల్లూరు యూనివర్సిటీకి పెట్టకపోవడం పట్ల నెల్లూరు జిల్లా ప్రజలలో ఆవేదన ఉంది. మరి ఎందుకనో విక్రమ సింహపురి అని ఆ యూనివర్సిటీకి పేరు పెట్టడం జరిగింది. మీకు ప్రత్యేకమైన అభ్యంతరం ఏమీ లేకపోతే తిక్కన యూనివర్సిటీ అని పేరు పెడితే బాగుంటుందని నా ప్రతిపా దన. కొంత ఇబ్బంది ఉంటే, విక్రమ సింహపురి తిక్కన యూనివర్సిటీ అని పెట్టినా అంతో ఇంతో సర్దుబాటు చేసుకోగలము. కవిత్రయంలో ఇద్దరికి ప్రాధాన్యం ఇచ్చి, భారతంలో 15 పర్వాలు రాసిన మహాకవికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం న్యాయం కాదేమో ఆలోచించండి.

చాలా సంతోషం యూనివర్సిటీ పెట్టడం పట్ల. చాలా ఆనందదాయకం. అయితే యూనివర్సిటీ పెట్టా మన్న ముచ్చటే తప్ప, ఒక చిన్న రూములో వైస్ ఛాన్సలర్ గారిని పెట్టి, ఆయన కూర్చోడానికి సరైన సీటు కూడా లేకుండా ప్రైవేటు కాలేజీలో పెట్టి ఆ యూనివర్సిటీ వ్యవహారాలు నడిపిస్తున్నారు. ఇది ఎంత కాలం అనేది సమస్య.

అట్లాగే మంత్రిగారిని మరొకటి అడుగుతున్నాను. యూనివర్సిటీ పెట్టేటప్పుడు ఒక విషయం గమ నించాలి. ఆంధ్రా యూనివర్సిటీకి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు వైస్ ఛాన్సలర్‌గా వుండేవారు. అలాగే కట్టమంచి

రామలింగారెడ్డి గారు వైస్ ఛాన్సలర్‌గా వుండేవారు. అంతటి మహనీయులు వైస్ ఛాన్సలర్స్‌గా ఉండటం ద్వారా ఉస్మానియా యూనివర్సిటీకి 10వ ర్యాంకు ఉండేది. ఆంధ్రా యూనివర్సిటీ ఎకనామిక్సుకు భారతదేశంలోనే పెద్ద గౌరవం ఉండేది. మరి, ఇప్పుడు పెట్టే యూనివర్సిటీలకు పెద్ద విద్యా వేత్తలను, అందరికీ ఆమోద యోగ్యమైన అడ్మినిస్ట్రేషను అనుభవం ఉన్న ఎకడమీషియన్సును పెట్టండి తప్ప, ఎవరో ఒకరిని పెట్టి యూనివర్సిటీ అంటే పేరుకు యూనివర్సిటీ అంటే అవి లెక్కకు ఉంటాయి తప్ప గౌరవమూ లేదు, ప్రతిపత్తీ లేదు. వాటికి విలువ కూడా ఉండదు కాబట్టి, నేను చెప్పింది దయచేసి పరిశీలించాలని కోరుతూ, మా యూనివర్సిటీ పేరు విషయంలో మార్చడానికి అవకాశం ఏదైనా ఉందేమో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వి.సి.లకు, యూనివర్సిటీలకు సరైన ఎకామడేషను లేదన్నారు. మీకందరకూ తెలుసు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ గాని, కేంబ్రిడ్జి యూనివర్సిటీ గాని, ఆంధ్రా యూనివర్సిటీ గాని పెట్టినపుడు మొదట్లో పెద్ద బంగళాల్లో పెట్టడం లేదు. మనం ఐఐటి కూడా పెడుతున్నాము. గ్రాడ్యువల్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకోవడం జరుగుతుంది. కొన్ని సంవత్సరాలు పట్టింది ఆంధ్రా యూనివర్సిటీ గాని, వెంకటేశ్వరా యూనివర్సిటీ గాని బిల్డింగ్సు కట్టడానికి గాని. యూనివర్సిటీల్లో ఇప్పుడు 11% నుంచి 15% ఎన్‌రోల్‌మెంటు జరుగుతోంది కాబట్టి యూనివర్సిటీ అవసరం కనుక, యూనివర్సిటీలు ప్రతి జిల్లాలో పెట్టాలనే ఉద్దేశ్యంతో రాజశేఖర రెడ్డి గారు ప్రతిష్టాకరమైన ఈ నిర్ణయం తీసుకుని, ఎక్కడా దేశంలో లేని విధంగా యూనివర్సిటీలను ఇక్కడ పెట్టడం గర్వకారణంగా మనవి చేస్తున్నాను.

మీకు తెలుసు. మనకు యూనివర్సిటీలకు కావలసిన ఫ్యాకల్టీ చాలా మంది ఉన్నారు. వారు కూడా ఎంతో మంది ముందుకు వస్తున్నారు. ఎడ్యుకేషనును ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని రంగాలలో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటును బాగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నాము.

గౌరవ సభ్యులు చెప్పింది, ఆ రోజు అందరూ ఆలోచించే నెల్లూరు విక్రమసింహపురి యూనివర్సిటీ అని పేరు పెట్టడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చేయడం కాదు. అందరూ ఆలోచించే పెట్టారు. తిక్కన కంటే కూడా విక్రమసింహపురి అని వుంటే బాగుంటుందనే ఆలోచనతో చేశారు. దాని వల్ల ఇబ్బంది ఏమీ ఉండదని భావిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, 6 యూనివర్సిటీలు పెట్టినందుకు అభినందిస్తున్నాను కాని, ఈ యూనివర్సిటీల యొక్క కాన్సెప్ట్ చాలా పాత కాన్సెప్ట్. అఫ్లియేటెడ్ ఇప్పుడు లేదు. ఆక్స్‌ఫర్డ్, ఐఐటిలు అని చెబుతున్నారు. అవి అఫ్లియేటెడ్ కావు. ఇప్పుడు కాన్సెప్ట్ ఏమిటంటే, యూనిటరీ టైప్ ఆఫ్ యూనివర్సిటీస్. అఫ్లియేటెడ్ యూనివర్సిటీస్ పెట్టడం వెనక ఎప్పుడో కాలనీలు ఉన్న కాలంలో పెట్టేవి. కనీసం 6 యూనివర్సిటీలు పెట్టినపుడు అందులో ఒకటి రెండు యూనివర్సిటీలను యూనిటరీ టైప్ యూనివర్సిటీలుగా డెవలప్ చేస్తే రీసెర్చి డెవలప్ అయ్యే అవకాశం ఉంటుంది. కొత్త ప్రయోగాలు చేయాలని గాని, సామ్రాజ్యాలు, రాజ్యాలుగా క్రియేట్ చేయడం యూనివర్సిటీల ఉద్దేశ్యం కాదు. దానికి జూరిస్‌డిక్షన్ పెట్టి వి.సి.లను రాజులుగా పరిపాలించమనడం కాదు. యూనివర్సిటీల లక్ష్యం రీసెర్చి. ఆ రీసెర్చి కోసం యూనిటరీ టైప్ ఆఫ్ యూనివర్సిటీలను పెడితే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, యూనివర్సిటీలకు రకరకాల పేర్లు పెడుతున్నారిపుడు. ఆ పేరును బట్టి ఆ యూనివర్సిటీ ఏ జిల్లాలో ఉందో తెలుసుకోవడం కష్టం అవుతోంది. ఏ జిల్లాలో పెడితే ఆ జిల్లా పేరు పెడితే బాగుంటుంది. ఏదో ఒక పేరు డిసైడ్ చేస్తున్నాం గాని, పిల్లలకు అది ఎక్కడుందో కన్ఫ్యూజన్‌గా వుంది. చారిత్రాత్మక పేర్లు పెట్టినంత మాత్రాన యూనివర్సిటీలకు ఖ్యాతి రాదు. లెక్చరర్సు, ఫ్యాకల్టీ, ఎరేంజ్‌మెంట్సు చేస్తే పేరు వస్తుంది గాని, పేర్లు పెట్టడం వల్ల ఖ్యాతి రాదు. రాజశేఖర రెడ్డి గారి గవర్నమెంటు బాగా ఆలోచన చేసి, విద్యా విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లే తపనతో ముఖ్యమంత్రి గారు యూనివర్సిటీలను ఓపెన్ చేస్తున్నారు. ఒక్క యూనివర్సిటీకే ఎంతో ప్రయత్నం చేయాల్సిన ఈ పరిస్థితులలో జిల్లా కొక యూనివర్సిటీని పెడుతున్నపుడు ఆ జిల్లా పేరు మీదనే పెడితే బాగుంటుందని నా ఆలోచన.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అలా అయితే అన్ని యూనివర్సిటీల పేర్లూ మార్చివేయాలి. ఉస్మానియా యూనివర్సిటీ ఏ జిల్లాలో ఉంది? ఆంధ్రా యూనివర్సిటీ ఏ జిల్లాలో ఉంది? విక్రమ సింహపురి విషయంలో మా బాలసుబ్రమణ్యం గారు చెప్పింది చాలా రీజనబుల్ పాయింట్. మేము ఎమెండుమెంటు కూడా పెట్టబోతున్నాం. అంగీకరిస్తారో అంగీకరించరో మీ ఇష్టం. విక్రమసింహపురి తిక్కన నెల్లూరు యూనివర్సిటీ అని పెట్టాలి. లేకపోతే విక్రమసింహపురి తిక్కన యూనివర్సిటీ అని పెట్టాలి. ఏ విధంగానైనా తిక్కన గారి పేరు ఖచ్చితంగా పెట్టాలి. నెల్లూరు జిల్లాని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా ఎందుకు పెట్టేరు? పొట్టి శ్రీరాములు పేరును గౌరవించాలని పేరు పెట్టి, నెల్లూరును చేర్చారు. అసలు భారతంలో ఎక్కువ పర్వాలు రాసిన తిక్కన పేరు పెట్టడానికి ఇంత చర్చ ఎందుకు?

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తూ మీ ద్వారా మంత్రి గారికి, గవర్నమెంటుకు తెలియజేసేది, విద్యాంధ్రప్రదేశ్ దిశగా వెళ్ళే యూనివర్సిటీస్ కాన్సెప్ట్ మంచిది. చరిత్రను మరిచిపోకుండా ఉండాలంటే, భావి తరాలకు గుర్తుండాలంటే వారన్నట్లు కవిత్రయంలోని తిక్కన పేరు పెట్టవచ్చు. అక్కడ ఆడిటోరియంకో, బిల్డింగుకో పెట్టవచ్చు. శాతవాహన అంటే కరీంనగర్‌లో రచయితలు, పురాణ పురుషులు, విద్యకు సంబంధించి వాళ్లు ఎవరైతే ఉన్నారో వారి పేర్లు, యూనివర్సిటీ అంటే ఆ ప్రాంగణంలో డిఫరెంట్ డిఫరెంట్ పార్ట్సు ఉంటుంది కాబట్టి ఏదైనా ఒక దానికి వాళ్ల పేరు పెట్టి ప్రత్యేకమైన ఏరియాగా చేస్తే బాగుంటుంది. వారన్నట్లు విక్రమ సింహపురి యూనివర్సిటీగా ఉంచి కవిత్రయంలోని తిక్కన కొరకు ఒక విగ్రహం పెట్టండి, ఒక బిల్డింగుకు పేరు పెట్టండి. లేకపోతే తిక్కన ప్రాంగణం అని పెట్టండి. ఆ రకంగా చేస్తే బాగుంటుంది. ఈ విషయంలో ఈ ప్రభుత్వాన్ని అప్రీషియేట్ చేస్తున్నాను.

సా.5.20

'విద్యాంధ్రప్రదేశ్' లక్ష్యంగా, భారతదేశంలోనే అగ్రగామిగా రూపొందిస్తూ తీసుకొంటున్న చర్యలను సమర్థిస్తున్నాను. ఈ యూనివర్శిటీలో రిజర్వేషన్ అండ్ డెవలప్‌మెంట్ రాబోయే తరాల వారికి ఆర్ అండ్ డి. కూడా ప్రతి యూనివర్శిటిలో పెడితే యునీక్‌గా ఉంటుందని, సమకాలీన పరిస్థితులు అవగాహన చేసుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

SRI B. KAMALAKER RAO : Sir, I strongly welcome this Bill. I also appreciate the initiative of the Government to introduce this Bill first in the Legislative Council The Congress Party has got the laudable objects in establishing at least one University in every district. In this endeavour, we are coming close to our objectives.

The National Knowledge Commission's endeavour for this country is to have 1500 Universities by the year 2020. In that direction, among all the States in the country, our State is close to the objective of the National Knowledge Commission.The other States have only to follow us in establishing the universities. We are setting an example to other states. These are Conventional Universities for which amendments have come. Apart from Conventional University, as Educationalist Dr. Chukka Ramaiah has said, we need our Speciality Universities. Indeed I have given lot of proposals to the Government and to Dr Y.S.Rajasekhar Reddy Garu and the Department of Higher Education also knows it. I have given proposals for creation of Defence University, Tribal University, Sports University and other Speciality Universities. If we establish Research and Development in Universities, we will set an example for other States also. In that direction, I appeal to the Government while welcoming the amendment to go ahead by creation of Universities, Speciality Universities, and I also appeal to the Government for allotment of more funds for the creation of infrastructure facilities to these Universities. By creating Universities and not financially supporting them, it will not fulfil the objectives of the Congress Party, nor the Government. With all the humility at my command, I appeal to the Finance Minister, to allocate sufficient funds for creation of infrastructure facilities not only for the present Universities, but for the future Universities also.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, ఉన్నత విద్యను రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల వారికి అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా కొత్తగా యునివర్శిటీలు ఆయా ప్రాంతాల్లో ప్రవేశ పెట్టడం ఒక భాగంఅని నేను భావిస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈ ప్రభుత్వం చేస్తున్నది. అందరికి అందుబాటులోకి యూనివర్శిటీ అఫిలియేటెడ్ కాలేజీలు, కన్వీనియంట్ అడ్మినిస్ట్రేషన్ కూడా అందుబాటులోకి తేవడానికి, మారుమూల ప్రాంతాల్లో, ఒక్కో రీజీయన్‌లో, ఉన్న వెనకబడిన జిల్లాల్లో, ఈ యూనివర్శిటీలు పెట్టే విధంగా బిల్‌లో అమెండ్‌మెంట్ తీసుకువచ్చేందుకే ఈ బిల్ ప్రవేశపెట్టారు. దీనికి ప్రభుత్వాన్ని, ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గార్ని, మంత్రి గార్ని అభినందిస్తున్నాను. ఈ బిల్‌కి నా మద్దతుని తెలియజేస్తున్నాను.

SRI M. MANIK RAO: I congratulate this Government specially the Minister,. Have a principle while appointing V.C. when S.C. and S.T. B.C. people who are capable and available especially in Andhra Pradesh. Has the Government any thinking in future in this direction? In Education field also has any percentage been kept in appointing V.C. from SC. S.T and B.C. in the recent appointments. Not a single appointment. You fix norms out of ten or out of 50. Fixing of percentage is in your hands. The names for the posts of VCs will come to you. Government will decide. There the Government is confused. Government proposes one name and you appoint somebody. There is lot of confusion. I want please to maintain the ratio for the post of V.Cs from among SC, ST and BCs.

డా. కోలా రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ యూనివర్శిటి అమెండ్‌మెంట్ బిల్ చాలా చక్కగా డ్రాఫ్ట్ చేయడం జరిగింది. ఈ అమెండ్‌మెంట్ పెట్టినప్పుడు, ఆంధ్ర ప్రదేశ్‌లో పది conventional Universities ఉన్నాయని అన్నాము. ఇప్పుడు వచ్చిన ఆరు యూనివర్శిటీలు need not be conventional Universities. ఒక ఊరికి పది మైళ్ల వ్యాసార్ధంలో కాలేజీ ఉన్న కాలేజీని అఫిలియేట్ చేసుకోవాలని అనుకొంటున్నాము. కొత్త కాలేజీలు వస్తే విద్య వీటి పరిధిలోకి వస్తాయి. యూనివర్శిటీ కాలేజీ పరిధిలో వస్తుంది. Only conventional subjects

చెప్పకుండా వదిలివేయడం చాలా మంచిదని, దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కన్వెన్షనల్ కాలేజీలు అనగానే AICTE approved Colleges, మిగతా కాలేజీలు గానీ ఇక్కడికి రావడానికి అవకాశం ఉండదు. కన్వెన్షనల్ అనకపోతే, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో రావాల్సిన కాలేజీలు, ఇతర కాలేజీలు ఇక్కడకి రావడానికి అవకాశం ఉంటుంది. పది మైళ్ల వ్యాసార్థం అన్నప్పుడు, అందులో కన్వెన్షనల్‌గా వేరే యూనివర్శిటీకి అఫిలియేట్ అయినవి వస్తున్నాయి. కొన్ని చోట్లు నాలుగైదు కంటే ఎక్కువ కాలేజీలు వచ్చే అవకాశం లేదు. కొన్ని జిల్లాల్లో కన్వెన్షనల్ కాలేజీలు, పది కి.మీ. వ్యాసార్థంలో మనం అంతకంటే ఎక్కువ కాలేజీలు స్థాపించుకోడానికే కాకుండా, వేరే కన్వెన్షనల్‌వే కాకుండా, ఇతర యూనివర్శిటీలు స్థాపించుకోవాలనే అవకాశం వచ్చినందుకు ప్రతి జిల్లాలో ఎడ్యుకేషన్‌ని పెంపొందించడానికి చేస్తున్నందుకు వీటిని అభినందిస్తున్నాను. ఈ బిల్‌కి మద్దతు తెలియజేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, Andhra Pradesh University Act 1991లో కొన్ని అమెండ్‌మెంట్స్ చేస్తూ, కొన్ని జిల్లాల్లో కాలేజీలు యూనివర్శిటీలు తీసుకురావడాన్ని అభినందిస్తున్నాను. ఈ బిల్‌కి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. Item 15 లో 'విక్రమ సింహపురి నెల్లూరు విశ్వవిద్యాలయం' అని పెట్టారు. ఇప్పుడు 'నెల్లూరు' జిల్లా అని లేదు. నెల్లూరు అనే పదం లేదు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అని మార్చారు. ఇప్పుడు నెల్లూరు అని కొత్తగా ఇంట్రోడ్యూస్ చేస్తే ఎట్లా. ఇది శాశ్వతంగా ఉండే యూనివర్శిటీ. ఇది పర్మనెంట్‌గా ఉంటుంది. 'విక్రమ సింహపురి' అని పెట్టండి, లేదా 'ఖడ్గతిక్కన విశ్వవిద్యాలయం' అని పెట్టండి. నెల్లూరుని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు మార్చారు. కాబట్టి, నెల్లూరు అన్న పదం లేకుండా చేస్తే బాగుంటుంది.

సా.5.30

శ్రీ పి.వి. రంగారావు : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఒక్కసారిగా ఇన్ని విశ్వ విద్యాలయాలు ప్రారంభించడం అన్నది విద్య పట్ల ప్రభుత్వానికి వున్న అంకిత భావాన్ని తెలియజేస్తున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రి గారిని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. విశ్వ విద్యాలయం ప్రారంభించిన తర్వాత ప్రజల జీవన శైలిలో పరిశోధన చేసి, అది ప్రజల నిత్య జీవన విధానంలో ఉపయోగపడేలా చూడవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. అదే విధంగా ఈ విశ్వ విద్యాలయ పరిధిలో వున్న అన్ని కళాశాలలూ సక్రమంగా పనిచేసేట్లు, ఇందాక మా మిత్రులు చెప్పినట్లు వాటికి తగిన వనరులు సమకూర్చాలి. మనం విశ్వ విద్యాలయం ప్రారంభించగానే మన బాధ్యత 10 శాతం మాత్రమే తీరినట్లు నేను భావిస్తాను. దానికి తగిన వనరులు మా ఆర్థిక శాఖా మంత్రి గారు డా. కొణిజేటి రోశయ్య గారు తప్పకుండా ఇస్తారని, విశ్వ విద్యాలయ గ్రాంట్సు కమిషన్ నుంచి కూడా వీలైనన్ని ఎక్కువ నిధులు సంపాదిస్తారని ఆశిస్తూ, హృదయ పూర్వకంగా అభినందిస్తూ, ఈ బిల్లును ఇంకా ఎక్కువ చర్చ లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రామా రెడ్డి : అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని సంపూర్ణంగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యలో వెనుకబడి వున్నామని ఇంతకు ముందు వుంది. ఈ విధంగా యూనివర్శిటీలను క్రియేట్ చేయడం మూలంగా , విద్య ప్రజలకు అందుబాటులో వుండి, ప్రజల దగ్గరకు పోతుందని ఆశిస్తున్నాను. ఇకపోతే డా. చుక్కా రామయ్య గారు, సుధాకర రెడ్డి గారు మాట్లాడుతూ చెప్పారు. ఈ కన్వెన్షనల్ యూనివర్శిటీలు 10, 15, 20 కంటే ఇప్పుడు మనం వాటిని మార్చడానికి ప్రభుత్వం దృష్టికి వస్తే బాగుంటుందని. ఆ యూనివర్శిటీలకు బదులుగా రెండు లేక మూడు జిల్లాలకు ఒకటి ఏదో స్పోర్ట్స్ యూనివర్శిటీలు , హెల్త్ యూనివర్శిటీలు ఈ విధంగా పర్టిక్యులర్‌గా , సైన్సెస్‌లో హెల్తు సైన్సులు గాని ,

ఫిజికల్ సైన్స్‌లకు గాని ప్రత్యేకంగా కాన్సెన్‌ట్రేషన్ చేస్తే గాని ఈ విద్యా విధానంలో మార్పు రాదు. మనకు ఎప్పుడైనా, కన్విన్షన్ గా డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌గా చదువుకునే విద్యా విధానానికి కూడా యూనివర్శిటీలకు ఇంత డబ్బు ఖర్చు చేయడం సమంజసంగా లేదు. కాబట్టి, పర్టిక్యులర్ గా సబ్జెక్ట్ వైజ్ 3 జిల్లాలకు కలిపి ఒక యూనివర్శిటీ కనీసం మార్చే ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి: అధ్యక్షా, ఈ సంవత్సరం మన రాష్ట్రంలో ఉన్నత విద్యలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. చాలా హర్షిస్తున్నాం. అందులో మన ప్రభుత్వం కొత్తగా డిగ్రీ కళాశాలలను కూడా ప్రారంభించింది. దానికి అనుగుణంగా 6 కన్వెన్షినల్ యూనివర్శిటీలు రావడం ఎంతో గర్వకారణం . దానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం . ఇదే అభిప్రాయం ప్రాథమిక విద్యపై కూడా వుండాలని తెలియజేస్తున్నాం . ఎందుకంటే ఉన్నత విద్య మీద వున్నంత ప్రేమ ప్రాథమిక విద్య మీద వున్నట్లు మాకు కనిపించడం లేదు. కాబట్టి , మా రోశయ్య గారు దీనిని గమనించ వలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. మా నియోజక వర్గంలో ఒక యూనివర్శిటీ కూడా మంజూరు అయింది. పాలమూరు నియోజక వర్గంగా పేరు పెట్టడం ఎంతో హర్షదాయకం . ఎందుకంటే చాలా మంది మేం మొదటి నుంచి మహబూబ్ నగర్ జిల్లాను పాలమూరు జిల్లాగా పిలుచుకుంటాము. కాబట్టి దానికి అనుగుణ్యంగా విశ్వ విద్యాలయాన్ని పాలమూరు విశ్వ విద్యాలయంగా నామకరణం చేయడం ఎంతో హర్షించదగిన విషయం . అదే విధంగా ముఖ్యంగా వెంకట రామ రెడ్డి గారు అన్నట్లుగా ఈ కన్వెన్షనల్ యూనివర్శిటీకి బదులుగా ఆ ప్రాంతాలలో వున్నటువంటి స్పెషలైజేషన్సు ఏవైతే వున్నాయో వాటికి అనుగుణంగా ఆ సబ్జెక్ట్స్‌ను ఆ యూనివర్శిటీలు ఇంకా ఎక్కువగా రాణిస్తాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పి. సుబ్బా రెడ్డి : అధ్యక్షా, నేను మీ ద్వారా ఈ బిల్లును హర్షిస్తునే , ప్రస్తుత శాస్త్రీయ దృ క్పథంతో దేశాభివృద్ధిని కాంక్షిస్తూ, ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లు, ఆ ప్రాంతాలకు సంబంధించిన విషయ సేకరణకు సంబంధించిన దాని మీద రీసర్చ్ సెంటర్‌గా అవి వెలుగొందాల్సిన అవసరం వుంది అని అభిప్రాయపడుతున్నాను . మరి ఉన్నత విద్యలో ఇంత విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరాన్ని మనసులో పెట్టుకుని , నాకు కూడా ఈ కవిత్రయం మీద మంచి అభిప్రాయం వుంది కాబట్టి అందులో తిక్కనను మరచిపోవడం మంచిది కాదు కాబట్టి, ఆ విక్రమ సింహపురికి తిక్కనను కూడా యాడ్ చేస్తే బాగుంటుందని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఉన్నత విద్యను అందరి దరి చేర్చాలన్న ఉద్దేశ్యంతో, ఆరు ప్రాంతాలలో యూనివర్శిటీలు ప్రారంభించడం, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో మంత్రి గారు ధర్మాన ప్రసాద రావు గారి కృషి మేరకు, అక్కడున్న ప్రధాన నాయకుల ప్రతిస్పందన మేరకు ఎ.యు. కాంప్లెక్సును బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయంగా మార్పు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఉన్నత విద్యా మండలి సభ్యులందరికీ కూడా మీ ద్వారా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే, ఈ యూనివర్శిటీ ద్వారా ఇన్ సర్వీసు ఉన్నటువంటి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పిహెచ్‌డి చేసే అవకాశం కల్పించ వలసిందిగా మీ ద్వారా ఉన్నత విద్యాధికారులకు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నారాయణ రావు: అధ్యక్షా, యూనివర్సిటీలు స్థాపించడం అనే ఆలోచన రావడం, స్థాపనకు ముందుకు రావడం అభినందనీయం . ముఖ్యంగా యూనివర్సిటీని పెట్టడంకన్నా కూడా ఆ యూనివర్సిటీకి ఏవేవి అయితే ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ మౌలిక అవసరాలున్నాయో వాటన్నింటినీ ఫుల్‌ఫిల్ చేసి యూనివర్సిటీలను స్థాపించాలన్నది ఒకటి. రెండవది మరి కవిబ్రహ్మ. కవిత్రయంలో రెండవ వ్యక్తి. అక్షరానికి గుడికట్టి ఆరాధించిన ఆ వ్యక్తిని విస్మరించి మరి నెల్లూరులో మరో పేరు పెట్టడం భావ్యం అనిపించడం లేదు. దయచేసి ప్రభుత్వం వారు ఒక పేరు పెట్టారు కాబట్టి ఆ పేరు ప్రక్కన కాదు, ఆ పేరుకు ముందే తిక్కన గారి పేరు పెట్టాలని నా అభిప్రాయం. తిక్కన లేకపోతే తెలుగు భాష ఎక్కడ వుంది? తిక్కన లేక పోతే అసలు యూనివర్సిటీ అవసరం ఏం వుంది? ఆలోచించవలసిన అవసరం ప్రభుత్వం ముందు వుందని మనవి చేస్తూ ఎటువంటి పరిస్థితిలో నైనా ఆ పేరును పెట్టడానికి వీలుందేమో ఆలోచించవలసిందిగా మంత్రి వర్యులను కోరుతూ, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగా భవాని : ముందుగా అధ్యక్షుల వారికి ధన్యవాదాలు అవకాశం ఇచ్చినందుకు. ప్రియతమ ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డి గారు వచ్చాక ఆంధ్ర ప్రదేశ్ ఈ యూనివర్సిటీలను పెట్టడం ద్వారా నిజంగా విద్యాంధ్ర ప్రదేశ్ అయిపోయింది. ఐఐటి, బిట్స్ పిలానీని తేవడం , రాజీవ్ నాలెడ్జ్ యూనివర్సిటీని తేవడంతోబాటు, ఇప్పుడు ఈ యూనివర్సిటీలను తేవడం ద్వారా నిజంగా విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారు. దీనికి హృదయ పూర్వకంగా, ముఖ్యమంత్రి గారిని, మంత్రి వర్యుల వారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. మరొకటి రామయ్య గారు అన్నట్లుగా ఇన్ని యూనివర్సిటీలు వచ్చాయి, నా చిన్న సూచన ఏమిటంటే, దేశంలోని ఐఐటిలు గాని, బిట్స్ పిలానీ గానీ 3 వేలుంటే సీట్లుంటే, అందులో ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులకు 500 , 500 చొప్పున సీట్లు వస్తున్నాయి. అంటే ఎక్కువ శాతం ఆంధ్ర ప్రదేశ్ నుంచే విద్యార్థులు వస్తున్నారు. రామయ్య గారికి ఈ విషయం బాగా తెలుసు. ఇంజినీర్సు, డాక్టర్సు బాగా వుంటున్నారు. కాని రీసర్చ్ స్కాలర్స్ కావాలి. ఐఐటి లను, బిట్స్ పిలానిని ఎందుకు విద్యార్థులు ప్రిఫర్ చేస్తారంటే , అక్కడ క్రియేటివిటీకి ఎట్మాస్ఫియర్ బాగుంటుంది. ఎందుకంటే స్టూడెంట్ ఏదైనా ఇన్వెంట్ చేయవచ్చు. తాను చదువుకున్న చదువుతో ఏదైనా కొత్త దానిని కనిపెట్టాలంటే అవసరమైన పరిస్థితులు అక్కడ వుంటాయి. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుంటుంది. కాని అలాంటివి ఇక్కడ వున్న ఈ ఇంజినీరింగ్ కాలేజీలలో చాలా తక్కువ అవకాశం వుంటుంది. ఇప్పుడు ఇచ్చిన ఈ యూనివర్సిటీలు బాగున్నాయి. దీనికి తోడు ఎడిషినలుగా రామయ్య గారు అన్నట్లు రీసెర్చ్ ఓరియెంటెడ్ కాలేజీలు వుంటే చాలా బాగుంటుంది. ఎందుకంటే ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్సులో నాలెడ్జి ఎక్కువ వుంది, చాలా బాగుంది. వారు ఆ నాలెడ్జితో ఇంకా కొత్త వాటిని ఇన్వెంట్ చేసే శక్తి వారికి వుంది. కాబట్టి ఆ దిశగా కూడా ప్రయత్నం చేయాలని, ఎందుకంటే సైన్సులో ఎమ్ఎస్‌సి చేస్తున్నారు గాని, ఫర్దర్‌గా ఏదైనా చేయాలంటే ఒక్క బెంగుళూరులోనే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఒక ఇనిస్టిట్యూట్ మాత్రమే వుంది గాని, మిగతా ఎక్కడా లేవు. ఈ రోజు వై.ఎస్. గారు ఎన్నో క్రియేట్ చేస్తున్నారు. ఆయన అసాధ్యమైన వాటిని సుసాధ్యం చేసే ముఖ్యమంత్రి గారు. ఆయనకు ఇది సాధ్యమైనదే. కాబట్టి క్రియేటివిటీకి వీలున్న ఈ రీసెర్చ్ కూడా దీనిలో పెట్టాల్సిందిగా నేను మనవి చేసుకుంటున్నాను.

నేను బి.ఏ తెలుగు లిట్రేచరు చేశాను. మా నాన్నగారు కంబాల కృష్ణ మూర్తి గారి గురించి కూడా మీకు బాగా తెలుసు. భారతం బాగా ఔపోసన పట్టిన ఆయన అన్ని పద్యాలు వారికి వచ్చు. భారతం పంచమ వేదం అండీ. అలాంటి 18 పర్వాలున్న భారతాన్ని మనం చూస్తే, అందులో 15 పర్వాలు

తిక్కనామాత్యులు రచించారు. అది చాలా గొప్ప విషయం . ఆ విధంగా ఆ తిక్కన గారిని మనం స్మరించుకోవడం తెలుగు జాతి యొక్క గౌరవాన్ని పెంచుకున్నట్లు అవుతుంది. అలాంటి తిక్కన గారి యొక్క పేరును, సంస్కృతం భారతాన్ని చక్కటి తేట తెలుగులో రచించిన తిక్కన గారి పేరును యూనివర్శిటీకి ఏ విధంగా పెడతారో గాని పెట్టినట్లైతే మేం చాలా సంతోషిస్తాము. ఆ విధంగా మనం చేస్తే ఆయనను మనం గౌరవించినట్లు అవుతుంది. అలా చేసినట్లైతే అక్షర జ్ఞానం వున్న, లిట్రరీ జ్ఞానం వున్న , ఒక కవి కూతురిగా నేను చెప్పేదేమంటే ఆయనను , ఆయన పేరును దయచేసి పెట్టండి. పెడితే నేను చాలా సంతోషిస్తాను. అది నా విన్నపం అండీ. ఆయన పేరును పెట్టడం మనం మరచిపోతే నిజంగా మనం తెలుగు వాళ్లం అనిపించుకోమండి.

సా.5.40

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులలో చాలా మంది అనుభవశాలురు, వారి ఆలోచన అంతా కూడా ఇప్పుడు ఇక్కడ చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఈ ప్రభుత్వం, ప్రభుత్వ నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు విద్యారంగంలో తీసుకున్న నిర్ణయాలకు హర్షించిన గౌరవ సభ్యులందరికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఒక్కొక్కరు వారి యొక్క అనుభవంతో చాలా సంగతులు చెప్పారు. తిక్కన విషయంలో నిజమే.. చాలా మందికి తిక్కన అంటే గౌరవ ఉంది. వారిని ఏదోవిధంగా, నెల్లూరుకు సంబంధించిన, అక్కడ వారి పేరు పెట్టడం జరుగుతుంది. తిక్కనను మరిచిపోయే ప్రశ్నే లేదు. వారి ల్యాంగ్వేజేస్ గాని, అకాడమిక్ బిల్డింగ్స్ గాని, వారి పేరుతో పెట్టడం జరుగుతుందని ఈ సభాముఖంగా చెపుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావుః దయచేసి ఆ పనిచేయకండి, యూనివర్శిటీకి గాని, ఏదైనా పెద్దదానికి ఆయన పేరు పెట్టండి. అంతేతప్పా, బిల్డింగులకు ఆయన పేరు పెట్టి, ఆయన స్థానాన్ని దించకండి, దించకండి.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, యూనివర్శిటీలో రిసర్చ్ అండ్ డెవలప్మెంట్ పెట్టాలని చెప్పి, Conventional Universities అయినా కూడా, ఆ యూనివర్శిటీలో కూడా రిసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఉంటుంది. ప్రభుత్వం కూడా Centre of Excellence Focus చేస్తూ, రిసర్చ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. తరువాత గవర్నమెంట్ పాలసీ కూడా, వీకర్ సెక్షన్స్ నుండి వైస్-చాన్సలర్ని పెట్టాలనే, ఆలోచనతోనే పెట్టడం జరిగింది. ప్రస్తుతం, 9 మంది బి.సిలకు, నలుగురు ఎస్సీలకు మరియు ఒకటి మైనారటీలకు వైస్-చాన్సలర్గా అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ యూనివర్శిటీలు అన్నీ కూడా new programmes, క్రొత్త innovations relevant in the State. తరువాత, ఆ రీజన్లకు సంబంధించినవన్నీ కూడా, దేశంలో ఉండేవన్నీ కూడా చేయడం జరుగుతుంది. ముఖ్యంగా, మిగతా యూనివర్శిటీస్, స్పోర్ట్స్ యూనివర్శిటీస్ కూడా ఉండాలని కొంతమంది గౌరవ సభ్యులతోబాటు సభ్యులు బి.కమలాకర్రావుగారు కూడా చెప్పడం జరిగింది, చాలా వరకు ఏర్పాటుచేయడం జరిగింది. వేదిక్ యూనివర్శిటీగాని, శాన్స్క్రిట్ యూనివర్శిటీ గాని ఇవన్నీ కూడా తిరుపతిలో పెట్టడం జరిగింది. అదేవిధంగా, గిరిజన యూనివర్శిటీ కూడా, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలో ఉంది. రాజీవ్ గాంధీగారు, ఇందిరా గాంధీ గారు ఉన్నప్పుడు కూడా ఆ డిమాండ్ ఉంది. కాబట్టి, అవి కూడా చేయడానికి ప్రయత్నం చేస్తామని సభాముఖంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా, ఈ ఆంధ్రప్రదేశ్లో విద్యారంగంలో

జరిగేటువంటి అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చుకున్నందుకు చాలా సంతోషం, వారికి మరొకమారు నా అభినందనలు తెల్పుతూ, ఇప్పుడు amendment ను ప్రవేశపెడుతున్నాను.

I beg to move the following official amendment:

"That in Column 4 against Sl.No. 13 of Sub-Clause 2 of Clause 2 for the word "Krishna" substitute " Machilipatnam" and in Column No.3 against Sl.No. 15 for the word "Nellore" substitute "Potti Sriramulu Nellore"

(తిక్కన పేరు కూడా చేర్చాలని కోరుతూ, సభ్యులు శ్రీ దాచూరి రామి రెడ్డి మరియు శ్రీ వి.బాల సుబ్రమణ్యం లచే సభకు అంతరాయం)

శ్రీ ఆర్ . చెంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యుల యొక్క ఫీలింగ్స్ కూడా దృష్టిలోపెట్టుకొని, తప్పక తిక్కన పేరును ఏదోవిధంగా తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ వి.బాల సుబ్రమణ్యంః అధ్యక్షా, తిక్కన గారు మా జిల్లాకు చెందిన మహా కవి, మీ కవి ఎవరు? అని మీరు ఇతర దేశానికి వెళ్లినప్పుడు ఎవరైనా అడిగితే, మొట్టమొదట చెప్పాల్సిన పేరు తిక్కన. ఆ తిక్కనను గౌరవించ కుండా....(మైక్ కట్ అయ్యింది)

శ్రీ ఆర్ . చెంగారెడ్డిః అధ్యక్షా, తప్పక ఇది కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

శ్రీ వి.బాల సుబ్రమణ్యంః ఏదో బిల్డింగులకు ఆయన పేరును పెట్టడం కాదు.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామి రెడ్డిః అధ్యక్షా, మేము అమెండ్‌మెంట్ ఇచ్చాము. ఆ అమెండ్‌మెంట్‌ను చేర్చలేదు.

MR.CHAIRMAN: There is no amendment other than the official amendment brought forward by the Government.

శ్రీ వి.బాల సుబ్రమణ్యంః అధ్యక్షా, పరిశీలిస్తామని కూడా మంత్రిగారు చెప్పలేరా.. చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ః పరిశీలిస్తామని చెపుతున్నారు కదండి.

శ్రీ ఆర్ . చెంగారెడ్డిః అధ్యక్షా, పేరు మార్చడానికి కాదు, తప్పక తిక్కన పేరు ఏదోవిధంగా, మేము గౌరవించడం, పరిశీలించడం, పరిశీలన చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

నేను ఇంతకు ముందే చెప్పాను. ఇంకా చాలా యూనివర్సిటీలు వచ్చేదున్నవి, ఏదోవిధంగా, తిక్కన పేరును తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తాము.

(అంతరాయం)

MR.CHAIRMAN: Yesterday itself, I have made an announcement that any amendment should reach me before 1.00 p.m.. But, so far I have not received anything from your side. If somebody had given me something, I would have considered it.

ఇంపార్టంట్ అన్నప్పుడు ముందుగా ఎందుకు ఇవ్వలేదు? హౌస్ ముందుకు రావాలి కదా? Now you are coming forward with an amendment, but it is for the Government to consider it.

(అంతరాయం)

సా. 5.50

శ్రీ కొణతాల రామకృష్ణః అధ్యక్షా, మీ ద్వారా పెట్టుకున్న సూచన సభ్యులకు మా సహచర మంత్రిగారు స్పష్టంగా సభలో ఉన్నటువంటి అందరి తాలూకు ఉద్దేశ్యాన్ని తప్పనిసరిగా గౌరవిస్తాం అని చెప్పారు. అప్రాప్రియేట్ టైంలో ఆ యొక్క హోదాకు తగినట్లుగానే ఆ పేరు పెట్టడానికి ఇంకా చాలా సంస్థలు వస్తున్నాయి, ఈ సంస్థతో ఆగిపోయేది కాదు, ఇంకా మంచి మంచి యూనివర్సిటీస్ వస్తాయి, ఆ విధంగా కొత్త సంస్థలు వచ్చినప్పుడు సరైన టైంలో వారి హోదాకు సరిపడేటట్లుగా ఆ పేరు పెట్టే విషయమై పరిశీలించి అతని పేరు పెట్టే ఆలోచన తప్పని సరిగా చేస్తామని స్పష్టంగా చెప్పారు . ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు ప్రతి జిల్లాలో ఒక యూనివర్సిటీ పెడతామన్నారు . నెల్లూరు జిల్లాలోనే ఇంకా వేరే పెద్ద పెద్ద సంస్థలు పెట్టేవి చాలా ఉన్నాయి . వేరొక సంస్థకు క్యాబినెట్‌లో మాట్లాడుకొని తప్పనిసరిగా విద్యా సంస్థకే తిక్కన పేరు పెడతాం .

(గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రమన్యం, దాచూరి రామిరెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఆర్ చెంగా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొంత మంది వాకౌట్ చేశారు . తిక్కన అందరికీ కావలసినవారు, అందరివాడు కాబట్టి నా సహచర మంత్రిగారు కూడా చెప్పారు. ఇప్పుడు ఎన్నో కొత్త యూనివర్సిటీస్(languages universities) రాబోతున్నాయి, ఈ విధంగా కొత్త యూనివర్సిటీ వచ్చినప్పుడు తప్పని సరిగా తిక్కన పేరు పెట్టడం జరుగుతుంది . దాన్ని క్యాబినెట్‌లో కూడా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం . కాబట్టి గౌరవ సభ్యులు అసంతృప్తి పడవలసిన అవసరం లేదు . దీన్ని గురించి తప్పక ఆలోచన చేయడం జరుగుతుంది అధ్యక్షా .

MR.CHAIRMAN: Now the question is :

"That the Andhra Pradesh Universities (Amendment) Bill 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: I shall now put the Clauses to vote. There is one Official Amendment to Clause –2.

## OFFICIAL AMENDMENT TO CLAUSE-2

SRI R.CHENGA REDDY: Chairman Sir, I beg to move the following amendment:

"That in Column 4 against Sl. No. 13 of Sub-Clause 2 of Clause 2 for the word "Krishna" substitute "Machilipatnam" and in Column No.3 against Sl.No. 15, for the word "Nellore" substitute "Potti Sriramulu Nellore".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That in Column 4 against Sl.No. 13 of Sub-Clause 2 of Clause 2 for the word "Krishna" substitute "Machilipatnam" and in Column No.3 against Sl.No. 15, for the word "Nellore" substitute "Potti Sriramulu Nellore".

(ౖఅక్షఖిఉ)

The Motion was adopted and the amendment was carried.

MR.CHAIRMAN: Now, the question is:

"That the Clause –2 as amended do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted as the Clasue-2 as amended was added to the Bill".

## CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.CHAIRMAN: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI R.CHANGA REDDY: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill 2008 be passed.

MR.CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill 2008 be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**ఇ) 2008, ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతముల గరిష్ట పరిమితి) (రెండవ సవరణ) బిల్లు (ఎల్.సి బిల్లు నెం . 2)**

**(ఆమోదించబడినది)**

SRI DHARMANA PRASADA RAO(MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill 2008.".

MR.CHAIRMAN: Motion moved. The question is :

"That Leave be granted to introduce the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill 2008.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill 2008 be taken into consideration.

MR.CHAIRMAN: Motion moved.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, నేడు గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్దయెత్తున పట్టణ ప్రాంతాలకు పౌరులు వలస వచ్చే కార్యక్రమం జరుగుతుంది . అది ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాదు దేశంలో, ప్రపంచంలో కూడ ఈ యొక్క పట్టణీకరణ అనేది వేగవంతంగా జరిగిపోతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొన్ని పట్టణాలు పెద్దయెత్తన పాపులేషన్ పెరిగిపోతోంది, వారి అవసరాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయవలసిన అవసరం వచ్చింది . ఈ నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ నోటిఫైడ్ ఏరియాస్‌లో చేపట్టిన కొన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు అవసరమైన భూమి సేకరించినప్పుడు ఒక అవసరం పడింది . 1973 సంవత్సరంలో తీసుకువచ్చిన అగ్రికల్చరల్ అర్బన్ ల్యాండ్ సీలింగ్‌కు సరెండర్ చేయాల్సిన ఎక్సెస్ ల్యాండ్స్ యుటిలైజ్ చేసుకున్నప్పుడు ఇలాంటి అర్బన్ ల్యాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఉపయోగించాల్సి వచ్చినప్పుడు Sec.14(6) క్రింద మూడవ క్లాజ్‌ను యాడ్ చేయడం అవసరమని చెప్పి ఈ యొక్క అమెండ్‌మెంట్ బిల్లు తీసుకురావడం జరిగింది . అందుచేత పెద్దయెత్తున పట్టణానికి తరలి వస్తున్న ప్రజల అవసరాలను, సౌకర్యాలను సమకూర్చాలన్న లక్ష్యంతో ఈ అమెండుమెంటు ప్రతిపాదించం జరిగింది . ఇది కేవలం అర్బన్ ప్రాంతాలకు సంబంధించినదే . ఈ యొక్క అమెండుమెంటు ద్వారా సంక్రమించిన అవకాశాలు ఇతర రూరల్ ప్రాంతాలకు ఉపయోగించడానికి వీలు పడదు, ఇది ఒక విశాల ప్రయోజనం కోసం ఉద్దేశించబడింది . సభ్యులు ఈ విశాల ప్రయోజనాన్ని అర్థం చేసుకొని ఆమోదించాలని కోరుతున్నాను .

SRI DADI VEERABHADRA RAO: సార్, ఆర్డినెన్సును 16 ఆగస్టు, 2008 లో promulgate చేశారండి. According to Art. 213 of the Constitution of India, if at any time, except when the Legislative Assembly of a State is in Session, or where there is a Legislative Council in a State, except when both Houses of the Legislature are in Session, the Governor is satisfied that circumstances exists which render it necessary for him to take immediate action, he may promulgate such Ordinances as the circumstances appear for him to require.

రాజ్యాంగంలో ఆర్డినెన్సును ఇవ్వడానికి కూడా కొన్ని పరిధులు పెట్టారు . ఆగస్టులో సెషన్ వస్తుందని తెలుసు . 16వ తారీఖున ఆర్డినెన్సు ఇష్యూ చేశారు . ఈ సెషన్‌లో బిల్లు పెట్టొచ్చు . బిల్లు పెట్టవలసిన పరిస్థితులు ఉన్నప్పటికీ డిసెంబర్ 19 వ తారిఖున అసెంబ్లీకి, కౌన్సిల్‌కు నోటిఫికేషన్ ఇచ్చారు . ఇటువంటి పరిస్థితిలో ఆర్డినెన్సు ఇష్యూ చేయడం అనేది అవసరం లేదనే భావన కల్గుతుంది . కాబట్టి భవిష్యత్తులో అయినా రాబోయే సెషన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఆర్డినెన్సులు వేరుగా ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . అర్జన్సీ ఉంటే పరవాలేదు, ఈ ఆర్డినెన్సుకు అంత అర్జన్సీ కూడా ఏం లేదనుకుంటాను .

MR.CHAIRMAN: According to Government, execution urgency ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు: According to government కూడా దాని urgency ఏమిటో explain చేయాలి కద సార్. దాని అర్జన్సీ ఏమిటో explain చేయమనండి సార్ . పది రోజులలో ఎన్ని transactions అయ్యాయో దాని తాలూకు necessity ఏమిటో కూడా వారు చెప్పాల్సిన అవసరం ఉంది, అది చెప్పాలని కోరుతున్నాను . Land Reforms Amendment Act అంటే ఒక రకంగా చూసినట్లైతే మళ్లీ దళిత వర్గాల తాలూకు హక్కులను హరించడమే . ఒరిజినల్‌గా ఈ యొక్క చట్టం తాలూకు అభిప్రాయం ఏమిటంటే Urban land agglomeration లో Urban అవనివ్వండి Rural అవనివ్వండి వ్యవసాయ భూమి . Surplus land ఎప్పుడైతే ప్రభుత్వం తీసుకుందో lands అన్నీ surrender అయ్యాయో వాటిని పూర్తిగా ప్రభుత్వం స్వంత వినియోగం కోసం ఖర్చు పెట్టవలసిన హక్కు లేదు . వీటిలో 50% ల్యాండును SC, ST ల తాలూకు ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టాలన్నది నిబంధన మరియు రూల్ ఉంది . Sec.14(6) clause-2 ప్రకారం SC, STలకు 50% ఖర్చు పెట్టాలని ఉంది .

సా. 6.00

దాంట్లోనే ఉంది. యస్.సి., యస్.టి. లకు 50% ఖర్చు పెట్టాలని, మిగిలినటువంటి 50%లో 2/3 వంతు బి.సి.లకు ఉపయోగించాలని, అప్పటికి మిగిలినటువంటి 1/3 వంతు భూమిని ప్రభుత్వ ప్రయోజనాల కోసం, for the benefit of the communityకి ఈ భూమిని రిజర్వు చేసి వుంచాలని చాలా స్పష్టంగా యాక్ట్‌లో చెప్పడం జరిగింది. గతంలో ఎప్పుడో ఈ చట్టాన్ని తయారు చేసి వుంటారు. ఇవాళ ఆ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చి, దీన్ని యస్.సి., యస్.టి., బి.సి. కులాల ప్రయోజనాలకు, బాగా ఇతర కమ్యూనిటీస్ యొక్క ప్రయోజనానికి ఉపయోగపడేటటువంటి భూమిని తీసుకుని వచ్చి దీన్ని "we shall utilize or sell such lands in the notified areas of Urban Development Authority or authorities for infrastructure Development or any such public purpose" అన్నారు. ఇది ప్రభుత్వ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటే మంచిది. కానీ, ప్రభుత్వ ప్రయోజనాల కోసం కాదిది. అమ్మకం కొరకు ఉపయోగించే పరిస్థితి ఇందులో చాలా స్పష్టంగా యాక్ట్‌లో కల్పించడమనేటటువంటిది జరిగింది. దీన్ని కేవలం నేరుగా ఈ భూములను కూడా అమ్మేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. Statement of objects నందు చాలా క్లియర్‌గా వ్రాశారు. "It will enable the Government to utilize such lands by way of sale also besides the distinct provenance in the Section". అంతే కాకుండా మీరు ఇందులో చాలా స్పష్టంగా వున్నారనిపిస్తోంది. ఈ భూములను ఖచ్చితంగా అమ్మేయడానికే ఈ సెక్షన్‌కు అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం అనేది జరుగుతోంది. అంటే ఇందులో ప్రజా ప్రయోజనాలు ఏవైతే వున్నాయో వాటిని కూడా తుంగలో త్రొక్కి మరీ ఈ భూములపై కూడా ప్రభుత్వం కన్ను పడింది.ఇప్పటికే చాలా భూములు ఉన్నాయి.

ఇప్పుడు దీని తాలుకు అక్కడక్కడ మిగిలి వున్న భూముల్ని ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటే బాగుంటుంది. ఎందుకంటే భవిష్యత్తులో ఏ భూమి దేనికి పనికి వస్తుందో దాన్ని అవసరానికి ఉంచాల్సిన అవసరం, బాధ్యత ప్రభుత్వానికి వుంది. అట్లాగాక మొత్తం భూముల్ని మిగిల్చకుండా అమ్మేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే, భావి భవిష్యత్తులో ప్రజలకు గాని, ప్రభుత్వానికి గాని కావల్సినటువంటి భూములను ఇటువంటి అభిప్రాయం లేకపోతే ఇది భవిష్యత్తులో చాలా ఇబ్బందులు, నష్టం కల్గించే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఇది ఎట్టి పరిస్థితులలోనూ అభ్యంతరకరమైన అమెండ్‌మెంట్, దీన్ని తప్పనిసరిగా పబ్లిక్ ఇంటరెస్టును jeopardize చేసేటటువంటి సెక్షన్స్ ఇవి. అంతే గాకుండా ఇందులో వున్న గమ్మత్తేంటంటే ఇవాల్టి నుండి ప్రాస్‌పెక్టివ్‌గా ఇవ్వలేదు దీన్ని. retrospective effect అని అన్నారు. ఎప్పటి నుండంటే, 1st Day of January, 2004. నాలుగు సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయి, అప్పటి నుండంటే, ఈ లోపల retrospective effect అని ఇవ్వడానికి గల కారణాలేమిటి. దీనికి సరైన explanation ఇవ్వాల్సినటువంటి అవసరం వుంది. ఇందులో అభ్యంతరకరమైన అంశం ఉంది. యాక్ట్ ఆమోదం పొందాలంటే prospective effectగా వుండాలి. కానీ retrospective effectగా పెట్టి సభ ఆమోదం పొందాల్సినంత necessity ఏమి వచ్చింది. అందులో ఏమి గమ్మత్తు వుంది. ఏమైనా దాని వెనుక ప్రభుత్వానికి భావాలున్నాయా, ఇంటెన్షన్స్ వున్నాయా, మోటివ్స్ వున్నాయా అనేది తెలియజెప్పాల్సిన అవసరం వుంది. అట్లాంటిది ఏమి లేకుంటే ఎందుకు retrospective అనే మాట వాడారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఇవాల్టి నుండి పెట్టండి లేదా ఇంతకు ముందే చేసిన దాంట్లో ఈ యాక్ట్ క్రిందకు వచ్చే భూముల్ని అమ్మేశారా. retrospective effect అని మీరు దీంటో incorporate చేశారా. దాన్ని మంత్రి గారు explain చేయాల్సినటువంటి necessity వుందని తెలియపరుస్తూ, ఆర్డినెన్స్ ఏది ఏమైనప్పటికి కూడా ప్రజా ప్రయోజనాలకు, ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వున్నటువంటి అమెండ్‌మెంట్ కాబట్టి దీన్ని మేము తెలుగుదేశం పార్టీ తరుపున మా అభ్యంతరాన్ని తెలియపరుస్తున్నాం.

శ్రీ షేక్ హుస్సేన్: అధ్యక్షా, మిగులు భూములను ప్రజా ప్రయోజనాల కోసం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఉపయోగించడం జరుగుతుందనేది ఈ బిల్లు యొక్క ప్రధానోద్దేశం.

MR. CHAIRMAN: You are supporting the Bill.

శ్రీ షేక్ హుస్సేన్: Yes, I am supporting the Bill. హృదయ పూర్వకంగా నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను. ఎందుకంటే బిల్లును ప్రవేశ పెడుతూ మంత్రి గారు ఒక మాట చెప్పారు. ఎందుకంటే ఈ రోజున పట్టణాలు అతి వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయి. అటువంటప్పుడు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వచ్చినటువంటి ప్రజానీకానికి ఖచ్చితంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. కావున, ప్రభుత్వం alternative గా ఆ విధమైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరముంది. దాన్ని ఒకసారి ఆలోచించండి. ఎందుకు 2004 నుండి అని ప్రవేశ పెట్టినారు. ఎందుకు చేస్తున్నారని ప్రభుత్వాన్ని శంకించవల్సినటువంటి పరిస్థితి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. కావున ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, నాకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వండి. లిస్టులో నా పేరు ఇన్‌క్లూడ్ అయింది. ప్రొటెస్ట్ చేయాలి.

మిస్టర్ ఛైర్మన్: నాగేశ్వరరావు గారు కూర్చోండి. నేను అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి. కమలాకర్‌రావు గారు చెప్పండి.

SRI B.KAMALAKER RAO: Sir, I stand here to support the bill for its aims and objects. Sir as the Minister said, there is migration of people from the rural areas to cities, which we cannot at this point of time stop. Today, we have not many facilities for the migrated people in the cities. In that context, when Government is coming for the amendments, certainly we have to support. Sir, while supporting, I would also ask this Government to take care of the demands taken on the necessities of the urban areas. When, they are giving the lands for Housing development, they have also to impose certain conditions for sufficient play grounds, community centres. They have to put conditions for creation of certain portion of the land to the community areas in respective localities. To that extent, the Government should certainly come forward with a specific policy from the Ministry of Revenue. There is one experience from our side ie., the Apollo Hospital land was allotted by the Revenue Department. But, now, it is under the purview of the Ministry of Health. When we were pursuing the matters of Health, the Minister for health and Secretaries were telling that they were not having those conditionalities with them.. Because it is the Collector of Hyderabad, who has executed the agreement for giving facilities for below poverty line patients in certain percentage, that is not vested with the Ministry of Health. The agreement is between Revenue Department and the Hospital, and now who has to implement that. Administrative wise, it is the Ministry of Health, but they say that they don't have the power of the agreement. So,. I request this Government to come forward with a specific conditions and if there are anomalies, I request this Government to come forward with suitable amendments.

**సా.6.10**

అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్‌ను నేను అపోజ్ చేస్తున్నాను. పబ్లిక్ పర్పస్ కొరకు యుటిలైజ్ చేయడానికి నేను వ్యతిరేకిని కాదు. ఒకవేళ రెవిన్యూ మినిస్టర్‌గారు అంత పర్టిక్యులర్‌గా ఉంటే, ఇందులో మూడవ అమెండ్‌మెంట్‌లో Sell అని తీసేసి, to utilise అని పెడితే బాగుంటుంది. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో గాని, రాష్ట్రంలో గాని మంచి వాతావరణంలో లేదు. ప్రభుత్వ భూముల్ని అమ్ముకొని గవర్నమెంట్ డబ్బులు చేసుకుంటున్నదనే ఒక జనరల్ ఇంప్రెషన్ సామాన్య ప్రజల్లో కల్గుతోంది. పబ్లిక్ పర్పస్ కోసం యుటిలైజ్ చేసుకోవడానికి మాకేమి అభ్యంతరం లేదు. అయితే objects and reasons లో for sale అని పెడితే అది నష్టానికి దారి తీస్తుంది. ఈ గవర్నమెంట్ ఇంకా పేద వాళ్లకు అది చేద్దాం, ఇది చేద్దాం అని చెబుతున్నది. నాకు తెలిసినంత వరకు ప్రతిసారీ 8 వేల కోట్ల రూ.లు బడ్జెట్‌లో పెడుతున్నారు. ఈసారి 10 వేల కోట్లు earmark చేస్తున్నాం "by way of selling public property" అని అన్నారు. ఇది సరైంది కాదు. ఆ intention సరైనది కాదు. ప్రాపర్టీస్ అమ్ముకోవడం కాదు. పబ్లిక్ యుటిలైజ్ కోసం చేద్దాం పేద వాళ్ల గురించి, లేకపోతే కమ్యూనిటీ అవసరమైన దాని గురించి దేనికైనా ఈ ల్యాండ్‌ను ఉపయోగించుకోవడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. అయితే జనరలైజ్ చేసి పర్మిషన్ తీసుకోవడం సరైంది కాదు. Sell అనే దాన్ని జనరలైజ్ చేసి ఈ బిల్లు ద్వారా పర్మిషన్ తీసుకోవడం సరైంది కాదు. కాబట్టి ఈ అమెండ్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకవేళ కన్సిడరేషన్ సమయంలో మంత్రిగారు ఏదైనా విజ్ఞతతో రీకన్సిడర్ చేస్తారనుకుంటున్నాను. లేకపోతే మాత్రం we will protest.

శ్రీ డి. రామిరెడ్డి : నాగేశ్వరరావుగారు చెప్పిన దాంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గవర్నమెంట్‌కు ఎప్పుడూ అధికారం ఉంటుంది ఏ స్థలం అయినా సరే అక్వయిర్ చేసి, వాడుకోవడానికి. ఇన్ని సంవత్సరాల నుండి ఆ అధికారాన్నే ఉపయోగించుకుని మనం యూనివర్సిటీలు, కాలేజీల బిల్డింగులు కట్టుకుంటున్నాము. ప్రత్యేకించి సెల్ అని కావాలనే పెట్టారు. ప్రభుత్వానికి ఉద్దేశ్యం sell అనేదే. అందువల్ల, ఇన్ని సంవత్సరాల నుండి ఏ పద్ధతి అయితే అవలంభిస్తున్నారో అదే పద్ధతి ఇక ముందు కూడా పాటించండి. కాబట్టి ఈ అమెండ్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. అవసరం ఉన్నప్పుడు, బీద వాళ్లకు భూమి ఇవ్వాలన్నప్పుడు భూమి సేకరిస్తే, దాన్ని పేదలకు పంచి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ హక్కు ప్రభుత్వానికి ఉంది. కరెంట్ ఫ్రీగా ఇస్తున్నారు. జలయజ్ఞం చేస్తున్నారు. అనేక రకాలుగా డబ్బు ఖర్చు పెడుతున్నారు. అయితే భూముల్ని అమ్మినప్పుడే ఆదాయం పెరిగి, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడానికి వీలవుతుంది. అయితే ఏ ప్రాంతంలో అమ్మారు, ఎక్కడ డెవలప్ చేశారు అన్నది వేరే భాగం. అయితే భూముల్ని అమ్మవద్దు అని చెప్పడం సరైంది కాదు. అవసరం ఉన్న చోట భూముల్ని అమ్మవలసిందే. డెవలప్ చేయవలసిన చోట డెవలప్ చేయవలసిందే. పేద వాళ్లకు కావాలంటే మళ్లీ కొంటారు, మళ్లీ డిస్ట్రిబ్యూట్ చేస్తారు. కాబట్టి నేను దీన్ని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం ఎంత పోరాటం జరిగిందో మీ అందరికీ తెలుసు. భూ పోరాట ఫలితంగానే సీలింగ్ యాక్ట్ వచ్చింది. ఆ సీలింగు యాక్ట్ ద్వారా ఏ భూమి అయితే తీసుకోబడుతున్నదో దాన్ని ఆ రైతులకు, కౌలుదార్లకు ఇచ్చినట్లయితే బాగుంటుంది. కాని దీంతో అమ్ముకోవడానికి అధికారం ఇవ్వడం మాత్రం సరైన పద్ధతి కాదు. ఒక చారిత్రాత్మక పోరాట ఫలితంగా, ఆ పోరాటాన్ని చూసిన పి.వి. నరసింహారావు ఆ చట్టాన్ని తీసుకుని వచ్చారు. అటువంటి భూపోరాట ఫలితంగా ఏర్పడిన చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇటువంటి సవరణ చేయవద్దనేది నా భావనగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్ సీతారాములు : అధ్యక్షా, ఈ బిల్లును మా పార్టీ వ్యతిరేకిస్తోంది. కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ప్రభుత్వం ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా భూములన్నింటిని అమ్మేస్తున్నారు. కాబట్టి ఉన్న సవరణలు తీసేస్తే.....

(లేకపోతే మీరు జండాలు నాటుతారు అని ట్రెజరీ బెంచీల నుండి ఒక గౌరవ సభ్యుడు అన్నారు)

అవును. జండాలు నాటిన భూములను ఇవ్వండి. అది మాత్రం ఇవ్వరు. అందుకనే అటువంటి నిబంధనలు తీసేస్తే, ఈ ప్రభుత్వం మరింత విచ్చలవిడిగా అమ్మే ప్రమాదం వస్తుంది. అందుకని ప్రజల అవసరాల కోసమే ఆరోజుల్లో ఉన్న పెద్ద మనుష్యులు ఇటువంటి చట్టాల్ని చేశారు. కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఛైర్మన్ సార్, గౌ.సభ్యులు ప్రాథమికంగా అపార్థం చేసుకున్నారనేది నా అభిప్రాయం. ఇదొక ప్రాక్టికల్ అప్రోచ్. భూములు అమ్ముకొని, సొమ్ము చేసుకోవడం అనేది ప్రధానం కాదు ఇక్కడ. నిజానికి ఈ ప్రభుత్వం యొక్క ఈ నాలుగున్నర సంవత్సరాల performance చూసే ఉంటారు. నిజంగా మీరు హృదయపూర్వకంగా చెప్పండి పేదలకు వ్యతిరేకంగా ఉందా ఈ ప్రభుత్వం? లేదు. ఎందుకు

లేదు అంటున్నాను అంటే, 6 లక్షల 38 వేల ఎకరాల భూ పంపిణీ చేసి, దాన్ని డెవలప్ చేయడానికి అవసరమైన వనరులు సమకూర్చి వారి హోదా పెంచడానికి ఉన్న ప్రభుత్వం బీదలకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వమా? 80 లక్షల మంది ఇళ్లు లేని నిరుపేదలు ఉంటే, ప్రభుత్వ భూములు లేని గ్రామాల్లో కూడా నేరుగా బడ్జెట్‌లో సపోర్టు ఇచ్చి వారికి భూమిఇచ్చే కార్యక్రమం చేస్తోంది. ఇళ్లు కట్టించి ఇచ్చే కార్యక్రమం చేస్తుంటే, పేదలకు వ్యతిరేకంగా ఉందా ప్రభుత్వం? ఇక్కడ ఎందుకు ఈ పరిస్థితి వచ్చిదంటే, మీరు చూస్తున్నారు, హైదరాబాద్ గాని, విశాఖపట్టణాలు వంటి పట్టణాలన్నీ విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెద్దఎత్తున ప్రజలు ఇక్కడకు వలస వస్తున్నారు. వైద్య సదుపాయాల కోసం, ఉపాధి అవకాశాల కోసం. మీరు చెప్పుతున్న ప్రకారం అయితే అలాంటి వారి అవసరాలు తీర్చడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాదు. ఈ నాలుగు సంవత్సరాల్లో మేము చాలా ప్రాజక్టులు టేకప్ చేశాము. ఉదాహరణకు అవుటర్ రింగ్ రోడ్డు కోసం టేకప్ చేసినపుడు ఇలాగే అనేక రకాల అపోహలు రాష్ట్రమంతటా వచ్చాయి. నిజానికి అది ప్రజలకు వ్యతిరేకమనుకున్నారు. ప్రాజక్టు గురించి పూర్తి సమాచారాన్ని పౌరులందరికీ చెప్పిన తర్వాత ప్రజలు అంగీకరించే సందర్భం వచ్చింది ఇక్కడ. అది లేకపోతే రేపొద్దున హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ congestion పెరిగిపోతుంది. అయితే అవుటర్ రింగు రోడ్డు వస్తుందనే ధీమా ప్రజల్లో ఏర్పడి, హైదరాబాద్‌లో నివాసం ఏర్పరచుకునే అభిప్రాయం ప్రజల్లో కల్గుతోంది. అయితే ఇటువంటి ప్రాజక్టులను ఎందుకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏరియాల్లోనే చేసుకోవలసి వస్తుంది, మీరు లీజుకు ఇచ్చుకోండని అన్నారు. మాకేమి అభ్యంతరం లేదు. ఒక పర్టిక్యులర్ ప్రాజక్టు పబ్లిక్--ప్రయివేట్ పార్టనర్‌షిప్‌లో వచ్చినపుడు కొంత ల్యాండ్ వాళ్లకు అప్పజెప్పిన ప్రాంతంలో అక్కడక్కడ అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద ఉన్న భూమిని డిస్ట్రిబ్యూట్ చేయవలసి వచ్చినపుడు ఏ బ్యాంకు కూడా టోటల్ ప్రాజక్టుకు ఆర్థిక సహాయం చేయడానికి వీలుండదు. ఎందుకంటే ఈ చట్టం అనుమతించదు కాబట్టి. అటువంటి సందర్భంలో దీని అవసరం ఏర్పడింది కాబట్టి కేవలం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నోటిఫై చేసిన ఏరియాల్లో మాత్రమే ఇటువంటి ఫెసిలిటీస్ కావాలని చెప్పి ఈ సవరణ ద్వారా మిమ్మల్ని కోరడం జరిగింది. ఎందుకు ఇంత తొందరగా తీసుకుని వచ్చారని అంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ ఒక్క రోజును కూడా మేము వదిలిపెట్టేందుకు సిద్ధంగా లేము. లాల్‌బహుదుర్ స్టేడియం గ్రౌండ్‌లోనే ముఖ్యమంత్రిగారు ఒక డెసిషన్ తీసుకున్నారు. తీసుకున్న తర్వాత రైతులకు సంబంధించి ఉచిత విద్యుత్ ఇస్తే, ఎన్ని కనెక్షన్లకు ఉచిత విద్యుత్ ఇవ్వవలసి వస్తుంది, ఎంత విద్యుత్ అవసరం పడుతుంది, ఎంత క్రాస్ సబ్సిడీ ఇవ్వాలి అనే విషయాల గురించి కనీసం ఫైలు కూడా చూడలేదు. ఆ విషయం అప్పటికే అపోజిషన్ పార్టీల్లోనూ, ప్రజల మధ్య, రైతుల మధ్య నలుగుతున్నది కాబట్టి వెంటనే డెసిషన్ తీసుకోవడం జరిగింది. చాలా కాలం కిందటే ఈ ప్రాజక్టులన్నింటిని టేకప్ చేసి, అనేక రకాలైన క్లియరెన్సులు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వానికి ప్రాక్టికల్ అప్రోచ్ ఉంది. విశాలమైన ప్రయోజనం కోసం ముందుకు పరుగెడుతున్నది. అయితే గౌ.సభ్యులు మాట్లాడుతూ ఇంత హడావుడిగా ఆర్డినెన్స్ తీసుకుని రావలసిన అవసరం ఏమొచ్చింది అని అడిగారు. దీనివల్ల పది రోజులు save అయినా, ఆ పది రోజులు ఉపయోగించుకోవాలన్నదే ఈ ప్రభుత్వ ప్రయత్నం. ఒక ప్రాజక్టు క్లియర్ కావడానికి అనేక దేశీయ, విదేశీయ సంస్థలతో తంటాలు పడే పరిస్థితి ఉంది. మీ అందరికీ తెలుసు. ఆ ప్రయత్నంలో ఒక్క రోజు ఆలస్యం అయినా కొద్ది నెలలకు దారితీసే అవకాశం ఉంది. మీకు తెలియంది కాదు. అనేక సందర్భాల్లో మీరు చూశారు. అందుచేత అపార్థం చేసుకోవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. పేదలకు సంబంధించి అనుకూలంగా మాట్లాడిన సభ్యులకు మనవి చేసేదేమిటంటే నిజానికి ప్రభుత్వ భూమి గాని ల్యాండ్ సీలింగ్‌లో గాని వచ్చిన భూముల్ని భూమి లేని బీద ప్రజలకు డిస్ట్రిబ్యూట్ చేసిన సందర్భంలో ప్రభుత్వం వెనక్కి తీసుకోవలసిన పరిస్థితి వస్తే, on par with private lands వారికి ఎంత అయితే నష్టపరిహారం ఇస్తున్నామో, అంత ఇవ్వడానికి డెసిషన్ తీసుకోవడం జరిగింది ఈ ప్రభుత్వం. అటువంటి ఈ ప్రభుత్వాన్ని

పేదలకు వ్యతిరేక ప్రభుత్వంగా మనం గుర్తించగలమా? అంచేత ఏ నిర్ణయం తీసుకున్నా, పేద ప్రజల ప్రయోజనలకు వ్యతిరేకంగా ఎక్కడా లేదు. విశాల ప్రయోజనం కోసం సంబంధించినది ఇది. అంచేత ఈ చట్టం వల్ల పేదలకు అన్యాయం జరిగిపోతుందనే అపోహ ఉండవలసిన అవసరం లేదు. అలాంటి ప్రయోజనాల కోసం వచ్చింది కాదు ఈ ప్రాజక్టులు. 2004 నుండి చాలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజక్ట్స్ టేకప్ చేశాము. ఈ ప్రాజక్టులన్నీ ఇప్పుడు క్రియాశీలకమైన లెవల్‌కు వచ్చాయి. అయితే ఇలాంటి hurdles వల్ల ఆగిపోయాయి. ప్రభుత్వం ప్రాక్టికల్ డెసిషన్ తీసుకోకపోతే ఆ ప్రాజక్టులన్నీ ఆగిపోతాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏరియాల్లో ప్రజల అవసరాలు తీర్చడం సాధ్యం కాదు. ఇంకొకరు, ఇంకొకరు ఎవరు గవర్నమెంట్‌లో ఉన్నా , ఇటువంటి డెసిషన్స్ తీసుకోవలసిందే. అందుచేత ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొని వచ్చాము.

సా.6.20

దీనిని అపార్థం చేసుకోవద్దని మనవి చేస్తున్నాను. విశాల ప్రయోజనాల కోసం తీసుకొచ్చినది ఇది. సెక్షన్ 14 (సి) లో 3వ క్లాజు తీసుకురాకపోతే చాలా ప్రాజక్టులు ఆగిపోయే ప్రమాదం వుంది. దయచేసి దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని సభను, గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : మంత్రిగారు మా ఆవేదనను అర్థం చేసుకోవాలి. రంగారెడ్డి జిల్లాలో పెర్–ఫె–కాస్ ఏరియా వుండేది. అక్కడ మొత్తం భూములు నిజాం భూములే. అక్కడ ప్రజల యొక్క పరిస్థితి ఎట్లా వుందంటే, అక్కడ చాలా గ్రామాలను అర్బన్ ఏరియాల క్రింద తీసుకువస్తున్నారు. ఎన్నో రోజుల నుంచి ఆ భూములు సీలింగ్‌లో వస్తాయని అక్కడి ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం దానిని అమ్మేస్తే అక్కడి ప్రజల పరిస్థితి ఏమిటో ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేము క్లాజ్ 3ని యాడ్ చేసామేతప్ప, ఇతర ప్రయోజనాలను తీసెయ్యలేదు. క్లాజ్ 1, 2 లో వున్న ప్రయోజనాలు కంటిన్యూ అవుతాయి. ఇంతకు ముందు ల్యాండ్ సీలింగ్‌లో బీదలకు వుండే ప్రయోజనాలు, కమ్యూనిటీ ప్రయోజనాలు అట్లాగే వుంటాయి. మూడవ క్లాజును ఇటువంటి పరిస్థితుల కోసం పెట్టడం జరిగింది. పెట్టవలసిన అవసరం వచ్చింది. కొన్ని ప్రాక్టికల్ పర్పసెస్ కోసం పెట్టవలసిన అవసరం వచ్చింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారి స్థానంలో ఎవరు వున్నా కూడా వారు అట్లా వాదించాల్సిందే. వేరే మార్గం లేదు. మేము అర్థం చేసుకుంటాము. అపార్థం చేసుకునే పరిస్థితి లేదు. అందుకే విజ్ఞప్తి అంటున్నాను. మరీ మరీ ఆలోచించమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వంలో ఏవో కొన్ని పేర్లు వచ్చాయి. దీంతోపాటు చాలా పెద్దఎత్తున వందల వేల ఎకరాలు పెద్ద పెద్ద కంపెనీలకు ఇస్తున్నారని కూడా వుంది. హైదరాబాదు, విజయవాడ, వైజాగ్‌లలో, కార్పొరేషన్ ఏరియాలలో వేలం పెట్టిన సంఘటనలు చూసాము. బంజారాహిల్స్‌లో రు.1.4 లక్షల రూపాయలకు గజం ల్యాండ్ పలికింది. ఎకరం రెండు కోట్ల రూపాయలకు వెళ్లింది. ఖమ్మంలో 11 ఎకరాలు 13 కోట్లకు వచ్చింది. వందల వేల ఎకరాలు ఎక్కడ పడితే అటు పోవడానికి అవకాశం వుంది.

అట్లా వున్నా కూడా ప్రభుత్వం తనకు సంక్రమించిన భూమిని కారు చౌకగా కొంతమందికి ఇవ్వడానికి కూడా ఒక వైపున ప్రయత్నం జరుగుతోంది. ప్రభుత్వం తన ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్ నెరవేర్చుకోవడానికి ఆ భూములను ఉపయోగించుకోవాలి కాని, సేల్ చేసుకోవడానికి కాదని, ఆ విధంగా చేయవలసిన అవసరం లేదని నేను అభిప్రాయపడుతున్నాను. మీరు ఇప్పుడే దుర్వినియోగం చేసేస్తున్నారని కాదు కాని, ఇది భవిష్యత్తులో దుర్వినియోగానికి ఉపయోగపడుతుంది. పదే పదే డబ్బు లేనప్పుడల్లా డబ్బు సంపాదించుకోవడానికి తేలిగ్గా ప్రభుత్వం దగ్గర వుండేది ఏమిటి ? అందుకని, అపార్థం అనేది లేదు. మీ మీద అటువంటి అభిప్రాయం రావడం కూడా నాకు ఇష్టం లేదు. అమెండ్‌మెంట్ అఫిషియల్‌గా వచ్చిన తరువాత, It will be discussed in the coming 7 months. మీరనుకుంటున్నారు, ఇక్కడ కూర్చున్న 90 మందితోనే అని. కాని అట్లా కాదు.

ఆంధ్రప్రదేశ్‌లో వున్న వారు మీ ప్రభుత్వం యొక్క వర్గ స్వభావాన్ని కూడా చూస్తున్నారు. ఏ పర్పస్ కోసం ఈ అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నారనే దాని మీద సీరియస్ డిస్కషన్ జరుగుతుంది. అందువల్ల దీని గురించి మరొకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఆ విజ్ఞత, ఒకవేళ ఆలోచించే శక్తి లేకపోతే మేము హౌజ్‌ను స్టాల్ చేయము కాబట్టి, give us a chance for protest. ఎందుకంటే ఇన్ ప్రిన్సిపుల్ ఏ ప్రభుత్వానికీ విచక్షణ లేకుండా అమ్ముకోడానికి అధికారం వుండకూడదని నేను భావిస్తున్నాను. అన్ని పర్పసెస్ కూడా డిఫీట్ అయిపోతాయి.

నేను పేర్ల గురించి చెప్పను. ఎన్నెన్ని కంపెనీలకు ఎన్నెన్ని ఎకరాలు ఇచ్చారనేదాని మీద, ఎక్కడెక్కడ వేలం పెట్టారనే దాని మీద, అంత పెద్ద డిస్కషన్ నేను పెట్టను, మనకొద్దు. మీరు మమ్మల్ని కన్విన్స్ చేయలేరు ఈ పాయింట్‌లో, అట్లాగే నేను కూడా మిమ్మల్ని కన్విన్స్ చేయలేకపోవచ్చు.

( శ్రీ కనుమూరి బాపిరాజుచే అంతరాయం )

ఇటువంటి సబ్జక్ట్ మీద Let it be known by the subject matter. అందుకని మేము విజ్ఞప్తి చేసే వారమే. చెబుతాము. అయినా కూడా వినకపోతే మా పని మేము చేస్తాము. మీ టైమ్‌ను దుర్వినియోగం చేయము. కావలసినంత లీజర్ మా దగ్గర వుంది.

SRI KANUMURI BAPI RAJU: Sir, one important question.

MR. CHAIRMAN: Interruptions only by Ministers. Let us follow the rules. You are not a Minister.

SRI KANUMURI LBAPI RAJU: Sir, I have asked for permission but was not given. You cannot say that" you are not a Minister".

( శ్రీ కనుమూరి బాపిరాజుచే అంతరాయం )

మిస్టర్ చైర్మన్ ః ఎప్పుడంటే అప్పుడు, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుకుంటే మనకు రూల్స్ అండ్ ప్రొసీజర్స్ ఎందుకింక ? మినిస్టర్ మాత్రమే ఇంటరప్ట్ చేయవచ్చు.

( తిరిగి అంతరాయం)

ఆయన మాట్లాడుతున్నారు కదా, ఆ తరువాత మీరు మాట్లాడవచ్చు.

SRI KANUMURI BAPI RAJU: Any Member can speak

మిస్టర్ ఛైర్మన్ : ఆయన మాట్లాడిన తరువాత ఇస్తానని అన్నాను కదా. ఏమిటి రాజు గారూ, మీరు కూడా మినిస్టర్‌గా చేసారు కదా, ఎప్పుడు ఎమోషన్ వస్తే అప్పుడు మాట్లాడేస్తారా ?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : నేను మాట్లాడేటపుడు దురదృష్టవశాత్తు మీ మధ్యన డిస్కషన్ జరగడం నాకు ఇష్టం లేదు. మీ నోటితో అటువంటి మాట అనవద్దని రాజుగారు నన్ను అన్నారు. With due respect to you also…

MR. CHAIRMAN : I wanted to call you.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : నేను మరీ మరీ విజ్ఞప్తి చేసేది, అవసరమైన మాట కంటే నేను ఒక్క మాట కూడా ఎక్కువ తక్కువ మాట్లాడడానికి సిద్ధంగా లేను. నేను అర్థమే చేసుకుంటాను, అపార్థం చేసుకోవడం లేదు. బాగా అర్థం చేసుకున్న తరువాత మనకున్న పరిస్థితులలో అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం సరి కాదని మరీ మరీ భావిస్తున్నాను. ఒకవేళ ప్రెస్ చేసారనుకోండి, వారికి మెజారిటీ వుంది కాబట్టి పాస్ చేసుకోవచ్చు. అప్పుడు రిక్వెస్ట్ చేసి ప్రొటెస్ట్ చేసే హక్కు మాకుంది. మా ఆమోదం దీనికి రావడం కష్టం . మా సైడ్ నుంచి కూడా చెప్పేది చెబుతున్నాము. ఆ ' సేల్ ' అనే మాటను విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ కనుమూరి బాపిరాజు : ఛైర్మన్ సర్, ఒక సీనియర్ సభ్యుడు, ఆయనంటే నాకు చాలా గౌరవం వున్న వ్యక్తిగా అవతల వారు ' విజ్ఞత ' అనే మాటను మాట్లాడినపుడు, అంటే విజ్ఞత లేని వాడు అనే భావం రాకుండా వుండడం కోసం అన్నాను. నా 30 సంవత్సరాల సీనియారిటీలో నేను ఎవరినీ హర్ట్ చేసిన వాడిని కాదు. నా మీద ఒక నమ్మకం వుంది, బాపిరాజు కూడా హౌజ్‌ను డిస్టర్బ్ చేయడనే భావనతో మాట్లాడాను. మిమ్మల్ని హర్ట్ చేసి వుంటే, ఐ ఫీల్ వెరీ సారీ ఫర్ దట్.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన అంశంపై మాకున్న అభిప్రాయం నేను ముందరే చెప్పాను, ఇప్పటికే భూములను అమ్మేస్తున్నారు. వేల కోట్ల రూపాయల విలువైన భూమల విషయం ఇది. మంత్రి గారిని తమరి దారా అడిగేది ఏమిటంటే, ఈ చట్ట సవరణ ,లేకుండా ఎక్కడైనా భూముల అమ్మకాలు ఆగిపోయాయా ? ఫలానా చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోతున్నాయని చెప్పగలరా అనేది ఒక అంశం . చట్టాలు వుండగానే భూములు పోతున్నాయి. ఇది లేకుండా ఎక్కడ ఆగిందనేది ఒక విషయం .

రెండో అంశం, మంత్రి గారు మాట్లాడుతూ, పేదలకు సంబంధించింది కాదని అంటారా అని ఒక ప్రశ్న లేవనెత్తారు. ఇది పొలిటికల్ అంశం . నేను చెప్పేది, మేము అడిగేది కూడా పేదల కోసమే. ఆ అంశాన్ని మంత్రి గారు గమనంలో వుంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 6.5 లక్షల ఎకరాల భూములు పంచామని అన్నారు. కాని కోనేరు రంగారావు గారి రిపోర్టులో 60 లక్షల ఎకరాలు వున్నాయని చెప్పారు. ఆ ప్రకారంగా మనిషికి 2 ఎకరాలు, 3 ఎకరాలు చొప్పున ఇవ్వడానికి అవకాశం వుందని అన్నారు.

సా. 6.30

అయ్యా, ఈ భూమి ఉంది, పేదలకు ఇవ్వండి. ఆరున్నర లక్షల ఎకరాలే కాదు, మిగతా అన్ని భూముల్నీ కూడా ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ఇది పేదలకు సంబంధించిన విషయం కాదా? అదే విధంగా ఇళ్లు అన్నారు. హైదరాబాదు సిటీలో రెండున్నర లక్షల మందికి ఇళ్ల స్థలాలు కాగితాల మీద ఇచ్చారు. ఇంటి స్థలం లేదు. కావాలని అడుగుతున్నారు. పేదల కోసం తప్ప మరొకటి కాదు. సమర్థవంతంగా పేదలకు న్యాయం చెయ్యాలని అడుగుతున్నాం. సకాలంలో చేయమని అడుగుతున్నాం. ఇందిరమ్మ ఫస్టు ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ అన్నారు. ఫస్టు ఫేజ్ ఇళ్లు 55% కాలేదు. మొత్తం కావాలని అడుగుతున్నాం. ఇది పేదలకు వ్యతిరేకమైన విషయం కాదే! ఇది పేదలకు చెందిన అంశం. ఇది గమనంలో ఉంచుకోవాలని అడుగుతున్నాను. ఫైనల్ విషయం – అమెండ్‌మెంట్ అనేది అన్యాయం, ప్రజలకు భవిష్యత్తులో నష్టం కలుగుతుంది. ఈ బిల్లు విత్‌డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, మూడు క్లారిఫికేషన్స్. The Government may lease out any such land vested in them under the Act for such purpose and on such terms and conditions. అంటే, గవర్నమెంటుకు పాత పద్ధతి ప్రకారం లీజ్ అవుట్‌కి ఇచ్చే అధికారం ఉంది. అమ్మే అధికారం, అవసరం ఏముంది? లీజింగ్ అనే ప్రాసెస్ ఆల్‌రెడీ ఉంది. డెవలప్‌మెంట్‌లో పబ్లిక్ పార్టిసిపేషన్ ఇప్పటికే లీజ్ చేసి పరిశ్రమలు వస్తున్నవి ఉన్నాయి. భూమి అనేది రీప్రొడక్టివ్ కాదు. భూమిని ఒక్క అంగుళం కూడా కొత్తగా ఎవరూ సృష్టించలేరు. అమ్మడం చేశాక దానిని తిరిగి ప్రభుత్వం వెనక్కు తీసుకోవడం సాధ్యం కాదు. లీజింగ్ అనే దాని స్థానంలో సేల్ అనే పదం పెట్టాల్సిన అవసరం ఏమిటి అనేది మొదటిది.

రెండవది, అమ్మడం రెట్రాస్పెక్టివ్‌గా పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది?

మూడవది, ఇందులో రెండు ప్రజా ప్రయోజనాలు, utilise or sell అన్నారు. ఈ యుటిలైజేషన్ అనేది ప్రజల అవసరాలు తీర్చేక అమ్మడం అనేది నిర్ణయిస్తారా? ముందు అమ్మడం మొదలు పెట్టేక ప్రజలకు జాగా ఎక్కడుందో వెదుకుతారా? రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యేక మధ్య తరగతి ప్రజలందరికీ సొసైటీలు మీరు పెట్టుకోండి, మేము స్థలాలు ఇస్తామని ఆయన ప్రకటన చేసి, సొసైటీలు అన్నీ ఏర్పాటు చేసుకున్నాక ఒక్క సొసైటీకి ఒక్క స్థలం కూడా ఇవ్వలేదు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని చెబుతున్నారు. అది పేద ప్రజలు ఆచరణలో తేల్చుకుంటారు. కాని మధ్య తరగతి ప్రజలు మాకు ఓట్లేసి మమ్మల్ని ఇక్కడకు పంపించిన ఉద్యోగులకు ఒక్క చోట కూడా ఒక్క స్థలం ఇవ్వలేదు. ఈ అర్బన్ ఏరియాలో మొత్తం అమ్మకాలకు పోతే, ఇక మధ్య తరగతి ప్రజలు బ్రతికేదానికి ఉండదు. పాతిక లక్షలు, యాభై లక్షలు పెట్టి ఇళ్లు కొనుక్కునే పరిస్థితి ఉండదు. అల్టిమేట్‌గా ఈ రియల్ ఎస్టేట్‌లో మల్టీ నేషనల్స్ పెద్ద ఎత్తున ప్రవేశిస్తున్న నేపథ్యంలో మనం అమ్మకం మొదలు పెట్టిన తర్వాత అది మన చేతుల్లో ఉండదు. ఎంత మంచి ఉద్దేశ్యాలు మనకి ఉన్నా ఒకసారి అది వ్యాపార వస్తువుగా మారిన తర్వాత మన చేతిలో ఉండదు. కాబట్టి ప్రజలకోసం పనులు పూర్తి చేసి, ఆ తర్వాత చట్టం గురించి ఆలోచిస్తే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ప్రధానంగా ఈ సేల్ అనేది ఎందుకు వచ్చింది అనేది అనుమానం. అర్బన్ డెవలప్‌మెంటులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ టేకప్ చేసినపుడు పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్స్ చేసినవి చాలా

ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను రెయిజ్ చేయాలి. లోన్స్ లీజ్ అని వుంటే ఫైనాన్సింగ్ ఇనిస్టిట్యూషన్సు ఒప్పుకోవు. అట్లాంటి సందర్భాలలో సేల్ అని వుంటే తప్ప ఎలైనబుల్ రైట్స్ ఉంటే తప్ప లోన్సు రెయిజ్ చేయడానికి వీలు పడదు. అందుకోసం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వాళ్లు ఈ ప్రాబ్లెమ్‌ను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఆ నేపథ్యంలో ఈ సవరణ చేయవలసి వచ్చింది. రెండు మూడు ఇష్యూస్. వారు మాట్లాడుతున్నపుడు రెండు మూడు రిమార్క్స్ పాస్ చేశారు. ఇప్పుడు వెస్ట్ బెంగాల్ ఉంది. నానో కార్ల ప్రాజెక్టు నడుస్తోంది. ఈ ప్రాజెక్టుకి అక్కడ ప్రాబ్లెమ్ వస్తే దేశంలో ఉండే రాష్ట్రాలన్నీ మా దగ్గరకు రండి మా దగ్గ రకు రండి అంటూ వారిని పిలిచారు. ఎందుకు పిలిచారు? రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒక రకమైన కాంపిటీషను ఉంది. మనీ ఎట్రాక్ట్ చేయాలి. ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయాలి. ప్రాస్పెరిటీని పెంచడంలో కాంపిటీషను ఉంది. ఈ రోజు న్యూస్ పేపరు చూడండి. మా దగ్గరకు రండి, మా దగ్గరకు రండి అని అన్ని రాష్ట్రాలూ పిలుస్తు న్నాయి. అంత ప్రాబ్లెమ్ ఉండి, కొందరు చనిపోయినా, వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు రావాలనే కోరు తోంది. వాళ్లకొచ్చిన ఇబ్బంది ఇక్కడ రావాలని నేను కోరుకోవడం లేదు.

ఇళ్ల స్థలాల గురించి సభ్యులు ప్రస్తావించారు. ఈ 4 సంవత్సరాలలో 4,796 ఎకరాల భూమిని హౌస్ సైట్సుకు ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు ఎప్పుడూ హైదరాబాదులో ఇంత పెద్ద ఎత్తున హౌస్ సైట్సు ఇచ్చిన సందర్భం లేదు. సీతారాములు గారు, ఇంతా ఇతర పెద్దలు పేదల అవసరాలు ఇంకా తీర్చాలన్నారు. తప్పకుండా దానికి కట్టుబడి ఉన్నాం. ప్రాబ్లెమ్ ఏమిటంటే శాచ్యురేషన్. గ్రామాలలో గాని, పట్టణాలలో గాని ఇళ్ల స్థలం లేని కుటుంబాలు ఉండకూడదనే కార్యక్రమం ఉంది. వెంటనే కావాలంటున్నారు. నిజానికి ఈ రెండు మూడు సంవత్సరాలలోనే ఇంత పెద్ద సమస్య పరిష్కారం అయిపోతే, ఇతర ప్రభుత్వాలు ఏం చేసినట్లు? మనకు బడ్జెట్ ఎలొకేషన్ జరుగుతోంది. వస్తున్న ఆటంకాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నాము. అప్రీషియేట్ చేయాలి కాని, డిస్కరేజ్ చేసి, నష్టం చేస్తున్నామా?

ఇక డబ్బు రెయిజ్ చేయడం. డబ్బు రెయిజ్ చేయడం అనేది గాలికి తీసుకున్న నిర్ణయం కాదు. శాస నసభలో విధానపరంగా నిర్ణయం తీసుకుని, ఆ నిర్ణయం ప్రకారం ఇన్‌ఫ్లోస్ అండ్ రెవెన్యూస్‌లో దానిని చూపించి ఆమోదం తీసుకున్న విషయం. భూములు అమ్మడం ద్వారా రూ.12 వేల కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌కి సపోర్టు చేయడం శాసన సభ ఆమోదించింది. పదే పదే ప్రస్తావించడం ద్వారా మేమేదో తప్పు చేస్తున్నట్లు ప్రజ లలో చూపిస్తున్నారు. ప్రపంచంలో పెరిగిన ధరలు తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్ పాత్ర లేదు. భారతదేశం పాత్ర లేదు. గడచిన రెండు సంవత్సరాలలో చూస్తే, ఆయిల్ ప్రైసెస్ పెరిగిపోవడం వల్ల ఎరువులు, అన్ని రకాల ఉత్ప త్తుల మీద 200 శాతం నుంచి 400 శాతం, 600 శాతం పెరిగిన సందర్భం ఉంది. ప్రపంచంలో వచ్చిన ఒక అంతర్జాతీయ నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఆ ప్రాబ్లెమ్ పడకుండా చూసే ప్రయత్నం చేస్తున్నాము. ఇది భారతదేశం చేసిన తప్పు కాదు. గడచిన ఆయిల్ ప్రైసెస్ తీసుకుంటే, 18 సంవత్సరాలలో కేవలం 42 డాలర్లు బేరల్‌కు పెరి గితే, ఈ 3 సంవత్సరాలలో 115 డాలర్సు బేరల్‌కు పెరిగింది. దాని ఇంపాక్ట్ భారతదేశ ప్రజల మీద పడకుండా చూసుకుంటున్నాము. దానిని అప్రీషియేట్ చేయాలి. 4 సంవత్సరాల నుంచి డీజిల్ రేట్సు పెరిగినా బస్ ఛార్జీలు పెంచలేదు. కరెంటు ఛార్జీలు పెంచలేదు. ఇతరత్రా బీదలకు ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నాము. దీనిని మీరు వ్యతిరేకిస్తే బీదలను వ్యతిరేకించినట్లు అవుతుంది. మీరు కూడా బీదలవైపు మాట్లాడుతున్నారని చెప్పడా నికి మాకు అభ్యంతరం లేదు. మీ అనుమానాలను నివృత్తి చేయడానికి మాకు అభ్యంతరం లేదు. ఈ ప్రతి పాదన అయితే లోన్సు రెయిజ్ చేయడానికి, లీజ్ అనే కండిషన్‌తో లోన్సు రావు. ఈ ప్రాజెక్టులు ఆగిపోతాయి.

అందుకని, థర్డ్ క్లాజుని యాడ్ చేయాల్సివచ్చింది. తప్పనిసరి అయింది. దీనిని ఆమోదించాలని కోరుతు న్నాను.

సా. 6.40

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః క్లారిఫికేషన్ నేను వారికి ఇచ్చినా, నాకు వారు ఇచ్చినా పెద్ద విలువైనదేమీ లేదు . అయినా సరే ప్రపంచాన్ని చాలా చుట్టి వస్తున్నారు, లేకపోతే డాలర్లు, బ్యారల్స్ అంటున్నారు . అధ్యక్షా ఆయిల్ ప్రొడ్యూసింగ్ కంట్రీస్ ప్రధానంగా అరబ్ కంట్రీస్ ఉన్నాయి . You know the world history. గల్ఫ్ వార్ అంతా ఎక్కడినుంచి మొదలైంది? 1973 లో when I was going to Soviet Union it was only Rs.1.02 Ps. petrol, not even diesel. ~~ఈ~~ ముప్పై సంవత్సరాలలో ఎంత పెరిగిందండి ? ~~ఈ~~జిప్టుతో తగాదా వచ్చిన తర్వాత గల్ఫ్ వార్ వచ్చింది . ఇప్పటికైనా ఆయిల్ ప్రొడ్యూసింగ్ గురించి చెప్పమనండి . It is only part of OPEC countries. You cannot go away from these limitations. ~~ఈ~~ యొక్క భూముల అమ్మకం దగ్గర నుంచి ప్రపంచ వ్యాపిత పరిణామం అంటున్నారు, ప్రపంచ వ్యాపితంలో కొంత కాలం ధరలు పెరుగకుండా ఉన్నాయి . కొంత కాలం పెరుగుతూ ఉన్నాయి, ఇప్పుడు ఇంకా పెరుగుతాయి . కమింగ్ జనరేషన్స్‌లో పది పదిహేను సంవత్సరాలలో మన future generations will see it. ఎన్ని ధర్నాలు జరగాలో, ఎంత రక్తపాతం జరగాలో? చాలా భయంకరంగా ఉంది . సార్, వీలైనంత వరకు మన వైపు నుంచి మనకు ప్రభుత్వ పరంగా సంక్రమించిన భూములను అమ్మగూడదు . Simply because you have taken support from Assembly for earning a sum of Rs.12,000 crores out of disposal of Government lands. దానితో అవుతుందా అండీ? అంతకన్నా ఎక్కువ అడుగలేదా? రోశయ్య గారి దగ్గరకు వస్తే వారు ఏం తీసుకుంటారో గాని I have got fullest confidence. ఇది పర్సనల్‌గా ఉండేది కాదు . ~~ఈ~~ యొక్క వాతావరణం ఎట్లా ఉందంటే ఏదొచ్చినా అది అమ్ముకునే సరుకుగా కనిపిస్తోంది . ప్రజలలో బెనిఫిట్స్ అన్ని రావడం లేదనే డిస్కశన్ జరుగుతోంది . వందల కోట్లు ఫలానా ఆయనకు ఉన్నాయని ఎప్పుడైనా అన్నారా సార్ . కేవలం అర్బనైజేషన్, రియల్ ఎస్టేట్ బిజినెస్ చూస్తున్నాం ఎప్పుడు ఏమౌతాయో . నా పాయింట్ ఏమిటంటే మీరు ఈ అమెండుమెంటు తీసుకురావడం న్యాయం కాదు . మాకు ఏదో నమ్మకం ఉండి అప్పీల్ చేశాం . I know your limitation. అందుకని సార్ if they insist and you are going for passing the Government Bill, as per the rules of procedures, we have our chance to register our rightful protest. లేదు తీసుకుంటామంటే మేం చెప్పేసి వెళ్లిపోతాం . మేమేం మిమ్మల్ని అగౌరవం చేయాలని కాని, ఎక్కువ టైం తీసుకుంటే మాకేదో వస్తుందనేది మాకు లేదు . అయినా వారు consult చేయలేదు .

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, మంత్రిగారు బడ్జెట్ స్పీచ్ మరొక్కసారి రిపీట్ చేశారు, చాలా విషయాలు చెప్పారు, దాన్ని గురించి మేం అడగదల్చుకోలేదు . అందులో మా అభ్యంతరాలు చాలా ఉన్నాయి . సత్యదూరమైన విషయాలు చాలా చెప్పారు . వాళ్లు ఇచ్చినటువంటి ఇళ్ల పట్టాలు కాని ఇళ్లు కాని ఎంత సత్యమైనయో నిజంగా ఆన్ గ్రౌండ్ ఎంత మెటీరియలైజ్ అయినాయో వాటిని వేరే వేదిక మీద మాట్లాడుకోవచ్చు . అయితే ఈ బిల్లు దగ్గరకు వచ్చే సరికి వారు అమెరికా గురించి, ఇతర దేశాల గురించి చెప్పారు . మన రాష్ట్రంలో పెరిగినటువంటి ధరలను భరించగలిగే శక్తి ఆంధ్ర రాష్ట్రంలో మన ప్రజలకు లేదు . అమెరికా ప్రజలకు ధరలు పెరిగిపోయినా భరించగలిగే శక్తి ఆ యొక్క క్యాపిటలిస్టులకు ఉండవచ్చు . ఇక్కడ ఎవరూ క్యాపిటలిస్టులు లేరు . మధ్య తరగతి ప్రజలు, దళితులు, చిన్న తరగతి వాళ్లు, పేదవాళ్లు ఎక్కువ మంది ఉన్నారు . కాబట్టి మనం భరించేటటువంటి పరిస్థితి లేదు . మన ప్రభుత్వం తాలూకు ధరలను అరికట్టడంలో

మన ప్రభుత్వం తాలూకు వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడం కోసం ప్రపంచమంతటి గురించి మాట్లాడుకోవడం జరుగుతోంది . దానికి మా తీవ్రమైన వ్యతిరేకతను తెలియపరుస్తున్నాం . ఈ బిల్లు వరకు చూసినట్లైతే land reforms అనేది actual గా ప్రభుత్వ భూమి కాదు . ఆనాడు పి.వి.నరసింహ్మారావు గారు ఈ land reforms బిల్లు పెట్టి ఇక్కడ రాష్ట్రంలో ఉన్నటువంటి క్యాపిటలిస్టులందరికీ వ్యతిరేకమైపోయి ఆయనను ముఖ్యమంత్రిగా పీకి పారేశారు. అందువల్ల ఈ బిల్లును మీ పార్టీ గౌరవించాలి . మీ పార్టీ గౌరవించాల్సిన పరిస్థితిలో మీరు తిరిగి దాన్ని తీసుకుని మీ నాయకులు పెట్టినటువంటి బిల్లును రివర్స్ చేసే పరిస్థితిలో మీరు మళ్లీ ప్రవర్తిస్తున్నారు . ఈ పరిస్థితి చూసినట్లైతే ఎవరో ప్రైవేట్ వ్యక్తుల తాలూకు భూమి ఇది . వారికి సర్‌ప్లస్ ఉంది . దాన్ని మనం టేకోవర్ చేయడం జరిగింది . మనకు ఓనర్‌షిప్ వచ్చింది . It is not our property. ఎవరో ఒక ప్రైవేట్ వ్యక్తి తాలూకు ప్రాపర్టీ . దాని మీద ఆనాడు కల్పించిన చట్టాల ప్రకారంగా పేదవాళ్లకు ఆ ఫలితాలు అందాలి . ఆ భూమి పేదలకు ఇవ్వాలి . రకరకాల పేదల గురించి ఇది వరకే సబ్ సెక్షన్ క్లాజ్ గురించి చెప్పాను . దాని ప్రకారంగా కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది . ఇప్పుడు మీరు అంటున్నారు ఆ సెక్షన్ మేం తీసివేయలేదు కాని 3rd clause మేం యాడ్ చేస్తున్నాం అని చెబుతున్నారు కాని ప్రయోజనం ఏముంది? సబ్ క్లాజ్ ఏదైతే ఉందో ఆ సబ్ క్లాజ్‌ను హరించేటటువంటి పరిస్థితిలో OR అని చెప్పి 3rd sub.clause పెట్టి ఈ క్లాజ్ ఎప్పుడైతే యాడ్ చేశారో అది వాయిడ్ అయిపోయింది . దాన్ని మీరు ఎవరూ పాటించరు . దీన్ని ఉపయోగించుకొని మొత్తం భూముల్ని అమ్మేటటువంటి పరిస్థితి మీరు తీసుకురావడం జరుగుతోంది . అది రేపు infrastructure కావాలి, గ్రామాల నుంచి పట్టణాలకు వస్తున్నారన్నారు . కాని హౌజ్ సైట్స్ ఎక్కడిస్తున్నారండి . వాళ్లకు ముప్పై మైల్స్ తర్వాత ఇస్తారా? ఉన్నటువంటి భూముల్ని మొత్తం మీరు exhaust చేసేసి డబ్బున్నటువంటి వారికి, డబ్బున్నటువంటి వారు ఎక్కడైనా భూమి కొనుక్కోగలరు . క్యాపిటలిస్టులు ఎక్కడైనా భూమి కొనుక్కోగలరు . నీరు భూమి ఎక్కడో ఒకచోట ప్రైవేట్ వ్యక్తుల దగ్గరినుంచి సేకరించి, land reforms ద్వారా సేకరించినటువంటి భూమిని తిరిగి డబ్బు ఉన్నటువంటి వారికి అమ్మేసేటటువంటి పరిస్థితి, private prices లో అమ్ముతున్నారు . కాబట్టి ఇది మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. లీడర్ ఉన్న చాలా ప్రభుత్వాలు చూశాం . లీడర్ అన్న మాటకు Yes Sir అనుకుంటూ వెళ్లిపోతే, క్యాబినెట్ కొలీగ్స్ అందురూ కూడా మొహమాట పడి Yes Sir అనుకుంటూ వెళ్లిపోతే ఆ ప్రభుత్వాలు కూలిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి . కాబట్టి మీరైనా దయచేసి విజ్ఞతతో ఆలోచన చేయండి . ఇకనుంచైనా పేద ప్రజలకు సంబంధించిన హక్కులకు భంగం కలిగేటటువంటి బిల్లును తీసుకురావద్దని కోరుతూ ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, మాకేం అభ్యంతరం లేదు . పెద్దలు నాగేశ్వరరావు గారు కాని మరియు ఇతర సభ్యులు మాట్లాడిన దాంట్లో నాకేం ఇబ్బంది లేదు . కాకపోతే మేం ఆశించిన స్థాయిలో ఈ బిల్లుకు సంబంధించి అటువైపునుంచి ఎలాంటి సూచనలు రాలేదు . Urban Infrastructure Projects ఇప్పుడు నడుస్తున్నాయి . పెద్ద యెత్తున తరలి వస్తున్న ప్రజల అవసరాలను తీర్చేదానికొరకు ప్రభుత్వం ప్రయత్నంలో ఉంది . చాలా ప్రాజెక్టులు, కోట్లాది రూపాయల ఇన్‌వెస్ట్‌మెంట్లు, ఇన్‌స్టిట్యూషన్స్ దీంట్లో తీసుకురావాలని ప్రయత్నం జరుగుతోంది . అలాంటి సందర్భంలో ఎక్కడైనా excess / surplus agriculture land ఉంటే ఆ ప్రాజెక్టు ఆగిపోతే దానికి పరిష్కారం కూడా మీరు చెబితే తప్పనిసరిగా నేను ఉపసంహరించుకుంటాను . ఇట్లాంటి సందర్భంలో మీరు బిల్లు విత్‌డ్రా చేసుకోమంటున్నారు . మేం చాలా ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నాం . దీంట్లో ప్రభుత్వానికి కూడా ఏం ఇబ్బంది లేదు .

శ్రీ దాడి వీరభద్రరావుః Sir, We are also equally interested in the development. వారికి స్పెసిఫిక్‌గా ఏదైనా ప్రాబ్లమ్ ఒకచోట వచ్చిందంటే మిగిలిన అన్ని పార్టీలను పిలవండి ఈ ప్రాబ్లమ్ ఇలా వచ్చింది ఏం చేయమంటారు అని మీరు అడగండి అందరం కలిపి సాల్వ్ చేద్దాం . అంతే తప్ప ఒక బుల్డోజింగ్ అమెండుమెంటును మీరు తీసుకువచ్చి టోటల్‌గా అమ్మేసేటటువంటి చర్యలు మీరు తీసుకున్నారు . తర్వాత ఇందాక మిమ్మల్ని అడిగాను 2004 నుంచి with retrospective effect ఎందుకు పెట్టాల్సి వచ్చింది అన్న దానికి మీరు సమాధానం చెప్పలేక పోయారు . ఎవరికో ఏదో అమ్మారు . అమ్మిన దాన్ని రెగ్యులరైజ్ చేయడానికి with retrospective effect అని పెడుతున్నారు . అది మీరు రివీల్ చేయడం లేదు . What is that secrecy? ఇదంతా కుంభకోణం, ఇది ఏ మాత్రం సవ్యంగా లేదు . ఇది కుంభకోణం కాదు అనుకుంటే ఈ బిల్లు విత్‌డ్రా చేయండి.

సా.6.50

శ్రీ కె. రోశయ్య(ఆర్థిక శాఖ మంత్రి) : అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులందరూ కూడా చాలా మాట్లాడారు. వారి సూచనలను సిద్ధాంత రీత్యా వ్యతిరేకించ వలసిన అవసరం లేదు. పేదలకు బలహీన వర్గాల వారికి ఇతోధికమైన సదుపాయాలూ, సౌకర్యాలూ కల్పించాలనే తపన కేవలం మాటలలోనే గాకుండా కార్యాచరణలో చూపిస్తామనే పార్టీ మాది. ప్రభుత్వం మాది. మిగిలిన వారందరూ కూడా అది చేస్తామని, ఇది చేస్తామని ఇదివరకు చెప్పారు. నేను ఇప్పుడు వాటి జోలికి వెళ్లడం లేదు. వీరభద్ర రావు గారిని మామూలుగా ప్రతిపక్ష పార్టీ నాయకునిగా లేదా, స్నేహితులుగా చూస్తూ వుంటాను. కేవలం ఒక్క ప్రశ్న అడుగుతున్నాను. భూములు అక్కడక్కడ అమ్మారు అంటున్నారు. అమ్మినటువంటి భూమిని ప్లాట్స్ చేశారని నాగేశ్వర్ రావు గారు చెప్పారు. పబ్లిక్ ఆక్షన్‌లో వేసి హైయ్యెస్ట్ బిడ్డర్‌కి ఇస్తున్నారా? లేక ఎవరికన్నా ఇస్తున్నారా? అది ఒకటి? రెండవది ఇంటర్ సేల్ పర్పసస్‌కి సేల్స్‌లో వాటికి పెడుతున్నారు. మామూలు ల్యాండ్సును ఐడింటిఫై చేసి ఎపిఐఐసికి గానివ్వండి, హౌసింగ్ బోర్డుకు కానివ్వండి ఎక్కడైనా ల్యాండ్సును అమ్మితే పబ్లిక్ ఆక్షన్‌లో అమ్ముతున్నారు. కాంపిటీటివ్ రేట్స్‌తో ఒకటి. ఒక్కసారి వెనుకకు వెళ్లి చూడండి.

గతంలో ఈ రాష్ట్రంలో స్పోర్ట్స్‌మెన్ మనకు సరిగా లేరు అని మంచి స్పోర్ట్స్‌మెన్ కావాలని అనుకున్నారు, ఎక్కడో స్పోర్ట్స్ జరుగుతూ వుంటే ఏషియన్ గేమ్స్ జరుగుతూ వుంటే , నాలుగు రాష్ట్రాల వారికి తలా రూ. 50 లక్షలూ ఇచ్చి మన పేరు థర్డ్ ఇచ్చారు. కనుక మనకు ఇటువంటి అనుభవం వుండి కూడా మనం ఇలా అద్దెకు తీసుకు వచ్చి మన పేరు పెట్టి ఆడించుకోవడం బాగాలేదు అనే భావంతో స్పోర్ట్స్‌మెన్‌ని మనమే తయారు చేయాలన్న ఆలోచన మంచిదే అధ్యక్షా. కాని ఎంత కాస్ట్లీ ఆలోచనో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. 900 ఎకరాల భూమిని, గచ్చీ బౌలీలో వున్న భూమి విలువ వీరభద్ర రావు గారికి కూడా తెలుసు. కోటానుకోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఎకరం రూ. 50 వేలు చొప్పున, సార్ గవర్నమెంటు అధికారంలో లేదు, శాసన సభ రద్దు అయిపోయింది. ఉదయంపూట వారికి ఆలోచన వచ్చింది, కంపెనీ రిజిస్టర్ అయిపోయింది ఓ లక్ష రూపాయలు పెట్టి. నేను చాలా ఓపికగా వున్నాను. కాని వాళ్లు అమ్ముతున్నారు అమ్ముతున్నారు అంటే మేం అలా అమ్మడం లేదని చెప్పడానికే తప్ప మరొకటి కాదు.

(అంతరాయం)

సీతారాములు గారూ, మీ ప్రక్కనే కూర్చున్న నాగేశ్వర రావు గారికి ఎడ్యుకేషనల్ పర్పసెస్‌కి ఏ రేటుకి ఇచ్చామో తెలుసుకోండి. బహుశా వీరభద్ర రావు గారు తీసుకున్నారో లేదో నాకు తెలియదు. ఈ పార్టీ ఆ పార్టీ అని తర్కం పెట్టకుండా హాస్పటల్సుకు గాని, ఎడ్యుకేషనల్ పర్పసెస్‌కు గాని, లేదూ కమ్యూనిటీ పర్పసెస్‌కు పనికి వచ్చే సేవా సంస్థలకు గాని చాలా కన్సెషనల్‌గా ఇచ్చాము. ఆ ఇవ్వడాన్ని ప్రభుత్వం ఇప్పటికి కూడా సమర్థించుకుంటుంది. అంతేగాని, మరొకటి కాదు. స్పోర్ట్స్‌మెన్‌ను తయారు చేయడానికి గవర్నమెంటుకు అధికారం వుంది. రెగ్యులర్ గవర్నమెంట్ అయితే, ఐ నీడ్ నాట్ అబ్జెక్ట్. అయితే, కేర్ టేకర్ ప్రభుత్వంలో భారత రాజ్యాంగంలో ఎక్కడా అలా చేసేందుకు అవకాశం లేదు. కాని, ఇక్కడ శాసన సభ రద్దు అయిపోయిన తర్వాత మరలా ఎన్నికయేంత వరకూ ఎవరో వుండాలి కాబట్టి మనకు సాంప్రదాయ బద్ధంగా వారు కేర్ టేకర్సు. వారు ఈ విధంగా చేయకూడదు అధ్యక్షా. మన సాంప్రదాయాన్ని భారత దేశంలో ఏ రాష్ట్రాన్ని అయినా తీసుకోండి , జస్ట్ రొటీన్ మేటర్సు అయితే, ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలి. కాబట్టి దానికి అది శాంక్షన్ ఆర్డర్సు ఇవ్వాలి. అలాంటివి తప్ప కొత్త కొత్త నిర్ణయాలు చేసే అవకాశం లేదు .

నేను ఎందుకు చెబుతున్నానంటే వీరభద్ర రావు గారు బాగా చదువుకున్న వారు కాబట్టి, బ్యాక్ గ్రౌండు అంతా తెలుసు కాబట్టి. ఒకసారి రిమైండ్ చేస్తున్నాను. మార్నింగ్ క్యాబినెట్ అనుకుంది, ఒంటి గంటకు కలెక్టరు హ్యాండోవర్ చేశారు. మూడు గంటలకు రిజిస్ట్రేషన్ చేశారు. అది కూడా, ఆ కంపెనీ పెట్టుబడి రూపాయలు ఒక లక్ష. అది అంతర్జాతీయ కంపెనీ అట. ఇంకొక 500 ఎకరాలు మామిళ్లపల్లి అనే చోట ఎకరం రూ. పాతికి వేలు చొప్పున క్యాబినెట్ నిర్ణయం చేసింది, హ్యాండోవర్ చేశారు. రిజిస్ట్రేషన్ ఆ రోజు కాలేదు. అది ఆగింది. ఇప్పుడు మేం వచ్చిన తర్వాత ఆ 500 ఎకరాల భూమిని హ్యాండోవర్ చేసినప్పటికీ, రిజిస్ట్రేషన్ కాలేదు కాబట్టి తిరిగి వెనుకకు తీసుకోగలిగాం. కాని రిజిస్ట్రేషను చేసిన భూమిని గురించి మీ అందరూ సలహా చెప్పండి దానిని కూడా వెనుకకు తీసుకుందాం. ఏ విధంగా చేస్తే అది వెనుకకు వస్తుందో మీ అందరూ సలహా చెప్పండి. దాని కొరకు మీ అందరితో ఒక మీటింగు పెడతాను. ఊరికే మాట్లాడటం కాదండీ. సార్, నేను చెప్పేది ఒకటేనండీ. మేం మీ కళ్లుకప్పి, మీ వెనుక ఏమైనా చేస్తే నిందించండి. ఆరోపణలు చేయండి. అంతేగాని, ఇలా కాదు.

బడ్జెటులో ప్రతిదీ చర్చ చేసి, ఒక్క పైసా పన్ను అదనంగా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో, ఏ కమోడిటీ మీద వేయకుండా, వున్న పన్ను శాతాన్ని పెంచకుండా మేం చేశాం . కొన్ని సందర్భాలలో చూసినట్లైతే, సార్ ఎలక్ట్రిసిటీ టారిఫ్ దేశమంతా ఎలా వుంది? మన రాష్ట్రంలో ఎలా వుంది? నాగేశ్వర రావు గారూ మీకు గుర్తుండే వుంది కదా? వద్దయ్యా, పెంచద్దు అంటే, పెంచి తీరుతాం అన్నారు. చివరికి కాల్చి అవతల పారేశారు. మేం వచ్చిన తర్వాత ఒక్క పైసా పెంచకపోగా, ఎంత రేటు తగ్గించామండీ? ఇవ్వాళ భారత దేశంలో ఇండస్ట్రియల్ సెక్టారుకి పవర్ సప్లైలో లోయెస్టు టారిఫ్ ఈజ్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అవుటాఫ్ 35 స్కీమ్స్.

ఇక స్పిన్నింగ్ మిల్సుకు వస్తే వాళ్లకు ఒక రూపాయి 75 పైసలు ఇస్తున్నాం . పవర్ లూమ్స్ వుంటే ఇంకా చౌకగా ఇస్తున్నాం . మనకు గిట్టుబాటు అయ్యేది ఎంత? రైతాంగానికి విద్యుత్తు ఉచితంగా యిస్తున్నాం . యూనిట్ రూ. 8.10 పైసలు, 8.50 పైసలు చివరకు రూ. 10 కి కూడా కొని ఇస్తున్నాం . విద్యుత్ కొరత వుంది. ఇటీవల వర్షాలు లేకపోవడం , హైడ్రో పవర్ లేకపోవడం, అనేకమైనటువంటి ప్లాంట్సు ట్రిప్ కావడం మూలంగా, డిమాండు బాగా పెరిగి పోయింది. ఏప్రిల్ 15 వ తేదీ తర్వాత వ్యవసాయానికి

కరెంటు అవసరం లేదు. కానీ ఈ సంవత్సరం మెట్టగా వున్నందువల్ల అగ్రికల్చర్ పెరిగింది. అదనంగా కొన్ని లక్షల ఎకరాల భూ విస్తీర్ణం ప్రాజెక్టుల కట్టినందువల్ల పెరిగింది. వీటన్నింటి వల్ల పవర్ డిమాండు పెరిగితే, మన పవర్ జనరేషన్ చాలక వారికి కొని ఇచ్చాం . దయచేసి ఒకసారి ఆలోచించండి. మేం కొని ఇచ్చాం . అదే రూ. 8కి కొని ఫ్రీ పవర్ ఇవ్వడం ఇంకొకరికి సాధ్యం అవుతుందా చెప్పండి? మేం చేశాం . ఎలా చేశాం? ఇదుగో ఇలాంటివి ఏవైనా వుంటే , పాతిక వేలకు , పది వేలకు ఇచ్చే వందల ఎకరాల భూములుంటే వాటిని అమ్మి ఇచ్చాం.

అంతే కాదు సార్, హైదరాబాద్‌లో 7 స్టేడియమ్స్ వున్నాయి. లాల్ బహదూర్ స్టేడియం లాంటివి. ఈ 7 స్టేడియమ్సు కూడా స్పోర్ట్స్‌మెన్‌ను తయారు చేయడానికి వాళ్లకు వారు ఫ్రీగా ఇచ్చేశారు. దానికి నీళ్లు పోయాలంటే, నీరు ఫ్రీ గా ఇవ్వాలి. కరెంటు కావాలంటే, కరెంటు ఫ్రీ, మెయిన్టెయినుు చేసేందుకుగాను, దానిని చూడటానికి మనుషులు కావాలంటే సంవత్సరానికి ఖజానా నుంచి రెండున్నర కోట్ల రూపాయలు ఇచ్చి మీరు మెయిన్టెన్ చేయమన్నారు. గచ్చీ బౌలీలో వున్న క్వార్టర్సు అన్నీ ఏమి చేయాలని అడిగితే ..... దానిని లెటౌట్ చేసి ఆ వచ్చే డబ్బులన్నీ మీరే తీసేసుకోమన్నారు. ఎందుకంటే దానిని మెయిన్టెయినుు చేయాలి కాబట్టి. సార్, ఇలాగ ప్రభుత్వం వుంది. కాబట్టి, నేను చెప్పేది, ఇప్పుడు ఇంకా విజ్ఞతతో ఆలోచించే మనుషులున్నారు కాబట్టి, పెద్దలున్నారు కాబట్టి, వినయపూర్వకంగా నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంతగా చేయడం జరుగుతోంది.

1983 లో రామా రావు గారు ముఖ్యమంత్రి అయినప్పుడు మార్కెటులో బియ్యం రేటు రెండు రూపాయల 75 పైసలు వుండేది. వారు రెండు రూపాయలకు బియ్యం ఇవ్వాలనుకున్నారు. నాగేశ్వర రావు గారూ ఈ విషయం మీకు కూడా తెలుసు ఆ సంవత్సరం ఈ బియ్యం కొరకు సబ్సిడీగా రూ. 88 కోట్లు ఇచ్చారు. మరి ఈ రోజు సబ్సిడీ రూ. 1980 కోట్లు పెట్టడం జరిగింది. సివిల్ సరఫరాల శాఖ మాకు ఇంకో రూ. 1700 కోట్లు కావాలని అన్నారు.

హౌసింగ్‌కి రూ. 5 వేల కోట్లు మనం పెట్టాము. ఎప్పుడైనా మన దేశ చరిత్రలో హౌసింగ్ నిమిత్తం ఈ విధంగా రూ. 5 వేల కోట్లు ఏ రాష్ట్రమైనా పెట్టిన చరిత్ర వుందా? కనుక ప్రభుత్వంపై భారం పడుతోంది. ఖర్చు పెరుగుతోంది, పెరుగుతున్న ఖర్చును ప్రజల మీద భారం వేసి డబ్బు వసూలు చేయడం ఖర్చు పెట్టడం ఒక పద్ధతి. నేరుగా ప్రజలకు భారం కాకుండా అక్కడక్కడ ల్యాండ్సు ఏవైనా వుంటే వాటిని మంచి ల్యాండుగా ఐడింటిఫై చేసి ఓపెన్ బిడింగ్‌లో పెట్టి పది రూపాయలు తెచ్చి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం మరొక పద్ధతి . అంతే తప్ప, షోకులకు గాని, సంబరాలకు గాని, బంధువులకు గాని , వేడుకలకు గాని కాదు మేం అమ్మింది. దయచేసి ఈ వ్యత్యాసాన్ని గ్రహించ వలసిందిగా ప్రార్థిస్తున్నాను. బడ్జెటులో పెట్టిన తర్వాతే చేయడం జరిగింది. నేను చెప్పిన ఉదాహరణను గమనించండి. బడ్జెటులో పెట్టకుండా .............

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, పెద్ద వారు.

(అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : మీ అభిప్రాయం మీది, వారి అభిప్రాయం వారిది. ఎవరి ప్రియారిటీ వారిది. ఎవరి పార్టీ వారిది.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, ఎకరా భూమిని ఒక్క రూపాయికి కూడా విశాఖ పట్నంలో కాంగ్రెసు వారు అమ్మారు. మేం అడిగిన దానికి సమాధానం చెప్పకుండా ఇలా కథలన్నీ చెబుతున్నారు. వాళ్లు ఎన్నాళ్లు చంద్ర బాబు నాయుడిని విమర్శిస్తారు? నాలుగున్నర ఏళ్లు చంద్రబాబు నాయుడిని విమర్శిస్తూ బ్రతికారు.

శ్రీ కె. రోశయ్య : ఎవరయ్యా ఆ చంద్ర బాబు నాయుడు? ఆయన ఏం చేస్తుంటారు? ఆయన పేరు పెట్టుకుని బ్రతికే ఖర్మ మాకేం పట్టింది? అసలు ఆయన ఏం చేస్తున్నారు?

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారిని తలచుకోకపోతే మీకు, మీ ప్రభుత్వానికి నిద్రపట్టదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రాముడినీ పూజిస్తాం . రాక్షసులైన వారినీ మనం గుర్తు పెట్టుకుంటాం.

(అంతరాయం )

సా.7.00

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః ఇది అవినీతి ప్రభుత్వం.

శ్రీ కె.రోశయ్యః దాడి వీరభద్రరావుగారు మీరు మాట్లాడినప్పుడు, నేను కూర్చున్నాను. నేను మాట్లాడేటప్పుడు మీరు కూర్చోండి. ఒక్కమాట అవినీతి ప్రభుత్వం మాదా? మీదా? అవినీతికి చక్రవర్తి ఎవరనేది ఒక ఆరు మాసాలలో తేలుతుంది, తొందరెందుకు?

(ప్రతి పక్ష మరియు వామ పక్ష నాయకులచే సభకు అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః డివిజన్ కదా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, వారు ఏదో సలహా నన్ను అడిగారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్‌కి డబ్బు కావాలి. ల్యాండ్ ఉంటేనే బ్యాంక్ వాళ్లు రుణం ఇస్తారు. బ్యాంక్ వాళ్ల రుణం ఇవ్వడానికి భూమి కావాలి. ఆ భూమి ప్రైవేట్ వాళ్లకు లేదు కాబట్టి, మేము ఇస్తాము. వందల వేల కోట్ల రూపాయలు పెట్టి, ఇక్కడ ప్రాజెక్ట్‌లు పెడతాము, లేకపోతే ఇంకేదో పార్టిసిపేషన్‌తో చేసే వాళ్లు , ఏమి ఒక కోటి రూపాయలు పెట్టి భూమి కొనుక్కోలేరండి ? మనదే ఇవ్వాలా ? మనదే వేలం పాట పెట్టాలా ? రోశయ్య గారు చెప్పారు, Yes I agreed. మీరు ఇందులో ఏదో మినహాయించుకున్నారు, పబ్లిక్ ఆక్షనే పెడుతున్నారు, పబ్లిక్ ఆక్షనే పెట్టారు. లక్షానలభైవక్క వేలకు ఇక్కడ పాడారు, ఇంకొక చోట కోటి రూపాయలకు పాడినా.. పబ్లిక్ ఆక్షనే పెడుతున్నారు. ఇందులో ట్రాన్స్‌ఫరెన్సీయే the very purpose of all this exercise is only to gain money. You want money for some purpose, you want money

through this way. Don't do like that. డబ్బు కొరకు ప్రభుత్వం యొక్క ఆస్థిని అమ్మి Social Welfare measures కోసం మేము పెడుతున్నామనేది న్యాయసమ్మతం కాదు. అయినా సరే, డివిజన్ కోరుతున్నాము.

MR.CHAIRMAN: Give the bell.

(The quorum bell was rung)

MR.CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Second Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

SHRI DADI VEERABADRA RAO: Mr. Chairman, Sir, we are pressing for the Division.

MR.CHAIRMAN: Those who are supporting the Bill kindly stand up.

(At this juncture, along with the Members of the Legislative Council, the Hon'ble Ministers also stood up in support of the Bill.)

SHRI DADI VEERABADRA RAO: The Non-Members of this august House i.e. the Hon'ble Ministers should not participate in the voting.

(Due to the objection raised by the Opposition Members, the Hon'ble Ministers resumed their seats)

The House divided thus:

**Ayes: 36 Members**

**Noes: 10 Members**

**Neutrals: 01 Members**

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting formula and Long Title and they are before the House. Now the question is:

"The Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SHRI D. PRASADA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Second Amendment) Bill be passed"

(Pause)

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Second Amendment) Bill be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now the House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. on Friday, the 29th August 2008.

(The House then adjourned at 7.06 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 29th August, 2008.)

- - - - -